Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 258 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ సోమవారం13-10-2025 పేజీలు : 12 వెల : 2/-


## కాంగ్రెస్‌కు ఓటేస్తే బుల్డోజర్లు వస్తాయి



- రేవంత్ సర్కారుపై కేటీఆర్ ఫైర్
-ఆరు గ్యారెంటీలు, ఇతర హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్న కేటీఆర్
-ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని పిలుపు
-బీజేపీ తెలంగాణకు పనికిరాని పార్టీ అని ఎద్దేవా

మిగతా 2లో

## బిహార్‌లో సీట్ల సర్దుబాటు




-చెరో 101 స్థానాల్లో బీజేపీ, జేడీయూ
-చిరాగ్ పాశ్వాన్ పార్టీకి 29 అసెంబ్లీ సీట్ల కేటాయింపు
-మాంఝీ, కుష్వాహా పార్టీలకు చెరో ఆరు స్థానాలు

పాట్నా బీహార్‌లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అధికార జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీయే)లో సీట్ల పంపకాలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. కూటమిలోని ప్రధాన

మిగతా 2లో

# ఎస్ఆర్ఎస్పీ 2కి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- తుంగతుర్తి సభలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నల్గొండకు గోదావరి జలాలు ఆయన చలవేనన్న సీఎం
- 24 గంటల్లోనే జీవో జారీ చేస్తామని వెల్లడి
- దామోదర్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని హామీ



హైదరాబాద్ నల్గొండ జిల్లాలో గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే దాని క్రెడిట్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి దేనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టుకు ఆర్డీఆర్ (మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి) ఎస్సారెస్పీ 2గా నామకరణం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. మాజీ మంత్రి పేరును ఎస్సారెస్పీ 2కు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 24 గంటల్లో జీవో జారీ చేస్తామన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంస్మరణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. 'రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. ఆయన మరణం చాలా బాధాకరం, కానీ ఆయన జీవితం త్యాగానికి, నిబద్ధతకు, ప్రజాప్రేమకు నిలువెత్తు నిదర్శనం. ప్రజా జీవితంలో ఉన్నత స్థాయికి చేరినా ఆస్తుల కోసం కాదు, కార్యకర్తలు, పార్టీ కోసం పని చేశారు. నేటి కాలంలో ఒక్కసారి ప్రజా ప్రతినిధి అయినా కోట్లు కూడబెడతారు. కానీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాత్రం ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో వారసత్వంగా వచ్చిన వేలాది ఎకరాల భూములనూ త్యాగం చేశారు. ఆయన నిస్వార్థ రాజకీయానికి నిలువెత్తు నిదర్శనం. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ జెండాను అగ్రస్థానంలో ఉంచారు. గోదావరి జలాలను ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు తీసుకురావడానికి ఆయన పోరాటం మరువలేనిది.

**ఎస్ఆర్ఎస్పీ ద్వారా గోదావరి జలాల పోరాటం**

ఎస్ఆర్ఎస్పీ ద్వారా గోదావరి నీళ్లను నల్గొండ జిల్లాకు తెచ్చే ప్రయత్నంలో దామన్న వహించిన పాత్ర కీలకం. అప్పటి చంద్రబాబు ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి ఎస్ఆర్ఎస్పీ స్టేజ్ 2 ప్రారంభానికి ఆయన ఎంతగానో కృషి చేశారు. సూర్యాపేట కేంద్రంగా పనిచేసినా, తుంగతుర్తి నియోజకవర్గంలోని కార్యకర్తలకు దామన్న పెద్ద అండగా నిలిచారు. ఆయన సేవల ఫలితంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ 50 వేల మెజారిటీతో గెలిచారు. ఆయనను "టైగర్ దామన్న"గా సంబోధించడం ఆయన త్యాగానికి, ధైర్యానికి ఇచ్చిన గుర్తింపు.

**కాంగ్రెస్‌తోనే చివరివరకూ జీవితం**

రాంరెడ్డి దామోదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై అమితమైన ప్రేమతో జీవించారు. చివరి శ్వాస కూడా కాంగ్రెస్ జెండాతోనే విడిచారు. జోడెద్దుల్లా రాంరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి కలిసి కాంగ్రెస్ పార్టీని నల్గొండలో నిలబెట్టారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణంపై సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తీవ్ర సంతాపం తెలియజేశారు. రాహుల్ గాంధీ స్వయంగా రాంరెడ్డి కుమారుడు సర్వోత్తంకు సంతాప లేఖ రాసి, భవిష్యత్తులో రాజకీయంగా కుటుంబానికి పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

**ఎస్సారెస్పీ 2కు దామోదర్ రెడ్డి పేరు**

నల్గొండ జిల్లా కాంగ్రెస్ నేతల సూచన మేరకు ఎస్ఆర్ఎస్పీ స్టేజ్%-%2 ప్రాజెక్టుకు "ఆర్డీఆర్ ఎస్ఆర్ఎస్పీ" అని రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ నిర్ణయానికి సంబంధించి 24 గంటల్లో జీవో కూడా జారీ చేస్తాం. రాంరెడ్డి దామోదర్ రెడ్డి లాంటి నాయకులు రాజకీయాల్లో అరుదు. వారు చిరకాలం ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని రేవంత్ రెడ్డి అన్నారు.



## అర్ధరాత్రి ఆమె బయటకు ఎందుకు వచ్చింది.?

**గ్యాంగ్‌రేప్‌పై మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు**

కోల్కతా పశ్చిమ్ బెంగాల్‌లో మరో వైద్య విద్యార్థిని సామూహిక అత్యాచారానికి గురైన విషయం తెలిసిందే. దుర్గాపూర్‌లో ప్రయివేట్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదువుతోన్న 23 ఏళ్ల విద్యార్థిని శుక్రవారం రాత్రి తన స్నేహితుడితో ఉండగా ముగ్గురు యువకులు అతడ్ని బెదిరించి ఆమెను నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి అత్యాచారం చేశారు. ఈ ఘటనపై బెంగాల్‌తో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఘటనపై బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ తొలిసారి స్పందించారు. అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ఆమె బయటకు ఎందుకు వెళ్లారని దీదీ ప్రశ్నించారు. ప్రయివేట్ కాలేజీల్లో విద్యార్థుల భద్రత పూర్తిగా యాజమాన్యాలే వహించాలని పరోక్షంగా స్పష్టం చేశారు. 'ఆమె ప్రయివేట్ మెడికల్ కాలేజీలో చదువుతోంది, ఆమె అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో బయటకు వెళ్తే దీనికి బాధ్యత ఎవరిది.?' అని నిలదీశారు. ఈ ఘటన దిగ్భ్రాంతికి గురిచేసిందన్న సీఎం మమత,

మిగతా 2లో



## ఏపీకి విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా

-2047 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం
-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ప్రభుత్వ విధానమని స్పష్టీకరణ
-దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖకు రాక

2లో



## ఢిల్లీలోని ఎంబసీ మాదే

**తాలిబన్ జెండా ఎగరేసి ప్రకటించిన అఫ్ఘన్ మంత్రి**

న్యూఢిల్లీ భారత్‌లో పర్యటిస్తున్న ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ సంచలన ప్రకటన చేశారు. న్యూఢిల్లీలోని ఆఫ్ఘన్ రాయబార కార్యాలయం పూర్తిగా తమ నియంత్రణలోనే ఉందని స్పష్టం చేశారు. ఆదివారం ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తన ముందు, వెనుక ఇస్లామిక్ ఎమిరేట్ (తాలిబన్) జెండాను ఉంచి మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్ ఇంకా అధికారికంగా

మిగతా 2లో





## ఆమనగల్లు రహదారికి మహర్దశ

రెండు ప్రాంతాల మీదుగా గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు

## నకిలీ మద్యం నిగ్గు తేల్చేందుకు 'సిట్'

ఐపీఎస్ అధికారి జీవీజీ అశోక్ కుమార్ నేతృత్వంలో దర్యాప్తు



2లో

## వెయ్యేండ్లు నిలిచేలా మేడారం అభివృద్ధి


మహా జాతర లోపు అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం



2లో

## బీసీ రిజర్వేషన్ల సాధనకే లక్ష్యంగా జేపీసీ ఏర్పాటు

చైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య



# అర్ధరాత్రి ఆమె బయటకు ఎందుకు వచ్చింది.?

బెంగాల్ పోలీసులు అవసరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రయివేట్ మెడికల్ కాలేజీలు తమ విద్యార్థుల భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రి సమయంలో వారు బయటకు వెళ్లే విషయంలో పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. 'విద్యార్థులను బయటకు రావడానికి అనుమతించవద్దు' అని బెనర్జీ అన్నారు. ఒడిశాలోని జలేశ్వర్‌కు చెందిన బాధిత యువతి, దుర్గాపూర్‌లోని ఐక్యూ సిటీ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ రెండో ఏడాది చదువుతోంది. శుక్రవారం రోజు రాత్రి ఆమె తన స్నేహితుడితో కలిసి క్యాంపస్ నుంచి బయటికి వెళ్లింది. క్యాంపస్ గేటుకు సమీపంలో వాళ్లు ఉండగానే గుర్తుతెలియని ముగ్గురు యువకులు వారిని అడ్డుకున్నారు. ఆమె స్నేహితుడ్ని బెదిరించి అక్కడి నుంచి పంపేశారు. అనంతరం ఆమెను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి, సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమె మొబైల్ ఫోన్, పర్సులో ఉన్న రూ.5 వేల నగదును తీసుకుని పరారయ్యారు. ఈ ఘటనపై బాధితురాలు చెప్పిన వివరాలు ఆధారంగా ముగ్గురు అనుమానితులను బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేశారు. గతేడాది కోల్‌కతా ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో పీజీ రెసిడెంట్ డాక్టర్ హత్యాచార ఘటన దేశం మొత్తాన్ని కుదిపేసిన సంగతి తెలిసిందే. అలాగే, ఈ ఏడాది జులైలో లో కస్బాలోని ఓ లా కాలేజీ ప్రాంగణంలో న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపింది. తరుచూ బెంగాల్‌లో ఇటువంటి ఘటనలు ఆ రాష్ట్రంలో మహిళల భద్రతపై అనేక సందేహాలు లేవనెత్తుతున్నాయి. మహిళా ముఖ్యమంత్రి ఉన్నా రాష్ట్రంలో ఆడపిల్లలకు రక్షణ కరువైందని ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ముఖ్యంగా బీజేపీ, దీదీ సర్కారుపై ఒంటికాలితో లేస్తోంది. వచ్చే ఏడాది మార్చిలో బెంగాల్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనుండగా బీజేపీ తన ప్రచార అస్త్రంగా మలచుకునే ఉద్దేశంలో ఉంది.

# ఏపీకి విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా రూపకల్పన

విశాఖపట్నం సిటీలో పలు కీలక ప్రాజెక్టుల ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. మొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్‌తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు ఆదివారం ఉదయం నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ప్రముఖ డిజిటల్ ఐటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ సిఫీ టెక్నాలజీస్ అనుబంధ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖలో 50 మెగావాట్ల ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తోంది. సిఫీ టెక్నాలజీస్ నాస్‌డాక్‌లో నమోదైన కంపెనీ. సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ దాదాపు రూ.1,500 కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసి అభివృద్ధి చేయనుంది. ఈ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుతో గ్లోబల్ డిజిటల్ గేట్‌వేగా విశాఖపట్నం నగరం మారుతుందని నారా లోకేష్ ధీమా వ్యక్తంచేశారు. ఈ డేటా సెంటర్ ఏర్పాటుతో వెయ్యి మంది యువతకు ఉద్యోగాలు, ఉపాధి లభించనుందని ప్రభుత్వం తెలిపింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ 1990 దశకంలో హైదరాబాద్ నగరానికి ఐటీ కంపెనీలు రావడానికి ఎలాంటి పరిస్థితులు కల్పించారో.. ఇప్పుడు విశాఖ నగరానికి ఐటీ కంపెనీలు రావడానికి చంద్రబాబు అలాంటి ప్రయత్నాలు చేస్తున్నారు. సైబర్ టవర్ తో పలు కంపెనీలు హైదరాబాద్ కు వచ్చాయి. హైదరాబాద్ 30 ఏళ్లలో ఎంత అభివృద్ధి చెందిందో కేవలం 10 ఏళ్ల కాలంలోనే విశాఖను అదే స్థాయిలో అభివృద్ధి చేస్తాం. ఇతర రాష్ట్రాలతో కాదు, ఇతర దేశాలతో ఏపీ పోటీ పడుతుంది. నేడు విశాఖకు ఐటీ కంపెనీలు, డేటా సెంటర్ల ఏర్పాటుకు రావడానికి ఎంతో మంది కృషి చేశారు. భవిష్యత్తులో మరిన్ని కంపెనీలు ఇక్కడికి వచ్చి ఇన్వెస్ట్ చేస్తాయి, తద్వారా లక్షల మంది ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయని' నారా లోకేష్ ధీమా వ్యక్తం చేశారు.

**2047 నాటికి జీవీఎంసీ 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీ**

విశాఖ వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం. 2047 నాటికి విశాఖపట్నం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారుతుంది. ఇది మా అజెండా. ప్రతి రాష్ట్రానికి ఒకే రాజధాని ఉంటుంది. కానీ అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి. మేం పోటీ చేసిన స్థానాల్లో 94 శాతం సీట్లు నెగ్గాం. 2019లో మేం చాలా చోట్ల ఓడినా విశాఖలో మాత్రం మేం నెగ్గాం. 2014లో ఎన్డీయే కూటమినెగ్గింది. చంద్రబాబు సీఎం అయ్యాక వెంటనే హుదూద్ తుఫాన్ వచ్చి, విశాఖ మొత్తం నాశనం అయింది. కానీ చంద్రబాబు నాయుడు ఉన్నారని విశాఖ ప్రజల్లో నమ్మకం కనిపించింది. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల్లో 50 శాతం విశాఖకే వచ్చాయి.

**సూపర్ సిక్స్ ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు**

సూపర్ సిక్స్ హామీ ప్రకారం రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. అందులో కేవలం విశాఖలోనే 5 లక్షల ఐటీ ఉద్యోగాలు కల్పిస్తామని ఐటీ శాఖ మంత్రిగా హామీ ఇస్తున్నాను. టీసీఎస్ కంపెనీకి 99 పైసలకు భూమి ఇచ్చారని విమర్శించారు. కొందరు రాజకీయం చేసి కోర్టుకు వెళ్లారు. కానీ మేం చేసిన చర్యలతో గూగుల్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ లాంటి చాలా కంపెనీలు విశాఖకు వస్తున్నాయి. ప్రభుత్వ పరంగా అవసరమైన పాలసీలు తీసుకొచ్చాం.

**ఇది కేవలం డబుల్ ఇంజిన్ సర్కార్ మాత్రమే కాదు**

ఏపీలో ఉన్నది కేవలం డబుల్ ఇంజిన్ సర్కార్ మాత్రమేకాదు. బుల్లెట్ ట్రైన్ మీద ఉన్న డబుల్ ఇంజిన్ సర్కార్. రెండు డబుల్ ఇంజిన్లు బుల్లెట్ ట్రైన్ వేగంతో వెళ్తుంటే ఇలా ఉంటుంది. ఒకేచోట 3 లక్షల మంది యోగా చేసి విశాఖలో రికార్డులు నెలకొల్పాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకున్నాం. కేంద్రం రూ.11 వేల కోట్లు ప్రకటిస్తే ఏపీప్రభుత్వం రూ.3 వేల కోట్లుతో చర్యలు చేపట్టింది. విశాఖ స్టీల్ ప్లాంటును లాభాల బాట పట్టించి పరుగులు పెట్టిస్తాం. వచ్చే 3 నెలల్లో విశాఖలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు, కొత్త కంపెనీలు, పెట్టుబడులు వస్తాయన్నారు నారా లోకేష్.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే బుల్డోజర్లు వస్తాయి

హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి చిహ్నమైన 'కారు' గుర్తుకు ఓటేస్తారో, లేక విధ్వంసానికి ప్రతీకగా మారిన 'బుల్డోజర్'ను ఎంచుకుంటారో తేల్చుకోవాలని సూటిగా ప్రశ్నించారు. ఈ ఉప ఎన్నిక ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో షేక్‌పేట్ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు చెర్క మహేశ్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**పేదల ఇళ్లపై బుల్డోజర్ల దాడి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో హైదరాబాద్‌లోని పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడుపుతున్నారని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కోర్టు ఉత్తర్వులు, చట్టబద్ధమైన పత్రాలు ఉన్నప్పటికీ, వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా గరీబుల నివాసాలను కూల్చివేస్తున్నారని ధ్వజమెత్తారు. "కాంగ్రెస్‌కు ఓటేస్తే అభివృద్ధి జరగదు, బుల్డోజర్లు మాత్రమే వస్తాయి. ప్రజలు ఈ విషయాన్ని స్పష్టంగా గ్రహించాలి" అని ఆయన హెచ్చరించారు. రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పెట్టలేదని, ఒక్క ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు. అభివృద్ధిని గాలికి వదిలేసి, రాష్ట్రాన్ని రూ. 2.80 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు.

**హామీలన్నీ మోసమే**

ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. నెలకు రూ. 4 వేల పెన్షన్ వంటి హామీలు అమలు కావాలంటే, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించడమే మార్గమని అన్నారు. "ఈ ఎన్నికలో అధికార పార్టీ ఓడిపోతేనే వారికి భయం పుట్టి హామీలను అమలు చేస్తారు. ఒకవేళ పొరపాటున గెలిపిస్తే, మనం ఎన్ని మోసాలు చేసినా ప్రజలు ఏమీ చేయలేరనే ధీమాతో ఉంటారు" అని వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్లు, అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ పదవి, ముస్లింలకు ఖబరస్థాన్ స్థలం వంటి విషయాల్లోనూ కాంగ్రెస్ మోసపూరితంగా వ్యవహరించిందని దుయ్యబట్టారు. "ప్రజలను తెలిసి తెలిసి మోసం చేయడమే రేవంత్ రెడ్డి నైజం. గతంలో 'మోసం చేసే వాళ్లనే ప్రజలు నమ్ముతారు' అని ఆయనే స్వయంగా చెప్పారు" అని కేటీఆర్ గుర్తుచేశారు.

**బీజేపీపైనా విమర్శలు**

ఈ సందర్భంగా బీజేపీపైనా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి ఏమాత్రం పనికిరాని పార్టీ అని, కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేయడం అంటే ఆ ఓటును మోరీలో వేసినట్లేనని ఆయన ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఓటుకు రూ. 10,000 పంచి గెలవాలని చూస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ నగరం తిరిగి అభివృద్ధి పథంలో పయనించాలంటే కేసీఆర్ నాయకత్వం మళ్లీ రావాలని, అందుకు జూబ్లీహిల్స్ నుంచే నాంది పలకాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. రెండేళ్లుగా కేసీఆర్‌ను తిట్టడం మినహా రేవంత్ రెడ్డి ప్రజలకు చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు.

# వెయ్యేండ్లు నిలిచేలా మేడారం అభివృద్ధి

**–మహా జాతర లోపు అభివృద్ధి**

**పనులు పూర్తి చేస్తాం**

వరంగల్)ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా సమ్మక్క, సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. మేడారం అభివృద్ధి పనులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో, ఆ పనులు వేగంగా సాగి, రాబోయే మేడారం మహా జాతరకు ముందు పూర్తి అయ్యే విధంగా చూడాలని తల్లులను ప్రార్థించారు. జాతర సమయంలో లక్షలాది మంది భక్తులు విచ్చేసే ఈ ప్రాంతంలో సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తల్లుల దీవెనలతో మేడారం అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులకు ముక్కులు చెల్లించుకున్న అనంతరం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు.

"మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనుల కోసం సీఎం రేవంత్ రెడ్డి పెద్ద ఎత్తున నిధులు కేటాయించారు. గద్దెల ప్రాంగణాన్ని విస్తరించి, అద్భుతంగా ఆలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు ఎంత మెరుగైన దర్శనాన్ని, సదుపాయాలను కల్పించాలన్న ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు. సీఎం ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి.

వారం క్రితమే మేడారం అభివృద్ధి పనులు మొదలయ్యాయి. జాతర రాకముందే పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుంటున్నారు" అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

"సమ్మక్క– సారలమ్మ దేవతల మీద రోజురోజుకూ భక్తుల విశ్వాసం పెరుగుతోంది. దీంతో భక్తులు పెద్ద ఎత్తున వస్తున్నారు. మేడారం మహా జాతర ఏర్పాట్లు ఇప్పటికే మొదలయ్యాయి. మేడారం పనులు శరవేగంగా సాగుతున్నాయి. భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా నిర్మాణ పనులు కొనసాగిస్తున్నాం. గుడి అభివృద్ధిలో నాకు భాగస్వామ్యం దక్కడం నా అదృష్టం. సీఎంతోపాటు, జిల్లా ఇంచార్జ్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎండోమెంట్ మినిస్టర్ కొండా సురేఖ, ట్రైబల్ మినిస్టర్ అడ్లూరి లక్ష్మణ్ కు ధన్యవాదాలు. ప్రతి దశలో పూజారులను సంప్రదిస్తూ పనులు కొనసాగిస్తున్నాం" అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

"గుడి నిర్మాణంలో ఆదివాసుల చరిత్ర, సమ్మక్క సారలమ్మ గోవిందరాజు పగిడిద్దరాజుల కుటుంబాల చరిత్ర, వారి త్యాగాలు, పూజారుల వంశ చరిత్ర ను భవిష్యత్తు తరాలకు అందించేలా అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఈ జన్మకు ఇదో గొప్ప అవకాశంగా భావిస్తున్నాం. ఎవరెన్ని విమర్శలు చేసినా వెయ్యేండ్లు నిలిచేలా మేడారాన్ని అభివృద్ధి చేస్తాం. నాకు జన్మనిచ్చింది సమ్మక్క సమ్మయ్య. కానీ నాకు పునర్జన్మ ఇచ్చింది సమ్మక, సారలమ్మ, పగిడిద్ద గోవిందరాజులు. నన్న ఈ స్థాయికి తీసుకొచ్చింది. సమ్మక సారలమ్మ, ములుగు ప్రాంత ప్రజలు. కాబట్టి తల్లుల సేవలో ప్రజాసేవలో ఎల్లప్పుడు ఉంటాం. తల్లుల గొప్ప కీర్తిని కొంచెం కూడా తగ్గకుండా ముందుకు తీసుకెళ్తాం. ఈ చిన్న సమస్య లేకుండా గుడి నిర్మాణాన్ని పూర్తి చేస్తాం" అని మంత్రి సీతక్క తెలిపారు.

# ఢిల్లీలోని ఎంబసీ మాదే

తాలిబన్ ప్రభుత్వాన్ని గుర్తించనప్పటికీ, ఎంబసీలో పాత జెండానే కొనసాగుతున్నప్పటికీ ఆయన ఈ ప్రకటన చేయడం గమనార్హం. "ఇది మా జెండా. దీని నీడలోనే మేం జిహాద్ చేశాం. ఈ ఎంబసీ నూటికి నూరు శాతం మాదే. ఇక్కడ పనిచేస్తున్న వారంతా మాతోనే ఉన్నారు" అని ముత్తాఖీ ఒక ప్రశ్నకు బదులిస్తూ తేల్చి చెప్పారు. గతంలో మహిళా జర్నలిస్టులను అనుమతించలేదని విమర్శలు రావడంతో, ఈసారి ఆదివారం నాటి సమావేశానికి మహిళా జర్నలిస్టులతో సహా పెద్ద సంఖ్యలో మీడియా ప్రతినిధులను అనుమతించారు.

**భారత్‌తో ఫలవంతమైన చర్చలు**

భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో జరిపిన చర్చలు ఫలవంతంగా, నిర్మాణాత్మకంగా సాగాయని ముత్తాఖీ తెలిపారు. "వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్యం, విమాన సర్వీసులు, అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చించాం. వాణిజ్య వీసాలు, విద్యార్థుల మార్పిడి, ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించేందుకు భారత్ సంసిద్ధత వ్యక్తం చేసింది" అని ఆయన వివరించారు. కాబూల్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని అప్‌గ్రేడ్ చేసేందుకు కూడా భారత్ నిర్ణయించిందని ఆయన వెల్లడించారు. ఢిల్లీ–కాబూల్, ముంబై–కందహార్, అమృత్‌సర్–ఆఫ్ఘనిస్థాన్ మధ్య కొత్త విమాన సర్వీసులను ప్రారంభించే ప్రణాళికలను ముత్తాఖీ ప్రకటించారు. ఇరు దేశాల మధ్య ఉమ్మడి వాణిజ్య కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు, ఖనిజాలు, వ్యవసాయం, క్రీడల రంగాల్లో సహకారంపై కూడా చర్చలు జరిపినట్లు తెలిపారు. ఆఫ్ఘన్ సరుకుల కోసం అటారీ–వాఘా సరిహద్దును తెరవాలని భారత్‌ను కోరినట్లు ఆయన ధృవీకరించారు.

**మహిళల విద్య, పాకిస్థాన్‌పై వ్యాఖ్యలు**

మహిళల హక్కులపై అడిగిన ప్రశ్నకు, "ఇస్లాంలో స్త్రీ, పురుషులు అనే తేడా లేకుండా అందరి హక్కులకు రక్షణ ఉంది. మేం విద్యకు వ్యతిరేకం కాదు. విద్య హరామ్ కాదు" అని ముత్తాఖీ అన్నారు. ఆఫ్ఘనిస్థాన్‌లో బాలికలతో సహా కోటి మందికి పైగా విద్యార్థులు పాఠశాలలకు వెళుతున్నారని, కేవలం కొన్ని నిర్దిష్ట ప్రాంతాల్లోనే ఆంక్షలున్నాయని పేర్కొన్నారు. పాకిస్థాన్ విషయంలో ముత్తాఖీ కఠిన స్వరంతో మాట్లాడారు. "మేం శాంతియుత సంబంధాలనే కోరుకుంటాం. కానీ సంబంధాలు దెబ్బతింటే, భద్రతను ఎలా కాపాడుకోవాలో మాకు కూడా తెలుసు" అని హెచ్చరించారు. ఆఫ్ఘనిస్థాన్‌ను నిందించే బదులు పాకిస్థాన్ తమ చెక్‌పోస్టులను అదుపులో పెట్టుకోవాలని సూచించారు. తెహ్రీక్–ఏ–తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు తమ గడ్డపై లేరని ఆయన స్పష్టం చేశారు.

# నకిలీ మద్యం నిగ్గు తేల్చేందుకు 'సిట్'

అమరావతి రాష్ట్రంలో తీవ్ర కలకలం సృష్టిస్తున్న ములకలచెరువు నకిలీ మద్యం వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. ఈ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి, ఏలూరు రేంజి ఐజీ జీవీజీ అశోక్ కుమార్ ఈ బృందానికి నేతృత్వం వహిస్తారని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈరోజు మీడియా సమావేశంలో నకిలీ మద్యాన్ని గుర్తించేందుకు రూపొందించిన ఒక ప్రత్యేక యాప్‌ను ఆవిష్కరించిన అనంతరం చంద్రబాబు ఈ కీలక ప్రకటన చేశారు. సిట్ సభ్యులుగా ఐపీఎస్ అధికారులు రాహుల్ దేవ్ శర్మ (ఎక్సైజ్ శాఖ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్), కె. చక్రవర్తి (సీఐడీ ఎస్పీ), మల్లికా గార్గ్ (ఆర్టీజీఎస్)లను నియమించినట్టు తెలిపారు. వీరితో పాటు ఎక్సైజ్ శాఖ నుంచి ఈ అంశంపై పూర్తి అవగాహన ఉన్న ఒక నిపుణుడిని కూడా బృందంలో చేర్చుతామని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. నకిలీ మద్యం కేసులో దిగ్భ్రాంతికి గురిచేసే నిజాలు ఉన్నాయని, వాటిని త్వరలోనే బయటపెడతామని అన్నారు. "ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారు ఆఫ్రికాలో నేర్చుకుని ఇక్కడ అమలు చేస్తున్నారు" అని చంద్రబాబు ఆరోపించారు. ఈ వ్యవహారం వెనుక ఉన్న సూత్రధారులను, వారి కార్యకలాపాలను పూర్తిగా వెలికితీసేందుకే సిట్ దర్యాప్తుకు ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు.

# బిహార్‌లో సీట్ల సర్ధుబాటు

భాగస్వాములైన బీజేపీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్–యునైటెడ్ (జేడీయూ) చెరో 101 స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించాయి. ఈ మేరకు ఆదివారం కూటమి నేతల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. బీహార్ అసెంబ్లీలో మొత్తం 243 సీట్లు ఉన్నాయి. మిగిలిన స్థానాలను ఇతర మిత్రపక్షాలకు కేటాయించారు. ఇందులో భాగంగా, చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ–రామ్ విలాస్ (ఎల్‌జేపీ–ఆర్‌వీ)కు 29 సీట్లు దక్కాయి. అలాగే, జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం), ఉపేంద్ర కుష్వాహాకు చెందిన రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) పార్టీలకు చెరో ఆరు స్థానాలు కేటాయించినట్లు ఎన్డీయే నేతలు వెల్లడించారు. పాట్నా, ఢిల్లీలలో సుదీర్ఘ చర్చల అనంతరం కుదిరిన ఈ ఒప్పందం వివరాలను ఎన్డీయే అగ్రనేతలు సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఉమ్మడిగా ప్రకటించారు. బీహార్ బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జ్ వినోద్ తావ్డే, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ విషయాన్ని అధికారికంగా ధృవీకరించారు. ఎంతో సామరస్య వాతావరణంలో సీట్ల పంపకాలు పూర్తయ్యాయని, కూటమి ఐక్యంగా ఎన్నికల బరిలోకి దిగుతోందని వారు తెలిపారు. ఈ ఒప్పందంపై మిత్రపక్షాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. "లోక్‌సభ ఎన్నికల్లో మాకు ఒక సీటు ఇచ్చారు, ఇప్పుడు ఆరు సీట్లు కేటాయించడం సంతోషంగా ఉంది" అని జితన్ రామ్ మాంఝీ అన్నారు. మరోవైపు, ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన ఐదు స్థానాల్లోనూ గెలిచి సత్తా చాటిన చిరాగ్ పాశ్వాన్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా 29 సీట్లు దక్కడం గమనార్హం. ఈ సీట్ల పంపకాలతో ఎన్డీయే కుటుంబం ఐక్యంగా ఉందని, నితీశ్ కుమార్ నేతృత్వంలో తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని చిరాగ్ పాశ్వాన్ ధీమా వ్యక్తం చేశారు. సీట్ల సర్దుబాటు పూర్తి కావడంతో, నితీశ్ కుమార్ నాయకత్వంలో బీహార్‌లో మరోసారి అధికారాన్ని నిలబెట్టుకోవడమే లక్ష్యంగా ఎన్డీయే కూటమి సమష్టిగా ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతోంది.

# బీసీ రిజర్వేషన్ల సాధనకే లక్ష్యంగా జేఏసీ ఏర్పాటు

హైదరాబాద్ తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యం ఐక్యంగా పోరాడానికి బీసీ సంఘాలన్నీ జేఏసీగా ఏర్పడ్డాయి. ఈ క్రమంలోనే అక్టోబర్ 14న తలపెట్టిన తెలంగాణ బంద్ కూడా తాత్కాలికంగా వాయిదా పడింది. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, బీజేపీ ఎంపీ ఆర్ కృష్ణయ్య అక్టోబర్ 14న తెలంగాణ వ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు, సంఘాలు మద్దతు ఇవ్వాలని ఆర్ కృష్ణయ్య కోరారు. బీసీ రిజర్వేషన్లపై స్టే విధిస్తూ హైకోర్టు వెలువరించి నిర్ణయాన్ని విమర్శించారు. ఇది సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత స్టే విధించడం చరిత్రలో మొదటిసారి అని ఇది బీసీలకు తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు.

అలాగే ఆర్ కృష్ణయ్యతో పాటు కొందరు బీసీ నాయకులు శనివారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిశారు. బీసీ రిజర్వేషన్ల పెంపునకు మద్దతుగా చేపడుతున్న నిరసనకు సపోర్టు ఇవ్వాలని కిషన్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర బంద్‌కు బీజేపీ మద్దతు కోరుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిశానని చెప్పారు. పార్టీతో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని అన్నారు. ఈ నిరసనకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అయితే తాజాగా రాష్ట్రంలోని బీసీ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా "తెలంగాణ బీసీ జేఏసీ" ఏర్పాటు అయింది. ఈ మేరకు హైదరాబాద్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. బీసీ జేఏసీ చైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య, వైస్ చైర్మన్‌గా వీజీ నారగోనిలు నియమితులయ్యారు. బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్‌గా జాజుల శ్రీనివాస్ గౌడ్, కో చైర్మన్‌లుగా రాజారాం యాదవ్, దాసు సురేశ్, మీడియా కోఆర్డినేటర్ గుజ్జ క్రిష్ణ నియమితులయ్యారు. అలాగే ఈ నెల 14న తలపెట్టిన బీసీ సంఘాల బంద్ ను ఈ నెల 18కి వాయిదా వేశారు. ఇక, తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో తాము జోక్యం చేసుకోలేదని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు వీలుగా జారీ చేసిన జీవో నంబర్ 9పై స్టే విధించినట్టుగా హైకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఎన్నికలు నిర్వహించుకోవచ్చని సూచించింది. అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకు సాగాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులకు సంబంధించిన మంత్రులు, ఉన్నతాధికారులు, న్యాయ నిపుణులతో సీఎం రేవంత్ రెడ్డి అన్ని అంశాలను చర్చించిన తర్వాత సుప్రీంను ఆశ్రయించాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది.

# అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులు ఎంత ఖర్చు చేయొచ్చు? రూల్స్ ఏమిటి? ఈసీ గీత దాటితే ఏమవుతుంది?

ఎన్నికలు అనగానే ధన ప్రవాహం గురించి ప్రధాన చర్చ జరుగుతుంది. రాజకీయ పార్టీల అభ్యర్థులు పెట్టే ఖర్చుల వ్యవహారం హాట్ టాపిక్‌గా మారుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులు గరిష్ఠంగా ఎంత ఖర్చు చేయొచ్చు? ఏయే అవసరాల కోసం డబ్బును వెచ్చించాలి? ఖర్చు చేయకూడని కేటగిరీలు ఏమిటి? ప్రచార సామగ్రి, ర్యాలీ ఖర్చులకు రేట్లను కేంద్ర ఎన్నికల సంఘమే డిసైడ్ చేస్తుందా? ఖర్చుల విషయంలో ఈసీ గీసిన గీతను అభ్యర్థి దాటితే ఏమవుతుంది? బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి (సీఈఓ) వినోద్ సింగ్ గుంజియాల్ ఈ అంశాలతో ముడిపడిన విలువైన సమాచారాన్ని ఈటీవీ భారత్‌కు వివరించారు. దాన్ని మనమూ తెలుసుకుందాం. అవగాహన పెంచుకుందాం.

గ్రామపంచాయతీ ఎన్నికల నుంచి లోక్‌సభ, శాసనసభ ఎన్నికల దాకా ప్రతీచోటా అభ్యర్థుల ప్రచారానికి డబ్బు అత్యవసరం. డబ్బును ఖర్చు చేయగలిగే అభ్యర్థులు ముమ్మర ప్రచారం ద్వారా ఓటర్లను ఎక్కువగా ప్రభావితం చేస్తారు. ఈక్రమంలో వారు సభలు, ర్యాలీలు, ప్రచార యాత్రలు నిర్వహిస్తుంటారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుస్తుంటారు. ప్రచారం కోసం పోస్టర్లు, బ్యానర్లు, వాహనాలు, పత్రికా ప్రకటనలు, టీవీ ప్రకటనలు, యూట్యూబ్ యాడ్స్‌ను వినియోగిస్తుంటారు. ఇవన్నీ చేయాలంటే చేతినిండా డబ్బులు ఉండాలి. ఈ ఖర్చుల వివరాలన్నీ నోట్ చేసి జిల్లా స్థాయిలోని ఎన్నికల అధికారులకు నిర్ణీత గడువులోగా అభ్యర్థులు సమర్పించాల్సి ఉంటుందని బిహార్ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి (సీఈఓ) వినోద్ సింగ్ గుంజియాల్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల అభ్యర్థుల ఖర్చులను పర్యవేక్షించడానికి జిల్లాస్థాయిలో 'వ్యయ పర్యవేక్షక విభాగాలు' ఉంటాయని, ఇవి ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో పనిచేస్తాయన్నారు. వీటికి తోడుగా ఎన్నికల సంఘానికి సొంత మీడియా సెల్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ ఉంటాయని ఆయన చెప్పారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ఏ అభ్యర్థికైనా గరిష్ఠ వ్యయ పరిమితి రూ.40 లక్షలు ఉంటుందని, లోక్‌సభ ఎన్నికల్లో ఈ పరిమితి రూ.95 లక్షలని వెల్లడించారు. ఎన్నికల ప్రచార ఖర్చుల విషయంలో అభ్యర్థుల మధ్య తారతమ్యాలు లేకుండా చూసేందుకు ఈ పరిమితిని అమలు చేస్తామని వినోద్ సింగ్ గుంజియాల్ వివరించారు. అసెంబ్లీ ఎన్నికల ఖర్చులు, ప్రచార కార్యక్రమాల విషయంలో అభ్యర్థులు తప్పకుండా పాటించాల్సిన పలు అంశాలను బిహార్ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి (సీఈఓ) వినోద్ సింగ్ గుంజియాల్ తెలియజేశారు. అవేంటో చూద్దాం. అభ్యర్థులంతా తాము చేపట్టబోయే ఎన్నికల ప్రచార కార్యక్రమాల సమాచారాన్ని జిల్లాస్థాయిలోని ఎన్నికల సంఘం ఉన్నతాధికారులకు ముందస్తుగా తెలియజేయాలి. ఎన్నికల సంఘం మీడియా టీమ్ ఆయా కార్యక్రమాలకు హాజరై, వాటి సమాచారాన్ని నమోదు చేస్తుంది. ప్రచార సామగ్రి, సభలు, సమావేశాలు, ర్యాలీల ఖర్చులకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దిష్ట ధరల జాబితాను విడుదల చేస్తుంది. దాన్ని అభ్యర్థులంతా తు.చ తప్పకుండా ఫాలో కావాలి.

సత్యమేవ జయతే



## శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద నీరు.. 8 గేట్లు ఎత్తివేత



సత్యమేవ జయతే - పెద్దపల్లిపెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల పరిధిలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. ఈ క్రమంలో జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టు 8 గేట్లు ఎత్తి దిగువకు 44,415 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో 44,415 క్యూసెక్కులుగా ఉంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తిస్థాయి, ప్రస్తుత నీటినిల్వ 20.175 టీఎంసీలుగా ఉంది.శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి దిగువకు నీటిని విడుదల చేయడంతో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ప్రజలెవరూ కూడా నది పరివాహక ప్రాంతాల్లోకి వెళ్లకూడదని సూచించారు.

## బసంత్ నగర్ ఎస్సైగా శ్రీధర్ బాధ్యతల స్వీకరణ



సత్యమేవ జయతే - పాలకుర్తిపాలకుర్తి : పాలకుర్తి మండలం బసంత్ నగర్ పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా శ్రీధర్ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ స్వామిని వీఆర్‌కు బదిలీ అయ్యారు. కాగా రామగుండం కార్పొరేషన్ లో ఉన్న శ్రీధర్ బసంత్ నగర్ పోలీస్ స్టేషన్కు బదిలీ అయ్యారు.బసంత్ నగర్ పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా శ్రీధర్ పదవీ బాధ్యతలు చేపట్టగా ఎస్సై శ్రీధర్ కి స్థానిక పోలీసులు పూర్తిగా స్వాగతం పలికారు. మండలంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రతీఒక్కరూ కృషి చేయాలని కోరారు. బసంత్ నగర్, పాలకుర్తి మండలం పరిధిలోని పలు గ్రామాల్లో గంజాయి నిర్మూలన, ఇతర సమస్యలు పరిష్కారానికి సహకరించాలని చెప్పి ఎస్సై కోరారు.


## బీసీల రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయండి



సత్యమేవ జయతే - ఖమ్మం ఖమ్మం : ఈ నెల 14న బీసీల రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల బీసీ సంఘాల నాయకులు ఆదివారం పిలుపునిచ్చారు.టేకులపల్లి మండల కేంద్రంలో బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, బంద్ పిలుపుకు మద్దతు తెలపాలని నాయకులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యేలా చొరవ చూపాలని కోరారు.

బంద్ రోజున వ్యాపార సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ కూడా మూసివేయాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ బంద్ విజయవంతం చేయాలని ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల బీసీ కుల సంఘాల నేతలు నర్సింగ్ లక్ష్మయ్య, మావునూరి రమేష్, తౌడోజు బిక్షమయ్య, గాడేపల్లి రాములు, చిర్రా వెంకటయ్య, డోర్నాల శ్రీను, లక్కినేని వెంకన్న, కట్టుకొజ్వల సురేష్, ఉరిమెళ్ళ యదాచారి, అనంతుల వెంకన్న, పి హరినాథ్ బాబు, లక్కినేని వెంకటేశ్వర్లు, కే వెంకటేశ్వర్లు, ఎన్ కోటయ్య పాల్గొన్నారు.

## నిండుకుండలా నాగార్జున సాగర్ జలాశయం.. 8 గేట్లు ఎత్తివేత



సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంది. ఈ క్రమంలో సాగర్ జలాశయం నిండు కుండలా మారింది. దీంతో సాగర్ 8 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో 1.16 లక్షల క్యూసెక్కులుగా ఉంది.

ఇక సాగర్ కుడి కాల్వకు 10,040 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 7,353 క్యూసెక్కులు, పవర్ హౌస్‌కు 33,048 క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 64 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

నాగార్జున సాగర్ పూర్తిస్థాయి, ప్రస్తుత నీటిమట్టం 590 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి, ప్రస్తుత నీటి నిల్వ 312.04 టీఎంసీలుగా ఉంది.

# క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి.. వెల్నెస్ ఎండీ సుమన్ గౌడ్

సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని వెల్నెస్ ఎండీ సుమన్ గౌడ్ సూచించారు. క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వెల్నెస్ హాస్పిటల్స్, ఇండోర్ క్యాన్సర్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పుల్లాంగ్ నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్యులు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి వెల్నెస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతతో ఈ ర్యాలీ నిర్వహించామని, క్యాన్సర్ ను మొదటి దశలోనే గుర్తిస్తే అరికట్ట వచ్చని, ఒకవేళ క్యాన్సర్ కు గురైన వారిని కూడా నేటి ఆధునిక వైద్య టెక్నాలజీ ద్వారా క్యాన్సర్ చికిత్స ద్వారా కొందరు మేలుకున్న సందర్భాలు కూడా ఉన్నాయన్నారు.

అలాగే ఈ ర్యాలీకి సహకారం అందించిన రోటరీ క్లబ్, లైన్స్ క్లబ్, యూబీ హెూటల్ మేనేజ్మెంట్ విద్యార్థులు, మెడికల్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారని వారు అన్నారు. అలాగే వెల్నెస్ ఆస్పత్రి ద్వారా జిల్లా ప్రజలకు గొప్ప అవకాశం కల్పిస్తున్నట్లు, అలాగే వెల్నెస్ హాస్పిటల్‌కు వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఆసుపత్రి యాజమాన్యం తరపున రూ.50 వేల విలువ గల ఉచిత ఫ్యామిలీ హెల్త్ కార్డును తమ ఆసుపత్రికి వచ్చే వైద్యులు తమ ఆధార్ కార్డు ఆస్పత్రిలో చూపిస్తే ఉచిత హెల్త్ కార్డు అందివ్వనున్నట్లు తెలిపారు. ఈ సువర్ణ అవకాశాన్ని జిల్లాలోని పేద, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.



భవిష్యత్‌లో కూడా వెల్నెస్ ఆస్పత్రి ప్రజలకు అందుబాటులో ఉంటూ ముఖ్యంగా నిరుపేదలకు మెరుగైన వైద్య అందించడంతో పాటు వారి చికిత్సలో రాయితీని కూడా కల్పిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్నెస్ ఆసుపత్రి ఎండీ సుమన్ గౌడ్, ఆసుపత్రి వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్, ఆసుపత్రి వైద్యులు పొద్దుటూరి కౌశిక్, నాగ నాయక్, ప్రశాంత్ రెడ్డి, కిరణ్ కేతావత్, ఆసుపత్రి జనరల్ మేనేజర్ అరవింద్ తోపాటు వెల్నెస్ ఆస్పత్రి సిబ్బంది, ఇందూర్ ఆసుపత్రి హెడ్ డాక్టర్ అమర దీపిక, డాక్టర్ అరవింద్, డాక్టర్ చైతన్య, యూవీ హెూటల్ మేనేజ్మెంట్ కాలేజ్ నిర్వాహకులు సృజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీని లాభాలబాటలోకి తీసుకురావాలి : ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి



సత్యమేవ జయతే - హనుమకొండ హనుమకొండ : ఆర్టీసీని లాభాలబాటలోకి తీసుకురావాలని ఆర్టీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వై.నాగిరెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా పర్యాటనలో భాగంగా ఆయన హనుమకొండలోని వరంగల్ రీజినల్ కార్యాలయంలో కార్యాలయంలో ఆర్ఎం డి.విజయభాను, డిపో మేనేజర్లు, ఇతర అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సమస్యలపైఆర్ఎంను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బలోపేతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం హనుమకొండ బస్ స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు.

అనంతరం వరంగల్-1 డిపోలో ప్రగతి చక్రాల అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ రీజియన్ పరిధిలో ఉత్తమ సేవలందించిన డ్రైవర్లు, కండక్టర్లకు ప్రగతిచక్రాల పురస్కారాలను అందించి వారిని అభినందించారు. అనంతరం ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీకి అధిక లాభాలు వచ్చేందుకు డ్రైవర్లు, కండక్టర్లు, ఉద్యోగులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ అంటేనే ప్రజాసేవ అందివచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆదాయాన్ని పెంచాలన్నారు. ఇంధనాన్ని పొదుపుగా వాడాలన్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలందించాలన్నారు. ప్రజారవాణాను సేవగా చూడాలి కమర్షియల్‌గా కాదని సేవాభావంతో పనిచేయాలన్నారు.

ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకున్న .ఎం.లింగయ్య, కండక్టర్ జనగామ డిపో, డి.విజయ్‌కుమార్, కండక్టర్ భూపాలపల్లి డిపో, టి వెంకటేశ్వర్లు టిమ్ డ్రైవర్ వరంగల్-1 డిపో, బి.హరిసింగ్ టిమ్ డ్రైవర్, నర్సంపేట డిపో, బి జుమ్మి, అత్యధిక సంవత్సరాలు ఆక్సిడెంట్ రహిత డ్రైవింగ్ చేసిన డ్రైవర్, హనుమకొండ డిపో, బీడీ రెడ్డి అత్యధిక సంవత్సరాలు ఆక్సిడెంట్ రహిత డ్రైవింగ్ చేసిన డ్రైవర్, పరకాల డిపో, బి.మహేందర్ అత్యధిక ఆయిల్ ఆదా చేసిన డ్రైవర్, వరంగల్-1 డిపో, ఈ.ఓదెలు అత్యధిక ఆయిల్ ఆదా చేసిన డ్రైవర్ వరంగల్-1 డిపో పురస్కారాలు అందజేశారు.

అనంతరం వరంగల్-1 డిపో ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కరీంనగర్ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.సోలమన్, వరంగల్ రీజనల్ మేనేజర్ డి.విజయభాను, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) భానుకిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్(మెకానికల్) మహేష్, తొమ్మిది డిపోల డిపో మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

**- ఎండీని కలిసిన వరంగల్ జిల్లా స్టాల్ ఓనర్స్**

వరంగల్ జిల్లా స్టాల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు. అసోసియేషన్ సభ్యులు ఏ.ప్రవీణ్‌కుమార్, శ్రవణ్, అనిల్, నసీర్, సంపత్, వివేక్, సాయి ఉన్నారు.

**- హైర్‌బస్సు ఓనర్స్**

ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డిని హైర్‌బస్సు ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర గౌరవాధ్యక్షుడు లక్కం ప్భాకర్, వరంగల్ రీజినల్ అధ్యక్షుడు మారిపెల్లి రామిరెడ్డి, కూరతోట సదానందం, హబిబ్‌బుద్దీన్, పర్వేజ్, కె.భాస్కర్‌రెడ్డి, గోపు వెంకన్న, టి.శ్రీనివాస్రెడ్డి, ఆర్.రాంబాబు, పి.శ్రీనివాస్ ఉన్నారు.

# అడిగినంత ఇవ్వకుంటే కూల్చేస్తాం

**- మాజీ డిప్యూటీ మేయర్ ,మాజీ కార్పొరేటర్ దౌర్జన్యం**

**- కాదూ కూడదు అంటే గదిలో బంధించి చంపేస్తామంటూ బెదిరింపులు**

**- తమ వసూళ్లలో మున్సిపల్ అధికారులకూ వాటాలున్నాయని వెల్లడి**

**- స్థానిక నేతలకే వంతపాడిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే!**

**- నార్సింగి పోలీసులకు బాధితుడి ఫిర్యాదు**



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : అడిగినంత ఇస్తే.. ఇష్టమొచ్చినట్లుగా నిర్మించుకో.. కాదూ కూడదంటే.. టౌన్‌ప్లానింగ్ అధికారులకు చెప్పి నిర్మాణాన్ని కూల్చేయిస్తాం. ప్రశ్నిస్తే పట్టుకొచ్చి గదిలో బంధిస్తామంటూ అధికార పార్టీకి చెందిన ఓ మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్ నిర్మాణదారుడిపై దౌర్జన్యానికి దిగారు. నువిచ్చే డబ్బులు మాతోపాటు మున్సిపల్ కమిషనర్, టౌన్‌ప్లానింగ్ అధికారులకూ ఇవ్వాల్సి ఉంటుంది అంటూ కాలేజీ మాస్టర్ నానాజీ (నిర్మాణదారుడు)ని బెదిరించడంతో భయాందోళనకు గురై పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ గ్రామ పరిధిలో తాను పైసాపైసా కూడబెట్టి కొనుగోలు చేసిన స్థలంలో ఇంటిని నిర్మించుకుంటుండుగా ఓ మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్ డబ్బులు ఇవ్వాలంటూ వేధించసాగారు. తమకు రూ.10 లక్షల నగదు ఇస్తేనే ఇంటిని నిర్మించుకోవాలని లేకపోతే అధికారులకు చెప్పి కూల్చివేయిస్తామంటూ బెదిరించారు.

- ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఉచిత సలహా..

ఈ విషయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కలవగా..ఆయన కూడా వారికే వంతపాడారని బాధితుడు కన్నీటిపర్యంతమయ్యాడు. ఇళ్లు నిర్మించుకుంటే ఎంతోకొంత స్థానికంగా సమర్పించుకోవాలంటూ ఉచిత సలహా ఇస్తూ స్థానిక మాజీ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డిని కలవాలంటూ తెలిపారు.

- అడిగినంత ఇవ్వాల్సిందే..

ఎమ్మెల్యే సూచన మేరకు నానాజీ శుక్రవారం రాత్రి హైదర్షాకోట్‌లోని రాజేందర్‌రెడ్డి ఇంటికి వెళ్లి కలవగా.. మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డిని పిలిపించి అడిగారని భాధితుడు తెలిపారు. అయితే ఎంతకీ శ్రీనాథ్‌రెడ్డి రూ.10 లక్షలు ఇవ్వాలంటూ పట్టుబట్టడంతో తాను అంతగా ఇచ్చుకోలేనని.. రూ.4లక్షల వరకు ఇవ్వగలనని నానాజీ తెలిపారు. అవన్నీ మాకు తెలియదంటూ రూ.10లక్షలు ఇవ్వాల్సిందే అంటూ మాజీ డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ ఇద్దరూ బెదిరించి దౌర్జన్యంగా తన వద్ద నుంచి రూ.4లక్షల80వేల నగదు తీసుకుని, మిగతా డబ్బులు తీసుకురావాలని లేకపోతే రూంలో బంధించి కొట్టి చంపుతామంటూ బెదిరించారని నానాజీ తెలిపాడు.

తాను ఇచ్చే డబ్బులలో మున్సిపల్ కమిషనర్, టీపీవోలకు కూడా వాటా ఉంటుందని వారు చెప్పారని బాధితుడు తెలిపాడు. దీంతో వారు అడిగినంత ఇవ్వలేక దిక్కుతోచని స్థితిలో శనివారం నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, టీపీవో రాకేష్‌పై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అలాగే తన వద్ద ఉన్న ఆధారాలు కూడా పోలీసులకు సమర్పించినట్లు తెలిపాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు.. మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి, అతని అనుచరుడు సందీప్‌పై కేసు నమోదు చేశారు.

- కమిషనర్, టీపీవోపై అనేక ఫిర్యాదులు!

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పెద్ద ఎత్తున నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రతి నిర్మాణానికి అంతస్తుకు రూ.2 నుంచి రూ.5 లక్షలు ఇవ్వాల్సిందే.. లేదంటే కూల్చివేస్తామంటూ స్థానిక నేతలు పరోక్ష హెచ్చరికలు జారీచేస్తారని స్థానికులు వాపోతున్నారు. ఈ వ్యవహారంలో టౌన్‌ప్లానింగ్ అధికారి రాకేష్‌సింగ్, కమిషనర్ శరత్‌చంద్ర తెరవెనుక పాత్రలను పోషిస్తున్నారంటూ ఆరోపణలున్నాయి.

ఇప్పటికే కోట్లాది రూపాయల వసూళ్లకు పాల్పడినట్లు వీరిపై ఆరోపణలున్నాయి. ఇక మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్లైతే నిత్యం అధికారుల కనుసన్నలో ఉంటూ బిల్డర్లను, నిర్మాణదారులను టార్గెట్ చేస్తూ ఇదే తరహాలో వసూళ్లు చేస్తారని తెలిసింది. తమ ప్రభుత్వంలో అవినీతికి ఆస్కారం ఉండదని చెప్తున్న కాంగ్రెస్ సర్కార్.. బండ్లగూడా జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని స్థానిక నేతలపై చర్యలు తీసుకోవాలని, అలాగే ఉన్నతాధికారులు ఇక్కడి అధికారులపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

సత్యమేవ జయతే



## కార్మికుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం సీఐటీయూ : ఎం అడివయ్య



సత్యమేవ జయతే – నర్సాపూర్ నర్సాపూర్ : కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు జయప్రదం చేయడం కోసం కార్మికులు, ప్రజలు విరాళాలు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం వైస్ చైర్మన్ ఎం అడివయ్య పిలుపునిచ్చారు.

మెదక్ పట్టణ కేంద్రంలో డిసెంబర్ 7,8,9 మహాసభలు నిర్వహిస్తున్నామని, మహాసభలా నిర్వహణ కోసం ఆదివారం నర్సాపూర్ మండలం పెద్దచింతకుంట గ్రామంలో ఇంటింటికి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతరం కార్మికుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం సీఐటీయూ అన్నారు. తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు మెదక్ జిల్లాలో తొలిసారిగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

మెదక్ జిల్లాలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. స్కీమ్ వర్కర్లతో ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయిస్తున్నాయని అన్నారు. పారిశ్రామిక ప్రాంతాల్లో కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికుల శ్రమను యాజమాన్యాలు దోచుకుంటున్నాయని అన్నారు.

ఆటో, హమాలి, భవన నిర్మాణ కార్మికులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. ఈ మహాసభలలో కార్మికుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. జిల్లాలోని కార్మికులు, ప్రజలు విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు పాల్గొన్నారు.

## 13, 14 తేదీల్లో హైదరాబాద్‌లో తాగునీటి సరఫరాకు అంతరాయం



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : కొండాపూర్ నుంచి గోడకొండ్ల వరకు ఉన్న మంచినీట సరఫరా చేస్తున్న కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ ఫేజ్-3, పంపింగ్ మెయిన్ 2375 ఎంఎం దయా పైప్‌లైన్‌కు లీకేజీ పడింది. దీన్ని అరికట్టేందుకు ఎయిర్ వాల్వ్, గేట్ వాల్వ్, పనిచేయని వాల్వ్‌లను మార్చేందుకు మరమ్మ తులు చేపట్టనున్నారు. ఈ పనులు ఈనెల 13 ఉదయం 6 నుంచి 14న సాయంత్రం 6 గంటల వరకు సాగనున్నాయి. దీంతో కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ ఫేజ్-3 రింగ్ మెయిన్-1 కింద ఉన్న రిజర్వాయర్ల పరిధిలో నీటిసరఫరాకు అంతరాయం కలగనుంది.

– అంతరాయం ఏర్పడే ప్రాంతాలు

గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్, అయ్యప్ప సొసైటీ, కావూరి హిల్స్, ప్రశాసన్ నగర్, ఫిల్మ్‌నగర్, జూబ్లీహిల్స్, తట్టిఖానా, భోజగుట్ట, షేక్‌పేట, హకీంపేట, కార్వాన్, మెహదీపట్నం, ఆసిఫ్‌నగర్, గోల్కొండ, లంగర్‌హౌ స్, దుర్గానగర్, బుద్వేల్, సులేమాన్ నగర్, గోల్డెన్ హైట్స్, 9 నెంబర్, కిస్మత్‌పురా, గంధంగూడ, బండ్లగూడ, శాస్త్రి పురం, అల్లబండ, మధుబన్, ధర్మసాయి(శంషాబాద్)బీ సాహెబ్‌నగర్, ఆటోనగర్, సురూర్‌నగర్, వాసవి నగర్, నాగోల్, ఎన్‌టీఆర్ నగర్, వనస్థలిపురం, దేవేందర్ నగర్, ఉప్పల్, స్నేహపురి, భరత్‌నగర్, రాంపల్లి, బోడుప్పల్, చెంగిచెర్ల, మానిక్‌చంద్, మల్లికార్జున నగర్, పీర్జాదిగూడ, పెద్ద అంబర్‌పేట ప్రాంతాల్లో సరఫరా నిలిచిపోనుంది.

## శాత్రాజ్‌పల్లిలో ఊరంతా ఒకటయ్యారు.. కోతులను తరిమారు



సత్యమేవ జయతే – వేములవాడవేములవాడ : వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్ పల్లి లో కోతుల బెడద ఎక్కువగా ఉండడంతో గ్రామస్తులంతా ఏకమై కోతులను తరిమేందుకు నడుం కట్టారు. గ్రామంలోని అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో అంతా ఏకమై కోతులను గ్రామం నుండి తరిమి వేయాలని ఆదివారం నిర్ణయించుకున్నారు. దాదాపు 100 మంది గ్రామస్తులు గ్రామంలో ఉన్న కోతులను ఊరు బయటకు పంపించేందుకు ప్రయత్నించారు.

చాలా రోజుల నుండి కోతుల వల్ల గ్రామంలో తీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంట్లోని సామాగ్రితోపాటు పంట పొలాల్లో పంటను సైతం ధ్వంసం చేస్తున్న కోతులను ఊరు నుండి తరిమేందుకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో గ్రామంలోని అన్ని కుల సంఘాల సభ్యులు చేతిలో కరెంటు పట్టుకుని కోతి కనబడితే ఊరు నుండి బయటకు పంపించేందుకు ప్రయత్నాలు చేశారు. దాదాపు 200 కోతుల వరకు గ్రామంలో ఉండడంతో వాటిని గ్రామం నుండి తరిమేందుకు దాదాపు రెండు గంటల పాటు శ్రమించి ఊరు నుండి బయటకు పంపారు. కాగా మరోసారి గ్రామస్తులు అంత ఏకమై కోతులను గ్రామ పరిసరాల నుండి బయట పంపించేందుకు మరో రోజు సమావేశం ఏర్పాటు చేసుకొని కోతులు తరిమే ప్రయత్నం చేస్తామని గ్రామస్తులు వెల్లడించారు.

# సిఐటీయు రాష్ట్ర 5 వ మహాసభలను జయప్రదం చేయండి

**సిఐటీయు మెదక్ జిల్లా కోశాధికారి కె. నర్సమ్మ.**

సత్యమేవ జయతే: టేక్మాల్ డిసెంబర్ నెలలో 7,8,9 తేదీలలో మెదక్ జిల్లాలో జరిగే సీఐటీయూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటీయు జిల్లా కోశాధికారి కే నర్సమ్మ పిలుపునిచ్చారు. టేక్మల్ మండలం లోని ఎల్లుపేట లో గ్రామ పంచాయతీ కార్మికుల ముఖ్యనాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి కే నర్సమ్మ మాట్లాడుతూ మెదక్ పట్టణంలో డిసెంబర్ 7,8,9 తేదీలలో రాష్ట్ర మహాసభలు జరుగుతున్నవి అని తెలిపారు.ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి జరిగే మహాసభ మన జిల్లాలో జరగడం సంతోషమన్నారు.ఈ మహాసభలలో గత 3 సంవత్స కాలంలో కార్మిక వర్గం చేసిన పోరాటాలు చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందిస్తున్నారు.మెదక్ జిల్లా,మెదక్ పట్టణం లో జరిగే మహాసభలకు కార్మికులు ,ప్రజానీకం అందరూ ఆర్థిక ,హార్దిక సహాయ సహకారాలు అందించాలని ఆమె కోరారుఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం నాయకులు మల్లేశం, సాయిలు , రాములు,ఆంజనేయులు, మల్లయ్య ,రాజు తదితరులు పాల్గొన్నారు..



# పరిగి కి 400 కే వి ఏ సబ్ స్టేషన్ మంజూరు

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..

ఆదివారం పరిగి పట్టణం నివాసంలో పత్రిక సమావేశంలో డీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరు అయినటువంటి 400 కే వి ఏ సబ్ స్టేషన్ ను గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల ఇప్పటి వరకు పనులు కాలేకపోయాయి అని తెలిపారు..

తాను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రంగాపూర్ వద్ద 400 కే వి ఏ సబ్ స్టేషన్ మంజూరు అయ్యి స్థల సేకరణ గురించి ఆర్డర్ రావడం జరిగింది అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు..

కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నపుడు పరిగి కి తన అభ్యర్థన మేరకు 400 కేవీ ఏ మంజూరు చేసిటువంటి విషయానిొర్తు చేశారు..

సుమారు 400 కోట్ల తో 400 కే వి ఏ సబ్ స్టేషన్ నిర్మిస్తారని తెలిపారు.

త్వరలో ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క గారు పరిగి కి విచ్చేసి 220 కేవీ ఏ సబ్ స్టేషన్ వద్ద మరో 8 సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన కార్యక్రమం ఉంటుంది అని తెలిపారు

అధికారులు స్థల సేకరణ గురించి పని చేస్తున్నారు అని తెలిపారు.

పరిగి నియోజకవర్గంలో ఇప్పటికే 220 కేవీ ఏ సబ్ స్టేషన్ తో పాటు సోలార్, విండ్ లాంటి విద్యుత్ ఉత్పాదకత కేంద్రాలుగా ఉండి పరిగి ప్రాంతం విద్యుత్ ఉత్పత్తికి కేంద్రంగా భవిష్యత్తులో నిలుస్తుందని తెలిపారు...

కిస్టాపూర్, తిరుమల పూర్, గండీడ్, చౌదర్ పల్లి, లో 132 కేవీ సబ్ స్టేషన్ల శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు..

గట్టుపల్లి, పూడూరు మండలం,
నస్కల్ పరిగి మండలం,



గూడూరు దోమ మండలం,
కొత్తపల్లి తాండ చౌడపూర్ మండల,
జాఫర్ పల్లి మండలం పరిగి,
గోవిందాపూర్ పరిగి మండలం
రుసుంపల్లి, గడిర్యాల్ (పగిడ్యాల్)
పై 6 సబ్ స్టేషన్ లు త్వరలో శంకుస్థాపన చేయబోతున్నామని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృధి చేస్తుందని గుర్తు చేశారు..

3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మరియు రుణమాఫీ రైతు భరోసా లాంటి పథకాలు అందిస్తూ ప్రభుత్వం సంక్షేమం వైపు నడిపిస్తుంది అని తెలిపారు...

అదేవిధంగా రేషన్ కార్డులు సన్న బియ్యం తో పేదల కడుపులు నింపుతుందని తెలిపారు..

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందని ఎలాంటి పోరాటమైన చేసి 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో సాధిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ జనరల్ సెక్రెటరీ హనుమంతు ముదిరాజ్ బ్లాక్ బి అధ్యక్షులు భరత్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్ సీనియర్ నాయకులు చిన్న నరసింహులు అక్బర్ సర్వర్ టౌర్య నాయక్ ఆనంద్ మాధవ రెడ్డి ఖదీర్ వెంకటేష్ రమేష్ సాయిరాం అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18న తాండూరు బంద్

**- అందరు మద్దతిచ్చి విజయవంతం చేయాలి**

**- బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్.**

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. తాండూర్ ఈనెల 18న తాండూరు బంద్ నిర్వహిస్తున్నట్లు బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన సంఘం నాయకులతో కలిసి మాట్లాడారు.

స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల విషయంలో హైకోర్టు స్టే విధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఈనెల 18న రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కు పిలుపునిచ్చారని, ఇందులో భాగంగా అదే రోజు తాండూరు బంద్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. బీసీల హక్కుల సాధన, పరిరక్షణ కోసం శాంతియుతంగానే ఈ బంద్ కొనసాగిస్తామని అన్నారు.

రాజకీయ పార్టీలు, సామాజిక సంఘాలు, వ్యాపార




సంస్థలు, విద్యా సంస్థలు బంద్ కు మద్దతు ఇచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు సయ్యద్ షకూర్, గడ్డం వెంకటేష్, మహిళ అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి విజయలక్ష్మీ, సోషల్ మీడియా ఇంచార్జ్ బసవరాజ్. పెద్దేముల్ మండల యూత్ అధ్యక్షులు నవీన్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణ, నాయి బ్రాహ్మణ సమాజం అధ్యక్షులు పరమేష్, ముదిరాజ్ యువజన సంఘం కార్యదర్శి రాము ముదిరాజ్, యువ నాయకులు సురేష్, శ్రీశైలం, రాజు, దస్తప్ప, పాండు. గిరిజాపురం రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ యూనియన్ జిల్లా మహాసభలు అక్టోబరు 18,19న వికారాబాద్ జిల్లా మహా సభలు, రాష్ట్ర మహాసభలు అక్టోబరు 24,25 న జయప్రదం చెయ్యండి....

. సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట్ మండల కేంద్రంలో మహాసభల పోస్టర్ విడుదల చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ సీఐటీయూ వికారాబాద్ జిల్లా 4వ మహాసభలు అక్టోబరు 18 19న నా పరిగి పట్టణంలో జరుగుతున్నవి.జి పి రాష్ట్ర మహాసభలు ఆక్టోబర్ 24,25న జరుగుతున్నవి ఉద్యోగ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ మహాసభలో గత కార్యక్రమలు చర్చించి భవిషత్ కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తారు. నేడు కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేట్లకు పెట్టుబడి దారులకు అమ్మేస్తుంది. కనీస




వేతనాలు చుట్టాలు నిరుగరుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచిన హామీలు అమలు చేసేందుకు, రాబోయే కాలంలో ఈ మతోన్మాద కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం హామీలపై పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నాయకులు మహిపాల్ సతీష్ ఆనందం రచయ్య మల్లయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా డీసీసీ రేసు లో అర్ధ సుధాకర్ రెడ్డి...



సత్య మేవ జయతే జిల్లా ... వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ..డి. సి. సి. లను నూతన అధ్యక్షులను నియమించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో వికారాబాద్ జిల్లా అధ్యక్ష పదవి కోసం వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి రంగంలో ఉన్నట్లు తెలిసింది. అర్ధ సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో సీనియర్ లీడర్ గా పేరు తెచ్చుకున్నారు. దాదాపు 10 సంవత్సరాలు గా వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా పని చేశారు. 2023 ఎన్నికలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు కోసం రాత్రి అన్నాక పగలు అన్నాక సుధాకర్ రెడ్డి కష్టపడ్డాడు. వికారాబాద్ జిల్లా అధ్యక్ష కాంగ్రెస్ పదవి కోసం గతం లో సీఎం రేవంత్ రెడ్డి నీ కూడా సుధాకర్ రెడ్డి కలవడం జరిగింది. వికారాబాద్ జిల్లా అధ్యక్ష పదవి కి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థలు ఎన్నికల దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ నాయకుల అభిప్రాయం తీసుకోవాలని తెలుస్తోంది వికారాబాద్ జిల్లా అధ్యక్ష పదవి సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానం అలోచన చేస్తున్నట్లు సమాచారం.. త్వరలో ఏ. ఐ. సి. సి. .డి సి సి. పరిశీలకులు పర్యటన ద్వారా నాయకుల అభిప్రాయం తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలిసింది. వికారాబాద్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సుధాకర్ రెడ్డి వికారాబాద్ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని పార్టీ అధ్యక్షులకు వద్ద చెప్పి నట్లు సమాచారంతెలిసింది.

# వివాహ మహొూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ నర్సాపూర్ పట్టణంలోని 01 వ వార్డ్ చెందిన మల్లేష్ కుమార్తె వివాహ మహొూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గారు మరియు అలాగే జిఎస్ఎన్ గార్డెన్ వివాహ మహొూత్సవాలలో పాల్గొన్న నర్సాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ గారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పోలియో చుక్కలతో పిల్లల శరీర వికాసానికి తోడ్పాటు : ఏఐబీఎస్సెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

సత్యమేవ జయతే జహీరాబాద్ అక్టోబర్ 12 పోలియో చుక్కలతో పిల్లల శరీర వికాసానికి తోడ్పాటు ఉంటుందని, రహిత రాష్ట్రం నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పుట్టిన నాటి నుంచి 5 ఐదేళ్లు పూర్తయ్యే చిన్నపిల్లలకు పోలియో చుక్కల కార్యక్రమాన్ని చేపట్టిందని అల్ ఇండియా బంజారా సేవ సంఘ్ అధ్యక్షుడు, యువజన కాంగ్రెస్ నాయకులు పవార్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఆదివారం నాడు పట్టణంలోని చిన్న హైదరాబాద్ వార్డులో జరిగిన పోలియో చుక్కల కార్యక్రమనికి శ్రీనివాస్ నాయక్ హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, పుట్టిన చిన్న పిల్లల నుంచి ఐదేళ్లు పూర్తయ్యే వారికి వీర్యాలని, గతంలో పోలియో ఇంజెక్షన్, చుక్కలు వెయ్యకపోవడం వల్ల శారీరకంగా బలహీనులు అయ్యేవరని, 2004 సం రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పోలియోను దేశవ్యాప్తం చేసి ఇంటింటికి తిరిగి ప్రజలకు పోలియో కార్యక్రమన్ని ప్రారంభించి అమలు చేశారని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ నిర్లక్ష్యంమ,ఆశ వర్కర్ నిర్లక్ష్యంమా ప్రభుత్వం పోలియో చుక్క నిర్లక్ష్యంమా



సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం లో బీమ్రా గ్రామం లో చిన్న పిల్లడు మృతిపల్స్ పోలియో చుక్కలు వేసిన 20 నిమిషాలకే ఓ చిన్నారి మృతి చెందిన సంఘటన ఆదివారం కంగ్టి మండలం భీమ్రాలో చోటుచేసుకుంది. మేరకు తల్లిదండ్రులు మాట్లాడుతూ.. ఊర్లో పోలియో చుక్కలు వేసుకుని ఇంటికి వచ్చామని చెప్పింది. అంతలోపే వాంతులు చేసుకోవడం, ఎడతెరిపిగా ఏడ్చాడని తల్లి బాధ తెలిపింది. కళ్ళు తెల్లగా చేయడం, కాళ్లు చేతులు విలవిలా కొట్టుకుని కళ్ళ ముందే చనిపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్ళముందు కొడుకు చనిపోవడంతో ఏం చేయాలో అర్థం కావట్లేదని అన్నారు. ఈ మేరకు స్థానిక మెడికల్ ఆఫీసర్ నాగమణి మాట్లాడుతూ.. వ్యాక్సిన్ వల్ల ఇలాంటి ప్రమాదాలు ఇదివరకు ఎక్కడ జరగలేదని అన్నారు. పల్స్ పోలియో వ్యాక్సిన్ పై ఎవరు కూడా అసత్య ప్రచారాలు చేయొద్దని పేర్కొన్నారు.

# జహీరాబాద్ లో అక్షయ పాత్ర భవనం, హరేకృష్ణ మందిరం నిర్మాణం



సత్యమేవ జయతే జహీరాబాద్, అక్టోబర్ 12: జహీరాబాద్ పట్టణంలో అక్షయ పాత్ర భవనంతో పాటు హరేకృష్ణ మందిరం నిర్మాణాన్ని ప్రారంభించనున్నట్లు సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ మూమెంట్ ప్రతినిధి శ్రీ విభిషణ్ ప్రభుజీ వెల్లడించారు. అయితే అనువైన ప్రదేశం కోసం తమ బృందం శోదిస్తున్నట్లు పేర్కొన్నారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో పట్టణం లోని హనుమాన్ మందిర్ ప్రాంగణంలో ఆదివారం ఉదయం 176 వ నగర సంకీర్తన అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సత్సంగ సభలో అక్షయ పాత్ర భవనం, హరేకృష్ణ మందిరం నిర్మాణానికి గాను త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు ప్రకటించారు. అక్షయపాత్ర ద్వారా దేశవ్యాప్తంగా అనాథలకు ఉచితంగా భోజనం, పేదప్రజలకు ఐదు రూపాయలకే రుచికరమైన భోజనం అందిస్తుండగా ప్రభుత్వ పాఠశాలలకు సైతం మధ్యాహ్న భోజనం సరఫరా చేస్తున్నట్లు వివరించారు. వీటి నిర్మాణం కోసం రెండు ఎకరాల స్థలం అవసరమని, అయితే అనువైన ప్రాంతం కోసంతమ బృందం వెదుకుతున్నట్లు తెలియజేసారు. గత మూడు సంవత్సరాలకు పైగా జహీరాబాద్ ప్రాంతంలో హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన చేపడుతూ అనతి కాలంలోనే ప్రఖ్యాతి చెందిందని కొనియాడారు. క్రమక్రమంగా పెరిగిపోతున్న భక్తులను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కేవలం ఒక గంట వ్యవధిలోనే లక్ష మందికి భోజన సదుపాయం కల్పించగలిగే సామర్థ్యం అక్షయ పాత్ర కు ఉంటుందని చెప్పారు. ఇదే క్రమంలో హరేకృష్ణ మందిరం నిర్మాణం చేపట్టి ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భక్తి సంగీత విభావరి, పండగలు వాటి విశిష్టతలను తెలియజేస్తూ చేపట్టే పూజా కార్యక్రమాల పట్ల భక్తులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. విభిషణ్ ప్రభుజీ ద్వారా ఈ ప్రకటన వెలువడగానే భక్త బృందం హరిబోల్ అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు స్థానిక హనుమాన్ మందిర్ లో దామోదర మాసం సందర్భంగా దీపారాధన చేశారు. ఈ నెల 7 వ తేది నుండి వచ్చే నెల 5 వరకు ప్రతిరోజూ సాయంత్రం 7 గంటలకు చేపడుతున్న దామోదర దీపారాధనకు వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని స్థానిక హరేకృష్ణ మూమెంట్ బాధ్యులు విజ్ఞప్తి చేశారు.

**హుగ్గెల్లి లోనూ 141 వ సంకీర్తన**

జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామం లోనూ 141 వ పల్లె సంకీర్తన అట్టహాసంగా జరిగింది. ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో కొనసాగిన సంకీర్తన ఆంజనేయ స్వామి మందిరం నుండి ప్రారంభమై గ్రామ వీధుల గుండా శోభాయాత్ర భక్తి ప్రపత్తులతో సాగింది. చిన్నారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా భక్త బృందం కీర్తనలు ఆహుతులను అలరించాయి.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి.



. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..కుల్కచర్ల మండలంలోని అనంతసాగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ పూజా కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే %డ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు.లి ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి లబ్ధిదారులతో కలిసి నూతన గృహప్రవేశంలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.తమ సొంత ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి కీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని లబ్ధిదారులు తెలిపారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

## మహేంద్ర కాలనీ లో పల్స్ పోలియో కార్యక్రమం

సత్యమేవ జయతే జహీరాబాద్ అక్టోబర్ 12 దేశవ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా, ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని మహేంద్ర కాలనీ లో ని కేంద్రాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ రాయికోటి నర్సిములు యువ నాయకులు మీదొడ్డి ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. పోలియో రహిత భారతదేశం నిర్మించడమే మన అందరి లక్ష్యం అని తెలిపారు ఈ కార్యక్రమం లో .అంగన్వాడీ టీచర్లు తుక్కమ్మ అనిత, ఆశ వర్కర్ జ్ఞానలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కోపంతోనే ఐఏఎస్ పదవికి రాజీనామా చేశా: మాజీ అధికారి ప్రవీణ్ ప్రకాశ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఒకప్పుడు అత్యంత కీలక అధికారిగా పనిచేసిన సీనియర్ ఐఏఎస్ ప్రవీణ్ ప్రకాశ్ తన రాజీనామాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తీవ్రమైన కోపంతోనే తాను ఐఏఎస్ పదవికి రాజీనామా సమర్పించానని ఆయన బహిరంగంగా అంగీకరించారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన పలు కీలక విషయాలను పంచుకున్నారు.గత ఏడాది కాలంగా తాను తీవ్రమైన ఒంటరితనం, తిరస్కరణ వంటి భావనలతో సతమతమయ్యానని ప్రవీణ్ ప్రకాశ్ తెలిపారు. "వీఆర్ఎస్ తర్వాత విజయవాడలో ఇల్లు ఇవ్వడానికి కూడా ఎవరూ ఒప్పుకోలేదంట కదా?" అని అడిగిన ప్రశ్నకు, అది వాస్తవమేనని ఆయన అంగీకరించారు.తన సర్వీసులో ఎక్కడ పొరపాటు జరిగిందో తెలుసుకునేందుకు పలువురు సీనియర్ అధికారులను సంప్రదించానని ప్రవీణ్ ప్రకాశ్ వెల్లడించారు. "నా బ్లైండ్ స్పాట్ ఏమిటి? నేను ఎక్కడ తప్పు చేశానో చెప్పండి" అని అడిగినా వారి నుంచి స్పష్టమైన సమాధానం రాలేదని అన్నారు. ఇంటర్వ్యూలో భాగంగా "మీరు కోపంతోనే రాజీనామా ఇచ్చారు కదా?" అని నేరుగా ప్రశ్నించగా, "అవును, కోపంతోనే ఇచ్చాను" అని ప్రవీణ్ ప్రకాశ్ స్పష్టం చేశారు.

## గ్నానమాల కార్యక్రమం 136వ వారం విజయవంతంగా ముగిసింది

## %-% డా. కె.ఎల్. ఉదయ్ కిరణ్ గారు: - "బాబాసాహెబ్ అంబేడ్కర్ త్యాగాలను ఎప్పటికీ మరవకూడదు"



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : గ్నానమాల కార్యక్రమం 136వ వారాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కె.ఎల్. ఉదయ్ కిరణ్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ ఆయన తెలిపారు ం "మనందరం డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ గారి త్యాగాలను ఎప్పటికీ మరవకూడదు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, మన సమాజంలోని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల ప్రజలను బలపరచడం మన బాధ్యత. మన రాజ్యాంగంలో అంబేడ్కర్ గారు ఇచ్చిన హక్కులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యం" అని అన్నారు.ఈ సందర్భంగా గ్నానమాల కార్యక్రమ నిర్వాహకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, యువత మరియు సామాజిక సేవకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం సమాజంలో చైతన్యం తీసుకువచ్చే దిశగా సాగిందని నిర్వాహకులు తెలిపారు.సమానత్వం, విద్య మరియు హక్కుల రక్షణ పట్ల ప్రజల్లో అవగాహన పెంచడమే గ్నానమాల ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు.

## మహబూబ్‌నగర్ క్రీడాకారుల ప్రతిభకు రాష్ట్రస్థాయి వేదికపై ఘన గుర్తింపు



సత్యమేవ జయతే – అదిలాబాద్అదిలాబాద్ : అదిలాబాద్ జిల్లాలో అక్టోబర్ 10 నుండి 12 వరకు నిర్వహించిన 11వ తెలంగాణ సబ్–జూనియర్ %ఁ% జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సెపక్ టక్రా ఛాంపియన్‌షిప్‌లలో మహబూబ్‌నగర్ జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి పాల్గొన్న జట్ల మధ్య జరిగిన ఈ పోటీల్లో మహబూబ్‌నగర్ క్రీడాకారులు తమ ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నారు.

సబ్–జూనియర్ విభాగంలో మహబూబ్‌నగర్ జిల్లా జట్టు విజేతగా నిలవగా, జూనియర్ విభాగంలో రన్నరప్‌గా విజయం సాధించింది. ఈ అద్భుత విజయాలతో మహబూబ్‌నగర్ జిల్లా క్రీడా రంగం మరోమారు తన శక్తిని చాటుకుంది.

గెలుపొందిన క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర సెపక్ టక్రా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి గారు కప్పులతో పాటు మెడల్స్ అందజేసి అభినందనలు తెలిపారు. క్రీడాకారుల పట్టుదల, క్రమశిక్షణ, మరియు కోచ్ మార్గదర్శకత వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆయన అన్నారు. ఈ విజయంపై మహబూబ్‌నగర్ జిల్లా సెపక్ టక్రా అసోసియేషన్ అధ్యక్షులు బి. శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. భాస్కర్ గౌడ్, కోచ్ వాసు మరియు మేనేజర్ బాబు నాయక్ క్రీడాకారులను హృదయపూర్వకంగా అభినందించారు. వారు మాట్లాడుతూ, ఈ విజయాలు మహబూబ్‌నగర్ జిల్లాలో క్రీడా అభివృద్ధికి కొత్త దిశ చూపుతున్నాయని, భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీలలో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

మహబూబ్‌నగర్ జిల్లా నుండి ఇలాంటి ప్రతిభావంతులైన యువ క్రీడాకారులు మరింత ప్రోత్సాహం పొందితే, తెలంగాణ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో మరిన్ని గౌరవాలు తీసుకురాగలరని జిల్లా క్రీడా వర్గాలు అభిప్రాయపడ్డాయి.

## తెలంగాణ బీసీ చైర్మన్ జేపసీగా ఆర్ కృష్ణయ్య ఎంపిక



సత్యమేవ జయతే –హైదరాబాద్ తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా రాష్ట్రంలోని బీసీ సంఘాల ఆధ్వర్యంలో 'తెలంగాణ బీసీ జేఏసీ' ఏర్పాటు చేశారు. జేఏసీ ఛైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య, వైస్ ఛైర్మన్‌గా వీజీ నారగోని వ్యవహరించనున్నారు. బీసీ జేఏసీలో ముఖ్యమైన ఆరుగురితో కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీల నినాదాన్ని బలంగా ముందుకు తీసుకెళ్లాలని, రాష్ట్రంలో ఉద్యమం బలంగా జరిగితే.. కేంద్రంపై ప్రభావం పడుతుందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లలో ఏ అంశం మీద కోర్టు స్టే ఇచ్చిందని కృష్ణయ్య ప్రశ్నించారు. "ఎన్నికల నోటిఫికేషన్ వెలువడ్డాక స్టే ఇవ్వకూడదు. బీసీలకు న్యాయం కోసం ఈ నెల 18న బంద్‌కు పిలుపునిచ్చాం. అన్యాయాన్ని 76 ఏళ్లుగా బీసీలు భరిస్తూ వస్తున్నారు. బీసీలకు అన్యాయంతోపాటు ఇప్పుడు అవమానం జరిగింది. చట్టసభల్లో బిల్లు పెట్టే వరకు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తాం" అని కృష్ణయ్య పిలుపునిచ్చారు.

## కులం ఆధారంగా నాపై కుట్రలు చేస్తున్నారు -మంత్రి వివేక్ వెంకట్ స్వామి



సత్యమేవ జయతే –హైదరాబాద్ హైదరాబాద్: సామాజిక మాధ్యమాల్లో టార్గెట్ చేసి.. కులం ఆధారంగా తనపై కుట్రలు, విమర్శలు చేస్తున్నారని మంత్రి వివేక్ ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్‌లో జరిగిన మాలల ఐక్య సదస్సులో మాట్లాడిన ఆయన.. అడ్లూరి లక్ష్మణ్‌ను రెచ్చగొట్టి తనపై విమర్శలు చేయించారన్నారు. "జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలిస్తే తనకు మంచి పేరు వస్తుందని కుట్రలు చేస్తున్నారు. లక్ష్మణ్ నాపై ఎందుకు విమర్శలు చేస్తున్నారో అర్థం కావట్లేదు. ఆయన వచ్చినప్పుడు నేను వెళ్లిపోతున్నాననేది అబద్ధం. లక్ష్మణ్‌ను రాజకీయంగా ప్రోత్సహించింది మా నాన్న వెంకటస్వామి. ఈ విషయాన్ని ఆయన మర్చిపోయారు. నాకు మంత్రి పదవిపై వ్యామోహం లేదు" అని అన్నారు.

## నేతాజీ నగర్ కాలనీలో పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

సత్యమేవ జయతే – శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో అంగన్వాడి టీచర్ల మనీలా ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ సమక్షంలో పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఒకటి నుండి ఐదు సంవత్సరాలు గల పిల్లలకు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు.చిన్న పిల్లలు పోలియో చుక్కలు వేయించుకోకపోతే.. వారికి పోలియో వైరస్ సోకే ప్రమాదం ఉంటుందని అన్నారు. ఈ వైరస్ ముఖ్యంగా నాడీ వ్యవస్థపై దాడి చేస్తుంది. దీనివల్ల శాశ్వత పక్షవాతం వచ్చే అవకాశం ఉంటుంది. ఒక్కోసారి ఈ వైరస్ శ్వాసకోశ కండరాలపై ప్రభావం చూపి ప్రాణాపాయానికి కూడా దారితీయవచ్చు. అందుకే.. పోలియో టీకా ఒక రక్షణ కవచం లాంటిది. ఇది పిల్లల భవిష్యత్తును సురక్షితంగా ఉంచుతుంది. తెలంగాణలో పోలియో తిరిగి రాకుండా చూసేందుకు.. పోలియో కేసులు నమోదవుతున్న పొరుగు దేశాల నుంచి రాకపోకలు ఉన్నందున.. ఐదేళ్ల లోపు ఉన్న దాదాపు 17.5 లక్షల మంది పిల్లలకు టీకాలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు అని అన్నారు. 2011 నుంచి భారతదేశం పోలియో రహితంగా ఉంది.. కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలకు టీకాలు వేయించి.. దేశం సురక్షిత స్థితిని కొనసాగించాలని ఆరోగ్య శాఖ కోరింది.దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా.. అక్టోబర్ 12వ తేదీన ఈ ప్రత్యేక డ్రైవ్ జరుగుతుంది.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా 290 జిల్లాలను ఈ ప్రత్యేక కార్యక్రమం కోసం ఎంపిక చేసింది. పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, పాకిస్తాన్ వంటి పోలియో కేసులు ఇంకా నమోదవుతున్న దేశాల నుంచి ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉన్న



ప్రాంతాలపై ముఖ్యంగా దృష్టి సారిస్తున్నారు. ఈ ముందు జాగ్రత్త చర్యలో భాగంగానే తెలంగాణలోని ఈ ఆరు జిల్లాలను చేర్చారు. వాటిలో ముఖ్యంగా హైదరాబాద్ ఒకటి ఉంది.

ఆరోగ్య శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఆరు జిల్లాల్లో ఐదేళ్ల లోపు వయస్సు ఉన్న సుమారు 17,56,789 మంది పిల్లలకు పోలియో చుక్కలను వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నవజాత శిశువుల నుంచి ఐదేళ్ల వయస్సు వరకు ఉన్న ప్రతి చిన్నారికి టీకా అందేలా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారన్నారు.

భారతదేశం పోలియో రహితం.. అయినా జాగ్రత్త అవసరం. తెలంగాణ రాష్ట్రంలో చివరి పోలియో కేసు 2007వ సంవత్సరంలో నమోదైంది. ఇక దేశం మొత్తం మీద చివరి కేసు 2011వ సంవత్సరంలో నమోదైంది. అప్పటినుంచి భారతదేశం పోలియో రహిత దేశంగా ఉంది. అయితే.. పొరుగు దేశాలలో ఇంకా పోలియో కేసులు నమోదవుతున్న కారణంగా, మనం కూడా నిరంతరం జాగ్రత్తగా ఉండటం చాలా అవసరం అన్నారు. ప్రియమైన తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పక టీకా వేయించాలని కోరారు. పిల్లల సురక్షితం కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్, అంగన్వాడీ టీచర్ మనీలా,, శ్రీ నిత్య, సంతోష్, శిరీష, నందిని, మరియు కాలనీ మహిళలు చిన్నారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## సంగారెడ్డి పోలీస్ గ్రౌండ్‌లో రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్. ఫుట్‌బాల్ పోటీలు ఘనంగా

సత్యమేవ జయతే – సంగారెడ్డి సంగారెడ్డి: రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్. (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఫుట్‌బాల్ టోర్నమెంట్ సంగారెడ్డి పోలీస్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి వచ్చిన జట్లు తమ ప్రతిభను ప్రదర్శించాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా కునా వేణు గారు, ఆరిఫ్ రాజేష్ గారు, ఎస్.జి.ఎఫ్. రాష్ట్ర కార్యదర్శి గణపతి గారు, ధన్‌రాజ్ గారు హాజరై కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు.

మూడు రోజుల పాటు సాగిన ఈ పోటీలలో క్రీడాకారులు కఠినమైన పోటీ వాతావరణంలో తమ ప్రతిభను చూపించారు. తుది ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా జట్టు విజేతగా (విన్నర్స్) నిలవగా, నల్గొండ జిల్లా జట్టు రన్నరప్‌గా, పాత మెదక్ జిల్లా జట్టు మూడో స్థానంలో నిలిచింది. విజేత జట్లకు బహుమతులు, ట్రోఫీలు మరియు మెడల్స్ అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, ప్రేమ్, శ్రీశైలం తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. ఎస్.జి.ఎఫ్. కమిటీ సభ్యులు మాట్లాడుతూ ు రాష్ట్రంలోని పాఠశాల స్థాయి క్రీడల అభివృద్ధి కోసం ఈ పోటీలు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో ఇలాంటి రాష్ట్రస్థాయి టోర్నమెంట్లు మరిన్ని జిల్లాల్లో నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.

ప్రతిభ చూపిన యువ క్రీడాకారులకు ఎస్.జి.ఎఫ్. సంస్థ తరఫున ప్రోత్సాహక బహుమతులు అందజేసి అభినందించారు. అధికారులు మాట్లాడుతూ, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి, మరియు జట్టు ఆత్మవిశ్వాసం




ఈ విజయాలకు మూలం అని పేర్కొన్నారు. సంగారెడ్డిలో జరిగిన ఈ రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలు జిల్లా క్రీడా రంగానికి కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని స్థానిక క్రీడా వర్గాలు అభిప్రాయపడ్డాయి.

## సైబర్ పోలీసుల స్పెషల్ ఆపరేషన్..

### -59 మంది నిందితుల అరెస్ట్

సత్యమేవ జయతే– హైదరాబాద్‌సినిమా పైరసీ గ్యాంగ్ పై తెలంగాణ సైబర్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. వివిధ ఆపరేషన్ల ద్వారా 8 రాష్ట్రాల్లోని 59 మంది నిందితులను అరెస్ట్ చేశారు. ఈ మేరకు సెప్టెంబర్– 2025లో నమోదైన సైబర్ కేసులు, అరెస్ట్ వివరాలు వెల్లడించారు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు. సెప్టెంబర్‌లో మొత్తం రూ.86,64,827లను బాధితులకు రిఫండ్ చేశారు సైబర్ పోలీసులు. సెప్టెంబర్‌లో 320 %ఁజా% ఫిర్యాదులు నమోదయ్యాయి.



**దేశవ్యాప్తంగా 257 కేసులు..**

320 కేసుల్లో 222 కేసులు సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లలో.. మరో 106 కేసులు జోనల్ సైబర్ స్టేషన్లలో నమోదయ్యాయి. ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ %–% 28, డిజిటల్ అరెస్ట్ –6, పార్ట్ టైమ్ ఇన్వెస్ట్‌మెంట్– 4 , మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్ కేసులు– 2 , క్రెడిట్ కార్డ్ ఫ్రాడ్ %–% 4, మూవీ పైరసీ %–% 3, జాబ్ ఫ్రాడ్ %–% 1, ట్రేడింగ్ ఫ్రాడ్ %–% 1, సోషల్ మీడియా ఫ్రాడ్స్ %–% 4, ఇతర కేసులు –2 నమోదయ్యాయి. 59మంది నిందితులపై దేశవ్యాప్తంగా 257 కేసులు నమోదయ్యాయి. తెలంగాణలో మూవీ పైరసీ గ్యాంగుపై 74 కేసులు నమోదైనట్లు వెల్లడించారు

హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు.

**ఈ వెబ్‌సైట్ల ద్వారా చిత్రాల లీక్..**

నిందితుల దగ్గర నుంచి మొబైల్ ఫోన్లు –43, చెక్ బుక్స్ –9, పాస్‌బుక్స్ , 23 డెబిట్ కార్డులు , ల్యాప్ ట్యాప్‌లు – 4, సిమ్ కార్డులు – 21, షెల్ కంపెనీ స్టాంప్– 1 స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు మూవీలను పైరసీ చేస్తున్న ఐదుగురు నిందితులని అరెస్ట్ చేశారు సైబర్ పోలీసులు. సింగల్, హిట్ ది థర్డ్ కేస్, కుబేర సినిమాల పైరసీ కేసుల్లో ఐదుమంది నిందితులని అరెస్ట్ చేశారు. నిందితులు తెలంగాణ, తమిళనాడు, బీహార్, ఆంధ్రప్రదేశ్, గోవా రాష్ట్రాలకు చెందిన వారిగా గుర్తించారు. 1%ఱుఎఱన్ దీక్షిరవతం, 5వీశీజుటవఓ =జుక్రీఓ% వంటి వెబ్‌సైట్ల ద్వారా పలు చిత్రాలను లీక్ చేస్తోంది ఈ మూవీ పైరసీ ముఠా. నిందితుల దగ్గర ఉన్న సీపీయూలు, ల్యాప్‌ట్యాప్స్, మొబైల్స్, హార్డ్ డిస్క్‌లని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సీజ్ చేశారు.

రిటైర్డ్ డాక్టర్‌కి బెదిరింపులు..

మరోవైపు.. సెప్టెంబర్‌లో డిజిటల్ అరెస్ట్ పేరుతో రూ.6,6000 కాజేసిన గ్యాంగ్‌ని అరెస్ట్ చేశారు హైదరాబాద్ సైబర్ పోలీసులు. మలక్‌పేటకు చెందిన రిటైర్డ్ డాక్టర్‌ని డిజిటల్ అరెస్ట్ పేరిట బెదిరింపులకి దిగారు. మానసిక ఒత్తిడితో గుండెపోటుకు గురై మరణించారు డాక్టర్.మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులని అరెస్ట్ చేశారు సైబర్ పోలీసులు. మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్ పేరుతో రూ.25 లక్షల మోసం చేశారు. ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ '%ఖష్టబీఱవంఱఱత్‌.%అంష్టైవ%' ద్వారా వివాహం పేరుతో మోసం చేశారు. నిందితులు అనిశా మొహమ్మద్ యూసేన్, జోహార్ ఫాతిమా (కర్ణాటక), మహమ్మద్ అబ్దుల్ అమీర్‌ని (హైదరాబాద్) అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి మొబైల్ ఫోన్లు %–% 2, ట్యాబ్ %–% 1, ల్యాప్‌టాప్ %–% 1, పాస్‌బుక్స్ %–% 5, చెక్‌బుక్స్ %–% 3, డెబిట్ కార్డులు %–% 3 హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# ఈ ఒక్క హోమంతో శత్రువులపై సులభంగా విజయం సాధించొచ్చు... దుష్ట శక్తుల పీడ కూడా తొలగిపోతుంది...!

హిందూ మతంలో హోమానికి ఎంతో విశిష్టత ఉంది. హోమానికి మతపరమైన సంబంధమే కాదు.. శాస్త్రీయ పరంగా కూడా సంబంధం ఉంది. పురాణాల కాలం నుంచి నేటి ఆధునిక యుగం వరకు హోమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. జాతకాలను నమ్మేవారు.. ప్రతికూల ప్రభావాలు తొలగిపోవాలని కోరుకునేవారంతా, సకాలంలో వర్షాలు కురవాలని హోమాలను నిర్వహిస్తుంటారు. హోమాలలో సుదర్శన హోమానికి ఎంతో ప్రత్యేకత ఉంది. ఈ సుదర్శన హోమం అనేది అగ్నితో కూడిన హిందూ ఆచారం. ఈ హోమంలో పాల్గొన్న వారికి ప్రతికూల ప్రభావం నుంచి విముక్తి లభించడమే కాదు.. శత్రువులపైనా విజయం సాధిస్తారని, దుష్ట శక్తుల పీడ నుంచి విరగడవుతుందని పండితులు చెబుతారు.

అంతేకాదు ఈ హోమం వల్ల మన శరీరం శుద్ధీకరణ జరిగి, శక్తిని, ఆరోగ్యాన్ని పునరుద్ధరించడంలో సహాయపడుతుంది. ఇది మన విజయాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ సుదర్శన హోమం మూలం సుదర్శన చక్రానికి రుణపడి ఉంది. అమెజాన్ మొబైల్ ధమాకా ఎ ఇంతకు ముందెప్పుడూ లేనంత తగ్గింపు ధరలతో స్మార్ట్ ఫోన్లు!

పురాణాల ప్రకారం లోకానికి సంరక్షకుడైన విష్ణుమూర్తి చేతిలోని ప్రధాన మానసిక ఆయుధాలలో సుదర్శన చక్రం ఒకటి. లోకంలో ఎదురయ్యే ప్రతికూలతలను తన సుదర్శన చక్రంతో విష్ణువు ముక్కలు చేస్తాడని పెద్దలు చెబుతారు. హిందూ గ్రంథాల ప్రకారం, సుదర్శన చక్రం సూర్య భగవానుడి నుంచి ఉద్భవించింది. ఈ ఆయుధానికి 108 రంపం అంచులు ఉన్నాయని పురాణాల్లో పేర్కొనబడింది. అందుకే సుదర్శన చక్రాన్ని కోటి సూర్యప్రభల శక్తిని కలిగి ఉన్న శక్తింతమైన ఆయుధంగా పేర్కొంటారు.

**సుదర్శన హోమం ఎవరు చేయాలి?**

ఈ సుదర్శన హోమం పురుషులు, స్త్రీలు ఎవరైనా చేయొచ్చు.
ఈ హోమం వల్ల దుష్ట శక్తుల పీడ తొలగిపోతుంది.
బలమైన శత్రువులపై విజయం సాధించొచ్చు.
ఆరోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చు.
'ఓం నమో భగవతే మహా సుదర్శనాయ దీప్త్రే జ్వాలాపరీతాయ సర్వదిగ్క్షోభనకారాయ బ్రాహ్మణేపర జ్యోతిషే హమ్ పహత్ స్వాహా

**సుదర్శన హోమం వల్ల కలిగే ప్రయోజనాలు..**

ఈ హోమం వల్ల ఐశ్వర్యం, శ్రేయస్సు పొందొచ్చు.

ఇది మనలోని హానికరమైన, విషపూరితమైన శక్తులను శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. సుదర్శన హోమం చేయడం వల్ల మీరు కోరిన కోరికలన్నీ నెరవేరుతాయి. ఈ హోమం వల్ల దీర్ఘకాలిక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**సుదర్శన హోమం ఎప్పుడు, ఎక్కడ చేయాలి?**

ఈ సుదర్శన హోమాన్ని ఏకాదశి, ద్వాదశి, పూర్ణిమ రోజున చేయొచ్చు. వారంలోని ఏడు రోజులలో బుధవారం, శనివారాలలో చేయడం వల్ల సుదర్శన హోమం ప్రయోజనాలు పుష్కలంగా లభిస్తాయి. ఈ హోమాన్ని శ్రీ మహా విష్ణు దేవాలయంలో పూజారి ఆధ్వర్యంలో జరగాలి. ఒకవేళ మీ ఇంట్లో జరపాలంటే పండితులను సంప్రదించాలి.

**ఎలా చేయాలంటే..**

సుదర్శన మంత్ర జపం పఠనంతో ఈ హోమం ప్రారంభమవుతుంది.
సుదర్శనాయ నామంతో ప్రారంభమై నారాయణ కృపవ్యూహ తేజశ్చక్రాయ నామంతో ముగిసే సుదర్శన అష్టోత్తరం పారాయణ జరుగుతుంది.
హోమంలో పాల్గొన్న పూజారి మిమ్మల్ని ఆశీర్వదించడానికి దేవతల్ని పిలిచేందుకు సుదర్శన హోమ మహా సంకల్పాన్ని తీసుకుంటాడు.
పూజారి కుంభం, వరుణుడు, లక్ష్మీదేవి, నారాయణుడు, సుదర్శన దేవతలతో సహా అన్ని దేవతలను ఆవాహన చేసి షోడశోపచార ఆరాధన చేస్తారు.
ఆ తర్వాత 108 సార్లు ఆహుతితో చేసిన శ్రీ సుదర్శన షడక్షరితో హోమం ప్రారంభిస్తారు. అన్ని ఆహుతుల తర్వాత హోమం ముగింపు, పూర్ణాహుతి జరుగుతుంది. హోమంలోని భస్మాన్ని నుదుటిపైన ధరించడంతో హోమం ముగుస్తుంది.

**ఈ హోమానికి కావాల్సిన సామాగ్రి..**

సుదర్శన హోమానికి ప్రధానంగా కావాల్సింది సుదర్శన యంత్రం. దీన్ని సుదర్శన మంత్ర జపంతో పూజిస్తారు. హోమం కోసం వెన్న, మూలికలు, కొన్ని చెట్ల కర్రలతో సహా హోమ సామాగ్రి అవసరం. వీటిని శక్తివంతమైన మంత్రోచ్ఛారణలతో పాటు అగ్నిలో సమర్పించాలి. వీటితో పాటు సుదర్శన భగవానుడికి నైవేద్యాలలో పండ్లు, పువ్వులు, అగర్ బత్తీలు, నైవేద్యం ప్రసాదంగా పెట్టాలి. సుదర్శన యజమాని అయిన విష్ణువు పూజలో తులసి ఆకులు ఉండేలా చూసుకోవాలి. ఈ హోమానికి అయ్యే ఖర్చు అర్చకులు, ఇతర వస్తువులతో పాటు కలిపి మొత్తం రూ.10 వేల వరకు అవుతుంది. ఆయా ఆలయాలను బట్టి అదనపు రుసుం కూడా ఉండొచ్చు.



# అమరనాథ్ గుహల్లో ఇప్పటికీ వీడని మిస్టరీలెన్నో...!



**హిమ గిరుల్లో సంవత్సరంలో కేవలం రెండు మాసాలు మాత్రమే దర్శనమిచ్చే అమరనాథ హిమ లింగం సహజంగా వెలుస్తుందా.. అది సాక్షాత్ శివయ్య స్వరూపమేనా? కైలాస నాథుడు కొలువయ్యాడని నమ్మే అమరనాథ్ యాత్ర గురిచి ఇప్పటికీ వీడని మిస్టరీలెన్నో ఉన్నాయి.. ఆ విశేషాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...**

హిందూ మతాన్ని విశ్వసించే వారంతా పరమేశ్వరుడిని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. శివయ్యను కొలిచే వారిలో ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక్కసారైనా అమరనాథ్ యాత్ర చేయాలని.. జమ్మూ కాశ్మీర్ హిమాలయాల్లోని అమరనాథ్ గుహల్లో మంచు రూపంలో కొలువైన కైలాసనాథుడిని దర్శించుకోవాలని శివ భక్తులు తమ ప్రాణాలను పణంగా పెట్టి మరీ వెళ్తారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 17వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. అమరనాథ్ యాత్రకు వెళ్లాలనే ఆసక్తి ఉన్నవారు అమరనాథ్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్‌లో లేదా దేశవ్యాప్తంగా ఉండే పలు బ్యాంకు శాఖల్లో తగిన రుసుము చెల్లించి తమ వివరాలను నమోదు చేసుకోవాలి. దక్షిణ కాశ్మీర్‌లోని హిమాలయాల్లో 3,880 మీటర్ల ఎత్తులో ఉండే అమరనాథ్ క్షేత్రాన్ని దర్శించుకునేందుకు ఈ ఏడాది జులై 1వ తేదీ నుంచి యాత్ర ప్రారంభం కానుంది. ఆగస్టు 31వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. అంటే మొత్తం 62 రోజుల పాటు ఈ అమరనాథ్ యాత్ర కొనసాగింది. ఇదిలా ఉండగా అమరనాథ్ యాత్ర గురించి ఇప్పటికీ అంతుచిక్కని రహస్యాలెన్నో అలానే ఉండిపోయాయి. ఎంత టెక్నాలజీ పెరిగినా.. వాటి గురించి తెలుసుకునేందుకు ఎంత ప్రయత్నించినా ఎవ్వరికీ సాధ్యపడలే. ఈ సందర్భంగా అమరనాథ్ యాత్ర గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**అప్పటి పావురాలు ఇప్పటికీ సజీవంగా..**

హిందూ పురాణాల ప్రకారం, కైలాసనాథుడు అమరనాథ్ గుహలోనే పార్వతీ దేవికి 'అమరత్వం' మంత్రాన్ని వివరించాడు. పరమేశ్వరుడు పార్వతీదేవికి అమరత్వం గురించి వివరించే సమయంలో ఆ గుహలో రెండు పావురాలు కూడా ఆ మంత్రాన్ని విన్నాయి. అందుకే ఈ జంట పావురాలు ఇప్పటికీ అదే గుహలో సజీవంగా ఉన్నాయి. శివయ్య చెప్పే 'అమరత్వం' రహస్యం విన్న వారికి మరణం అనేది ఎప్పటికీ సంభవించదు. పరమేశ్వరుడు మూడో కన్ను తెరవడం వల్ల ఏర్పడిన అగ్ని వల్ల ఈ గుహ ఏర్పడిందని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడ ఉండే శివలింగం సహజంగానే పెరుగుతుంది. అందుకే ఈ లింగాన్ని 'స్వయంభూ లింగం' అని అంటారు. పరమేశ్వరుడు భూమి, నీరు, గాలి, నిప్పు, ఆకాశం అనే పంచ భూతాలను ఇక్కడే వదిలిపెట్టారని, అందుకే ఈ ప్రాంతాన్ని 'పంచతరణి' అని కూడా పిలుస్తారని స్థల పురాణంలో ప్రస్తావించబడింది. పరమశివుడు అమరనాథ్ గుహలో జలరూపంలో దర్శనమిస్తాడని భక్తులు నమ్ముతారు. ఈ హిమ లింగాన్ని దర్శించుకునేందుకు ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు విచ్చేస్తారు.

**ఇప్పటికీ మిస్టరీనే..**

అమరనాథ్ గుహకు చేరుకునే ఆరు కిలోమీటర్ల దూరంలో ఐదు ప్రాంతాలను పంచభూతాల పేర్లతో పిలుస్తారు. అమరనాథ్ వద్ద ప్రవేశించే పంచ(ఐదు) నదులు... శివయ్య జటాజూటం నుంచి ప్రవహించాయని నమ్ముతారు. అమరనాథ్ గుహలోని శివ లింగం దగ్గర నుంచి ఎప్పుడూ నీరు ప్రవహిస్తూనే ఉంటుంది. ఈ నీరు ఎక్కడి నుంచి ప్రారంభమవుతుంది... ఎలా వస్తుందనేది ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయింది. ఈ అమరనాథ్ గుహ సుమారు 5 వేల సంవ్సరాల కంటే పురాతనమైనది.

**ఎలా చేరుకోవాలంటే..**

అమరనాథ్ గుహ సాగర మట్టానికి సుమారు 3,800 మీటర్ల ఎత్తులో ఉంటుంది. జమ్మూ నగరానికి 178 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. రైలు లేదా బస్సుల్లో వచ్చేవారు జమ్మూలో దిగి బస్సు లేదా క్యాబ్ ద్వారా 373 కిలోమీటర్ల దూరంలో ఉన్న బల్తాల్ లేదా 260 కిలోమీటర్ల దూరంలో ఉన్న పహల్గామ్‌కు చేరుకోవాలి. బల్తాల్ నుంచి అమరనాథ్ చేరుకునేందుకు ఒకట్రెండు రోజులు ట్రెక్కింగ్ చేయాల్సి ఉంటుంది. పహల్గామ్ వెళ్లాలంటే దాదాపు 36 నుంచి 48 కిలోమీటర్ల వరకు ట్రెక్కింగ్ చేయాలి. ఈ మార్గంలో ట్రెక్కింగుకు సుమారు 3 నుంచి 5 రోజుల సమయం పడుతుంది.

# అక్కడ కొలువైన అమ్మవారికి శిరస్సు ఉండదు.. ఎందుకో తెలుసా...

**సాధారణంగా మనం ఏ గుడికి వెళ్లినా దేవుడి విగ్రహాలు దర్శనమిస్తుంటాయి. ఆ విగ్రహానికి శిరస్సు నుంచి పాదాల వరకు పూర్తి రూపం కనిపిస్తుంది. కానీ విశాఖ జిల్లాలోని ఆ గుడిలో మాత్రం అమ్మవారికి శిరస్సు ఉండదు.. ఇంతకీ అక్కడ అమ్మవారికి శిరస్సు ఎందుకు ఉండదు.. అందుకు గల కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం... మనలో ఎవరైనా గుడికి వెళ్తే ఎవరైనా కొబ్బరికాయ కొట్టడం, పండ్లను, పువ్వులను, చీరలను, పట్టు బట్టలను, నైవేద్యాల వంటి వాటిని సమర్పించడం చూస్తూ ఉంటాం. అలాగే ప్రతి ఆలయంలోనూ విగ్రహానికి శిరస్సు నుంచి పాదాల వరకు పూర్తి రూపం ఉంటుంది. కానీ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ జిల్లాలో మాత్రం కొలువైన అమ్మవారి విగ్రహానికి శిరస్సు అనేదే ఉండదు. ఆ స్థానంలో ఓంకారం అనే రూపంలో దర్శనమిస్తుంది. విచిత్రం ఏంటంటే.. ఈ ఆలయంలో కొలువైన అమ్మవారి పాదాల దగ్గర శిరస్సు ఉంటుంది.**

ఈ అమ్మవారికి కేవలం బిందెడు పసుపు నీళ్లను సమర్పించుకుంటే చాలు.. భక్తుల కోరికలన్నీ తీర్చేస్తుందని చాలా మంది నమ్ముతారు. ఈ సందర్భంగా అంతటి విశిష్టత ఉన్న శ్రీ ఎరుకుమాంబ ఆలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడుంది.. ఈ అమ్మవారి ప్రత్యేకతలేంటి.. ఇక్కడ అమ్మవారి శిరస్సు ఎందుకని పాదాల దగ్గర ఉంటుంది.. ఈ అమ్మవారికి పసుపు నీళ్లను మాత్రమే ఎందుకు సమర్పిస్తారనే పూర్తి విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం...

హిందూ పురాణాల ప్రకారం, అమ్మలగన్న అమ్మ ఆది పరాశక్తిగా పరిగణిస్తారు. అమ్మవారికి అనేక రూపాలున్నాయి. అమ్మవారు ఒక్కో గ్రామంలో ఒక్కో రూపంలో కొలువై ఉంటారు. అంతేకాదు అమ్మవారు కొన్ని ప్రాంతాల్లో స్వయంభువుగా వెలిసి భక్తుల కోరికలను తీరుస్తూ మనకు దర్శన భాగ్యం కలిగిస్తారు. అలాంటి అమ్మవారిలో ఒకరే విశాఖపట్నం జిల్లా అక్కయ్యపాలెం సమీపంలోని దొండపర్తిలో వెలసిన శ్రీ ఎరుకుమాంబ అమ్మవారు. ఈ అమ్మవారు మూడో శతాబ్దంలో వెలిసినట్లు పెద్దలు చెబుతారు. కేవలం విశాఖ వాసులకే కాకుండా ఉత్తరాంధ్రలోనే ఈ అమ్మవారిని సత్యం చెప్పే తల్లిగా శ్రీ ఎరుకుమాంబను కొలుస్తారు.

**మే నెలలో పుట్టిన వ్యక్తులు మొండిగా ఉంటారా?**


**వీరి లక్షణాలు ఎంత విభిన్నంగా ఉంటాయో చూడండి...**

**గౌరీ స్వరూపంగా..**

ఇక్కడ కొలువై ఉన్న అమ్మవారి వెనుక భాగంలో శ్రీ చక్రం ఉందని భక్తులు చెబుతారు. ఈ అమ్మవారిని గౌరీ స్వరూపంగా భావిస్తారు. ఒకప్పుడు రైల్వేస్టేషన్ పక్కనే ఉన్న వైర్‌లెస్ కాలనీలో ఎరుకుమాంబ అమ్మవారు పూజలందుకునే వారని స్థానికులు చెబుతున్నారు. అయితే రైల్వేస్టేషన్ నిర్మాణ సమయంలో ఆ గ్రామాన్ని వదిలి అందరూ వెళ్లిపోయారు. ఆ సమయంలో అమ్మవారిని గ్రామస్తులందరూ అక్కడే వదిలేసి వచ్చారు. అయితే భక్తులు ఎక్కడ ఉంటారో.. తాను అక్కడే ఉంటానని అమ్మవారికి కొందరికి కలలో కనిపించి చెప్పారని స్థానికులు చెబుతుంటారు.

**శిరస్సు ఎందుకు ఉండదంటే..**

స్థానికులు తెలిపిన వివరాలు, స్థల పురాణం ప్రకారం.. గౌరీ స్వరూపమైన ఈ అమ్మవారి విగ్రహాన్ని ఎద్దులబండి మీద ఉంచి తీసుకొస్తున్నప్పుడు.. అది ఆగిన చోట అమ్మవారికి ఆలయం కట్టాలని అప్పటి పెద్దలు నిర్ణయించుకున్నారట. ఆ సమయంలోనే అమ్మవారి విగ్రహం నుంచి శిరస్సు వేరు పడిందట. అలా వేరు పడిన శిరస్సు అతికించేందుకు ప్రయత్నించినా అస్సలు సాధ్యపడలేదట. ఆ సమయంలో భక్తులు అమ్మవారిని వేడుకొంటుండగా.. తన కాళ్ల దగ్గరే శిరస్సు పెట్టి.. కంఠం దగ్గర పసుపు నీళ్లు పోస్తే చాలు చల్లని దీవెనలు అందిస్తానని ఎరుకుమాంబ అమ్మవారు భక్తులకు చెప్పారట. అప్పటి నుంచి ఆ గుడికి వెళ్లిన ప్రతి ఒక్కరూ బిందెడు నీళ్లను సమర్పించుకుంటూ తమ మొక్కులు తీర్చుకుంటున్నారు.



కలియుగంలో ప్రజల సంక్షేమాన్ని కోరుతూ వెలసిన దేవతల్లో ఎరుకుమాంబ ఒకరు. ఈ అమ్మవారికి బుధవారం రోజున పవిత్రమైన పసుపు నీళ్లను ఎవరైతే సమర్పిస్తారో.. వారి కోరిన కోరికలన్నీ కచ్చితంగా తీరుతాయని నమ్ముతారు. అందుకే ఉత్తరాంధ్రతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా ఇక్కడ కొలువై ఉన్న అమ్మవారికి స్నానోత్సవ వేడుకలలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందుతారు. అంతేకాదు వివాహ సమస్యలతో ఇబ్బంది పడే వారు కళ్యాణ యోగం పొందుతారని చాలా మంది నమ్ముతారు.

# గుడిలో తీర్థం ఎలా తీసుకోవాలి...

**తీర్థాన్ని తీసుకునేటప్పుడు ఎలాంటి నియమాలను పాటించాలంటే... తీర్థం తీసుకునే పద్ధతులు.. తీర్థాన్ని తీసుకున్నాక తలకు చేత్తో రాయకండి.. తీర్థం తీసుకునే వేళ ఈ తప్పులు చేయకండి..**



హిందూ మత విశ్వాసాల ప్రకారం, భగవంతుడిని ఆరాధించడం పూర్తయిన తర్వాత తీర్థం తీసుకోవడాన్ని పుణ్య కార్యంగా భావిస్తారు. అందుకే ఏ గుడికి వెళ్లినా ప్రతి ఒక్కరూ పండితుల నుంచి పవిత్ర జలాన్నీ స్వీకరిస్తారు. ఈ తీర్థాన్ని హస్త గోకర్ణ ముద్ర వేసి తీసుకుంటూ ఉంటారు. ఈ ముద్రలో బోటనవేలు చూపుడువేలిని నియంత్రిస్తుంది. చివరి మూడు వేళ్లు మాత్రమే ముందుకు సాగుతాయి. ఈ ముద్రలో భక్తులందరూ భగవంతుని పవిత్ర జలాన్ని తీసుకుని నోటిలో వేసుకోవాలి. తీర్థం తీసుకునేటప్పుడు కొద్దిగానే తీసుకోవాలి. ఈ సందర్భంగా తీర్థాన్ని ఇలాగే ఎందుకు తీసుకోవాలి.. ఆలయంలో తీర్థం తీసుకునే విధానాలు.. తీర్థానికి ఉన్న ప్రాముఖ్యతలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...

**తీర్థాన్ని ఎన్నిసార్లు తీసుకోవాలి..**

హిందూ గ్రంథాల ప్రకారం, ఇంట్లో అయినా, ఆలయంలో అయినా పూజ చేసిన తర్వాతే తీర్థాన్ని తీసుకోవాలి. ఇంట్లో అన్నం తినే అవకాశం లేనివారు మూడుసార్లు తీర్థం చేసుకోవాలి. అదే గుడికి వెళ్లినప్పుడు ఒకసారి మాత్రమే తీర్థాన్ని తీసుకోవాలి. ఏకాదశి రోజున ఉపవాసం ఉండే భక్తులందరూ, ఉపవాసం తర్వాతి రోజు సూర్యోదయం వేళ మరోసారి తీర్థం తీసుకోవాలి. అప్పుడే మీ ఉపవాసం ముగింపును సూచిస్తుంది. మీ ఇంట్లో సత్యనారాయణ వ్రతం జరుగుతున్న సమయంలో, ఉదయం పూజ చేసిన వెంటనే పవిత్ర జలాన్ని తీసుకోరాదు. అయితే మహాపూజ లేదా శ్రాద్ధం తర్వాత, సత్యనారాయణ కథ వినడానికి ముందు తీర్థ జలాన్ని తీసుకోవాలి. తీర్థాలలో నాలుగు రకాలుంటాయి. అందులో మొదటి జల తీర్థం.. రెండోది కషాయ తీర్థం.. మూడోది పంచామృత తీర్థం, నాలుగో పానక తీర్థం.. వీటితో పాటు తులసి తీర్థం, బిల్వ తీర్థం, పచ్చకర్పూర తీర్థాలను ప్రత్యేక సందర్భాల్లో పంచుతారు. వీటిని సేవించడం వల్ల మానసిక ప్రశాంతత ఏర్పడుతుంది. జల తీర్థం తీసుకుంటే అకస్మాత్తుగా మరణం సంభవించకుండా, అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతేకాదు సకల పాపాలన్నీ తొలగిపోతాయి. మీ వ్యక్తిగత జీవితంలో శుభ ఫలితాలొస్తాయి. కషాయ తీర్థాన్ని ఎక్కువగా రాత్రి పూజ పూజ చేసిన తర్వాత భక్తులకు పంచుతారు. ఈ తీర్థాన్ని స్వీకరించిన వారికి ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు ఉండవు. పంచామృత అభిషేకం చేసిన తీర్థం స్వీకరించడం వల్ల మనం చేసే ప్రయత్నాలన్నీ విజయవంతంగా పూర్తవుతాయి. చివరగా పానక తీర్థం స్వీకరించడం వల్ల అన్ని రంగాల్లో విజయం సాధిస్తారు. ఈ తీర్థాన్ని నరసింహ స్వామి ఆలయాల్లో ఎక్కువగా పంచుతారు.

మనలో చాలా మంది కుడి చేత్తో తీర్థం తీసుకున్న వెంటనే.. ఆ చేతిని తలపై రాసుకుంటూ ఉంటారు. అయితే అలా ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదు. ఎందుకంటే తలపై బ్రహ్మదేవుడు ఉంటాడు. మన ఎంగిలి చేతిని బ్రహ్మకు అర్పించిన వారవుతాం. అలాగే తీర్థం తాగేటప్పుడు శబ్దం రాకుండా చూసుకోవాలి.

# గోవాకు వెళ్లాలనుకుంటే ఈ ప్రదేశాలను కూడా ఓ లుక్కేయండి..

యువతలో గోవాకు మంచి క్రేజ్ ఉంటుంది. అక్కడికి నిత్యం వెళ్లాలనుకునేవారు చాలా మంది ఉంటారు. సంవత్సరంలో ఏ సీజన్‌లో అయిన సందర్శించగల గొప్ప పర్యాటక ప్రదేశాల్లో గోవా మొదటి వరుసలో ఉంటుంది. అక్కడ ఎంజాయ్ చేసినోళ్లకి చేసినంత. అయితే, ఇప్పటికే చాలా మంది గోవాను చాలా సార్లు చూసిన వాళ్లు కూడా ఉంటారు.
అలాంటివారు ఈసారి గోవాకు వెళితే ఇక్కడ చెప్పిన ప్రదేశాలను ఒకసారి పరిశీలించండి. వీలైతే ఈసారి మీరు గోవాకు వెళ్లినప్పుడు ఈ ప్రదేశాలను కూడా ఓ లుక్కేయడానికి ప్రయత్నించండి.


**సావంత్‌వాడి..**
సావంత్‌వాడి అనేది మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లాలో ఉన్న ఒక అద్భుతమైన ప్రదేశం. ఇది కొంకణ్ తీర ప్రాంతంలో ఉండటంతో ముంబై, గోవాలను కలిపే జాతీయ రహదారిపై ఉంది. ఈ దారిలో చాలా మంది ప్రయాణికులు, టూరిస్టులు రిఫ్రెష్మెంట్ కోసం ఇక్కడ ఆగుతుంటారు. అలాగే ఇది సహజంగా పలు అద్భుతమైన నిర్మాణాలను కలిగి ఉండటంతో కళాకారుల సౌందర్య భూమి అని పిలవచ్చు. అయితే, ఇది క్రీస్తు శకం 1,510 నుండి భారత దేశ పశ్చిమ తీరాన చారిత్రక, అంతర్జాతీయ సంబంధాల పరంగా గొప్ప ప్రాముఖ్యతను కలిగింది. అప్పట్లో ఇది యూరోపియన్లకు వ్యూహాత్మక ప్రదేశంగానూ సేవలందించింది. అలాంటి చారిత్రక ప్రదేశాన్ని ఈసారి గోవాకు వెళ్లినప్పుడు చూడటం మర్చిపోవద్దు.

**తార్కర్లీ..**
తార్కర్లీ పొడవైన, సన్నని తీర ప్రాంతానికి ప్రసిద్ధి చెందింది. ఇది మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లాలోనే ఉన్న అందమైన అరేబియా సముద్రం తీర గ్రామం. ఇది తెల్లని ఇసుక తిన్నెలకు, జలక్రీడలకు, డాల్ఫిన్ల వీక్షణకు ప్రసిద్ధి చెందింది. అలాగే ఇక్కడి సింధుదుర్గ్ కోట కూడా పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. తీరానికి కొద్ది దూరంలో ఉండే ఒక ద్వీప ప్రాంతంలో 17వ శతాబ్దంలో మరాఠా పాలకులు ఆ కోటను నిర్మించారు.
అలాగే తార్కార్లీ గ్రామానికి దక్షిణాన ఉండే కర్లీ నది బ్యాక్ వాటర్స్ సైతం గొప్ప వీక్షణలను అందిస్తుంది. ఇది కూడా గోవాకు సమీపంలో ఉండటంతో తప్పక చూడొచ్చని చెప్పొచ్చు.

**అంబోలి..**
మహారాష్ట్ర, గోవా సరిహద్దుల్లో ఉండే అంబోలీ అరుదైన ప్రదేశం. ఇది చుట్టు పక్కల ప్రాంతాల్లో మంచి హాలిడే డెస్టినేషన్‌గా పేరు తెచ్చుకుంది. సుందరమైన జలపాతాలు, చూడముచ్చటైన కొండ కోనలు ఈ ప్రాంతాన్ని ప్రత్యేకంగా నిలుపుతాయి.
శీతాకాలంలో ఈ పచ్చని కొండలపై ఎగసిపడే పొగమంచును చూడొచ్చు. అలాగే ఇది సహ్యాద్రి పర్వత శ్రేణుల్లో ఉండటంతో సుసంపన్నమైన వృక్, జంతుజాలాన్ని కనుగొనొచ్చు. అయితే, ఇది పేరుమోసిన హిల్‌స్టేషన్ కాకపోయినా మంచి ప్రశాంతతనిచ్చే గొప్ప సందర్శనీయ ప్రదేశం అని కచ్చితంగా చెప్పొచ్చు. దీంతో ఈ అంబోలిని కూడా మీరు చూడటానికి సాహసం చేయొచ్చు.


**చోర్లా ఘాట్..**
చోర్లా ఘాట్ అనేది గోవా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల కూడలిలో ఉండే అద్భుతమైన ప్రకృతి సహజసిద్ధమైన ప్రదేశం. ఇది గోవాలోని పనాజీకి ఈశాన్యంలో సుమారు 50 కి.మీ దూరంలో ఉంటుంది. అలాగే కర్ణాటకలోని బెల్గాం నుండి ఇంచుమించు 55 కి.మీ దూరంలో ఉంటుంది. ఇది కూడా సహ్యాద్రి పర్వత శ్రేణుల్లో ఉండటంతో ప్రకృతి సోయగాలను ఆస్వాదించేవారికి అద్భుతంగా ఉంటుంది. అలాగే ఈ చోర్లా ఘాట్ ప్రాంతం బైక్ రైడర్లకు స్వర్గధామం లాంటి ప్రదేశం. ఇక్కడి ఘాట్ రోడ్లలో బైక్ నడపడం అంటే స్వర్గంలో విహరించడం అని చెప్పొచ్చు. దీంతో గోవాకు వెళ్లినవారు దీన్ని కూడా చూసిరావచ్చు.

**దండేలి..**
దండేలి..ఉత్తర కర్ణాటకలోని దండేలి అనే ప్రాంతం గొప్ప ప్రకృతి



అందాలను కలిగి ఉంది. మరోవైపు ఇది దక్షిణాదిలో సాహస ప్రియులకు అత్యంత ఇష్టమైన గమ్యస్థానం. ఎందుకంటే ఇక్కడ ఉండే కాళీ నదిలో రివర్ రాఫ్టింగ్ అనేది తప్పక ఆస్వాదించాల్సిన కార్యక్రమం. దీంతో ఈ దండేలి పర్యటన అనేది ప్రతి ఒక్కరికీ తప్పక నచ్చుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. మొత్తం దట్టమైన అడవుల్లో ఉండే ఈ ప్రాంతంలో రాఫ్టింగ్‌తో పాటు జంగిల్ సఫారీ, కయాకింగ్, బర్డ్ వాచింగ్, నేచర్ వాకింగ్ వంటి కూడా ఆస్వాదించొచ్చు. దీంతో దండేలీని కూడా మీ గోవా పర్యటనలో కవర్ చేసేలా ప్లాన్ చేసుకోవచ్చు.

## 3 వేలకే పండరీపురం, షిరిడీ ట్రిప్.. తెలంగాణ టూరిజం ప్రత్యేక ప్యాకేజీ



మన దేశంలో విష్ణుమూర్తి ఆలయాలు ఎన్నో వెలిశాయి. అలాంటి వాటిలో ప్రధానమైనది మహారాష్ట్రలోని పండరీపుర్ దేవాలయం. స్థానికంగా అక్కడి ప్రజలు పాండురంగ స్వామిని విఠలుడు అని పిలుస్తారు. శ్రీ మహా విష్ణువు తన భక్తుడైన పుండరీకుడికి మోక్షసిద్ధిని ప్రసాదించడానికి గాను ఇక్కడ ఈ పండరీపుర క్షేత్రంలో పాండురంగడుగా అవతరించాడని భక్తుల నమ్మకం. అయితే అధ్యాత్మిక పర్యటనలో భాగంగా పండరీపుర్, షిరిడీ వెళ్లే పర్యాటకుల కోసం తెలంగాణ టూరిజం సరికొత్త ప్యాకేజీని అందుబాటులోకి తీసుకువచ్చింది. 'షిర్డీ పండరీపుర్ టూర్'పేరుతో టూర్ ప్యాకేజీ అందిస్తోండగా.. బస్సు మార్గంలోఈ టూర్‌ను ఆపరేట్ చేస్తున్నారు.'షిర్డీ పండరీపుర్ టూర్' పేరుతో తెలంగాణ టూరిజం ఈ టూర్ ప్యాకేజీని అందిస్తోండగా.. ప్రతి శనివారం ఈ ప్యాకేజీ అందుబాటులో ఉంటుంది. ఈ టూర్ ప్యాకేజీలో పండరీపుర్, షిరిడీ శని శింగణాపూర్ లాంటి అధ్యాత్మిక ప్రాంతాలు సందర్శించవచ్చు. హైదరాబాద్ నుంచి టూర్ ప్రారంభం అవుతుండగా.. ఇది 3 రాత్రులు, 4 రోజులు కొనసాగుతుంది.

**'షిర్డీ పండరీపుర్ టూర్' ప్రయాణం ఇలా..**

**1:** మొదటి రోజు మధ్యాహ్నం హైదరాబాద్‌లో టూర్ ప్రారంభం అవుతుంది. దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా టెంపుల్ నుండి మధ్యాహ్నం 03:00 గంటలకు బస్సు బయలుదేరుతుంది. బషీర్‌బాగ్‌లో సాయంత్రం 04:00 గంటలకు.. యాత్రి నివాస్, సర్దార్ పటేల్ రోడ్, ప్యారడైజ్ సర్కిల్ నుంచి సాయంత్రం 05:00కు, పర్యాటక్ భవన్, బేగంపేట్ నుంచి సాయంత్రం 05:15 గంటలకు, కేపీహెచ్‌బీ సిల్క్స్ నుంచి సాయంత్రం 06:15 గంటలకు, చందానగర్ నుంచి సాయంత్రం 06:30 గంటలకు బయలుదేరుతుంది. ఓవర్ నైట్ జర్నీ ఉంటుంది.

**2:** రెండో రోజు ఉదయం శని శింగణాపూర్ చేరుకుని.. శని దేవుడిని దర్శనం చేసుకుంటారు. అనంతరం.. షిరిడీకి బయలుదేరుతారు. ఉదయం 11 గంటలకు షిరిడీ చేరుకున్న తర్వాత హోటల్‌లో చెక్ ఇన్ అవ్వడం.. అనంతరం షిరిడీ ఆలయం దర్శనం (పర్యాటకుల స్వంత ఖర్చుతో) ఉంటుంది. భోజనం తర్వాత రాత్రి షిరిడీలోనే బస ఉంటుంది.

**3:** మూడో రోజు ఉదయం తెల్లవారుజామున 5 గంటలకు షిరిడీ నుంచి పండరీపుర్‌కు బయలుదేరుతారు.
పండరీపుర్ చేరుకున్న అనంతరం చంద్రభాగా నదిగా పిలవబడుతున్న భీమా నదిలో స్నానాలు ఆచరించిన తర్వాత పర్యటకులు నదికీ సమీపంలో ఉన్న పుండరీకుని మందిరానికి చేరుకుంటారు. పాండురంగడి దర్శనం అనంతరం.. తుల్జాపూర్ మీదుగా హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణం అవుతారు.

**4:** తెల్లవారుజామున ఉదయం 06.00 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు. దీంతో టూర్ ముగుస్తుంది.
హైదరాబాద్ టూ 'షిర్డీ పండరీపుర్ టూర్' ప్యాకేజీ ధర
నాన్-బస్ ప్యాకేజీలో పెద్దలకు రూ.3100, పిల్లలు (5 నుంచి 12సంవత్సరాలు) రూ.2530 చెల్లించాల్సి ఉంటుంది. ఇక టూర్ ప్యాకేజీలో బస్సు టికెట్లు, హోటల్‌లో వసతి, బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ కవర్ అవుతాయి.

## వర్షాకాలంలో విహారయాత్ర.. జంటల కోసం ఇవిగో కొన్ని రొమాంటిక్ ప్రదేశాలు



భారతదేశంలో వర్షాకాలానికి ఉండే సోయగం వర్ణనాతీతం. మంత్రముగ్ధులను చేసే ప్రకృతి సౌందర్యాలు ఎన్నో ఉంటాయి. మీరు మీ భాగస్వామితో కలిసి ఈ మాన్ సూన్ లో రొమాంటిక్ విహారయాత్ర చేసేందుకు ఇక్కడ కొన్ని అద్భుతమైన పర్యాటక ప్రదేశాల గురించి తెలుసుకోండి.

**మున్నార్, కేరళ:** మున్నార్‌లోని పచ్చని తేయాకు తోటలు, పొగమంచుతో కప్పబడిన కొండల మధ్య రుతుపవనాల మాయాజాలాన్ని కళ్లారా వీక్షించండి. మీరు, మీ భాగస్వామి జంటగా పచ్చని లోయల గుండా చేయి చేయి కలిపి నడవండి, వేడి టీ కప్పులను ఆస్వాదించండి.

**ఉదయపూర్, రాజస్థాన్:** పిచోలా సరస్సులోని నిర్మలమైన నీటిపై, చిటపట చినుకులు నాట్యం చేస్తున్నటువంటి అద్భుతాన్ని చూడండి. సరస్సుల నగరంలో రుతుపవన శోభను ఆలింగనం చేసుకోండి. రొమాంటిక్ బోట్ రైడ్ చేయండి, రాజసం నిండిన ప్యాలెస్‌లను అన్వేషించండి.

**కూర్గ్, కర్ణాటక:** "స్కాట్లాండ్ ఆఫ్ ఇండియా"గా పిలువబడే కూర్గ్ వర్షాకాలంలో సుందరమైన స్వర్గధామంగా మారుతుంది. కాఫీ తోటల గుండా షికారు చేయండి, కురుస్తున్న జలపాతాల క్రింద తడిసి ముద్దవ్వండి, మనోహరమైన హోమ్‌స్టేలలో హాయిగా గడపండి, ఈ పచ్చని స్వర్గధామంలోని శృంగారంలో మునిగిపోండి.

**లోనావాలా, మహారాష్ట్ర:** లోనావాలాలో ఒకవైపు ఎత్తైన పొగమంచు పర్వతాలు, మరోవైపు ఉత్కంఠభరితమైన లోయలు, ఈ రెండింటిని ఒక్కచోట చూస్తూ మైమరిచిపోండి. సుందరమైన ప్రకృతి దృశ్యాల మధ్య నడకలను ఆస్వాదించండి, ఐకానిక్ జలపాతాలను సందర్శించండి , రుచికరమైన స్థానిక వంటకాలను ఆస్వాదించండి.(%ఖఅంజూశ్రీఖంష్ట)

**షిల్లాంగ్, మేఘాలయ:** "స్కాట్లాండ్ ఆఫ్ ది ఈస్ట్" అని ముద్దుగా పిలుచుకునే షిల్లాంగ్‌లో వర్షంతో తడిసిన కొండల చాటున ప్రేమను ఒడిసిపట్టుకోండి. మనోహరమైన వీధులను అన్వేషించండి, మంత్రముగ్ధులను చేసే జలపాతాలను సందర్శించండి.

**పహల్గామ్, జమ్మూ- కాశ్మీర్:** హిమాలయ పర్వతాల మధ్య ఉన్న పహల్గాంలోని సహజమైన లోయలలో మాన్ సూన్ రొమాన్స్‌ను అనుభవించండి. సుందరమైన ప్రకృతి దృశ్యాల గుండా గుర్రపు స్వారీని ఆస్వాదించండి.

**మహాబలేశ్వర్, మహారాష్ట్ర:** ఈ మాన్‌సూన్‌లో మీరు, మీ భాగస్వామి జంటగా మనోహరమైన హిల్ స్టేషన్ అయిన మహాబలేశ్వర్ పర్యటించండి. రొమాంటిక్ వాతావరణంలో విహారయాత్రను ఆస్వాదించండి. వెన్నా సరస్సు, వాటర్ ఫాల్స్, విల్సన్ పాయింట్, ప్రతాప్‌ఘర్ కోట, ఖండాలా ప్రాంతాల సోయగాలను చూసిరండి.

## వర్షాకాలం రాకముందే ఈ ఆఫ్‌బీట్ ప్రదేశాలను చుట్టేసిరండి..!

కొంత మంది పర్యాటకులు కొద్దిపాటి వర్షపాతం కనిపించినా తమ ప్రయాణ ఏర్పాట్లను పూర్తిగా రద్దు చేసుకుంటారు. అది వినడానికి ఆశ్చర్యంగా అనిపించినా నిజమనే చెప్పాలి. వర్షాకాల ప్రయాణం చాలా అద్భుతంగా ఉంటుందని తెలిసినా కొందరు బయటకు వెళ్లలేరు.
అయితే, అలాంటి ప్రయాణికులు వర్షాకాలం ప్రారంభమవ్వడానికి ముందే పశ్చిమ కనుమల్లోని ఈ ఆఫ్‌బీట్ ప్రదేశాలను సందర్శించి రండి. ఎందుకంటే వర్షాకాలంలో ఆ ప్రదేశాలు ఎక్కువకాలం అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉండటంతో అంతకన్నా ముందే ఓ ట్రిప్ ప్లాన్ చేయడం మంచిది. మరోవైపు ప్రస్తుత సమయంలో ప్రకృతి కూడా కొత్త అందాలతో నిండి ఉంటుంది కాబట్టి ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవచ్చు.

**అగుంబే, కర్ణాటక..**
కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలో ఉండే అగుంబే అనే పర్యాటక ప్రదేశాన్ని దక్షిణ భారతదేశంలోని చిరపుంజీ అని పిలుస్తారు. ప్రస్తుతానికి రుతుపవనాలు చాలా దూరంగా ఉండటంతో వర్షం గురించి ఆలోచించే ప్రయాణికులు భయపడాల్సిన అవసరం లేదు. ఎంచక్కా ఫ్యామిలీతో విహరించి అక్కడి అరణ్య ప్రాంతాన్ని, చుట్టుపక్కల గ్రామాలను సందర్శించవచ్చు. ఈ ప్రదేశం గొప్ప ప్రకృతి అందాలు, సాంస్కృతిక అనుభవాలను కలిగి ఉంది. దీంతో వేసవిలో అక్కడ విహరించడానికి అద్భుతంగా ఉంటుంది.

**వట్టకనల్, తమిళనాడు..**
తమిళనాడులోని అద్భుతమైన పర్యాటక ప్రదేశాల్లో కొడైకెనాల్ ఒకటి. దానికి సమీపంలోనే ఉంటుంది ఈ వట్టకనల్ అనే మరో అందమైన ప్రదేశం. అక్కడి పరిసరాలన్నీ చాలా ఆహ్లాదకరంగా, అద్భుతంగా, అందంగా ఉండటంతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంలా అనిపిస్తుంది. చుట్టూ కొండలు, లోయలు, పచ్చిక బయళ్లు పర్యాటకుల మనసును హత్తుకునేలా ఉంటాయి.
అక్కడ అద్భుతమైన హోమ్‌స్టేల సౌకర్యం కూడా అందుబాటులో ఉండటంతో ఎలాంటి బెరుకు లేకుండా హాలిడేని ప్లాన్ చేయొచ్చు.

**పొన్ముడి, కేరళ..**
కేరళలోని తిరువనంతపురం సమీపంలో ఉండే అందమైన హిల్‌స్టేషన్ పొన్ముడి. అక్కడ పొగమంచుతో కనిపించే అందమైన కొండలు, ఆశ్చర్యం కలిగించే ప్రకృతి దృశ్యాలు పర్యాటకులకు కనువిందు చేస్తాయి. అలాగే అన్యదేశ సీతాకోకచిలుకలతో సహా పెద్ద మొత్తంలో అరుదైన వృక్ష, జంతుజాలం కూడా అలరిస్తాయి. ఏడాది పొడవునా అక్కడి ఉష్ణోగ్రతలు కూడా సాధారణంగా ఉండటంతో వేసవి టూరిస్ట్ స్పాట్‌గానూ పనికొస్తుంది. అలాగే కల్లార్ నది అందాలు, మీన్‌ముట్టి జలపాతం




సవ్వడులు గొప్ప ఆహ్లాదాన్ని పంచుతాయి.

**పొల్లాచ్చి, తమిళనాడు..**
తమిళనాడులోని కోయంబత్తూర్‌కు సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉండే పొల్లాచ్చి సైతం మంచి ఆఫ్‌బీట్ డెస్టినేషన్. ఇది అన్నామలై పర్వత కొండల్లో ఉండే సుందరమైన ప్రదేశం. ముఖ్యంగా అక్కడ తేయాకు తోటలతో పాటు చెరుకు, ఇతర పంటలకు ప్రసిద్ధి చెందింది. సహజంగానే ఇది వ్యవసాయ ఆధారిత ప్రదేశం కావడంతో చూడచక్కని ప్రదేశాలు ఆకట్టుకుంటాయి. కొడైకెనాల్‌ను సందర్శించే వారు తప్పక ఈ పొల్లాచ్చిని కూడా సందర్శిస్తారు. దీంతో మీరూ ఈ రెండు ప్రదేశాలను ఒకే టూర్‌లో కవర్ చేసే వీలుంటుంది.

**చోర్లా ఘాట్స్, గోవా..**
కర్ణాటక, మహారాష్ట్ర, గోవా మూడు రాష్ట్రాలు కలగలిసే అరుదైన ప్రదేశం ఈ చోర్లా ఘాట్స్. ఇది గోవా రాజధాని పనాజీకి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రకృతి ఒడిలో అద్భుతమైన దృశ్యాలను కలిగి ఉంటుంది. సాధారణంగా గోవాకు వెళ్లేవారంతా బీచ్‌లు, అక్కడి చారిత్రక కట్టడాలనే చూసొస్తారు. ఈ చోర్లాఘాట్స్‌ను పెద్దగా పట్టించుకోరు. సహ్యాద్రి పర్వత శ్రేణుల్లో ఉండే ఈ అందమైన ప్రదేశానికి కార్ లేదా బైక్‌పై వెళ్లాలి. విశాలమైన పొలాలు, అందమైన సరస్సులు, పురాతన వంతెనల గుండా సాగే ఆ ప్రయాణం గోవా ట్రిప్‌ను మరో లెవెల్‌కు తీసుకెళుతుంది.







# నేపాల్ సందర్శన ఓ అందమైన అనుభూతి!

భారతీయులు నేపాల్ వెళ్లాలంటే వీసా అక్కర్లేదు. కేవలం పాస్ పోర్టు ఉంటే చాలు. హైదరాబాద్ నుంచి నేపాల్ రాజధాని కాట్మండుకు విమానంలో వెళ్లాలంటే టికెట్ ధరలు రూ.10,000 నుంచి ఉన్నాయి. మూడు నెలల ముందు అయితే రూ.6,000 లభించే అవకాశం ఉంటుంది. బెంగళూరు, చెన్నై నగరాల నుంచి కూడా ఇంచుమించు ఇవే ధరలు ఉన్నాయి. నేపాల్ పొరుగునే ఉన్న దేశం కనుక రోడ్డు, రైలు మార్గం ద్వారానూ నేపాల్ సరిహద్దుకు చేరుకుని పర్యటన ప్రారంభించవచ్చు. ఢిల్లీ నుంచి ఉత్తరప్రదేశ్ లోని గోరఖ్ పూర్ వరకు రైళ్లు అందుబాటులో ఉన్నాయి. రైలు చార్జీ స్లీపర్ లో వెళ్లేందుకు సుమారు 500 రూపాయలుగా ఉంది. (ఈ ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయని గమనించగలరు.) గోరఖ్ పూర్ లో దిగి కారు లేదా జీప్ లేదా బస్సులో నేపాల్ సరిహద్దు ప్రాంతమైన సునౌలి వరకు వెళ్లాలి. ఇందుకు సుమారు 3 గంటల సమయం పడుతుంది.

సరిహద్దు దాటి నేపాల్ లోకి ప్రవేశించిన తర్వాత తిరిగి జీపు మాట్లాడుకుని కాట్మండు చేరుకోవచ్చు.

బస్సులు కూడా అందుబాటులో ఉంటాయి. బస్సులో ప్రయాణానికి 9 నుంచి 12 గంటల సమయం పడుతుంది. చార్జీ 150 రూపాయల నుంచి 250 రూపాయల వరకు ఉంటుంది. వారణాసి నుంచి కూడా వెళ్లవచ్చు. రైల్లో వారణాసి చేరుకుంటే... అక్కడి నుంచి తిరిగి సునౌలికి చేరుకోవాలి. అక్కడి నుంచి నేపాల్ లోకి ప్రవేశించి కాట్మండుకు వెళ్లవచ్చు.

## ధరలు తక్కువే

నేపాలీ రూపీ విలువ భారతీయ కరెన్సీతో పోలిస్తే 62 పైసలతో సమానం. ఒక రోజు విడిదికి 400 రూపాయల స్థాయి నుంచి హోటల్స్ ఉన్నాయి. మంచి హోటల్లో బస చేయాలంటే 800 రూపాయల వ్యయం చేయాల్సి ఉంటుంది. నేపాల్లో ఖాట్మండు మినహా మిగిలిన ప్రాంతాల్లో 500 రూపాయల నోట్లు మార్పిడి చాలా కష్టం. పర్యటనకు ఖర్చయ్యే మొత్తాన్ని నేపాలీ రూపాయల్లోకి మార్చుకోవాలి. అందులోనూ 10, 20, 50 రూపాయల నోట్ల రూపంలోనే దగ్గర ఉంచుకోవడం నయం. బస్సుల్లో నిలబడేందుకు కూడా చోటు ఉండదు కనుక ట్యాక్సీలను మాట్లాడుకోక తప్పదు. ట్యాక్సీల్లో ప్రారంభ చార్జీ 200 నేపాలీ రూపాయలు ఉంటుంది. ఆ తర్వాత ప్రతి కిలోమీటర్ కు 45 రూపాయలు వసూలు చేస్తారు. ఒక రోజు పర్యటనకు గాను సుమారు 2 వేల నుంచి రెండున్నర వేల రూపాయల ఖర్చు అవుతుందని ఒక అంచనా. భోజనం ధర సుమారు 150 రూపాయలు. వాటర్ బాటిల్ 30 రూపాయలు.

## టూర్ ప్యాకేజీలు

థామస్ కుక్ నాలుగు రోజుల కాట్మండు పర్యటన ప్యాకేజీని 15 వేల రూపాయలకు అందిస్తోంది. రానుపోను, విమానయానం, అల్పాహారం, హోటల్లో బస, సైట్ సీయింగ్ సదుపాయాలు కల్పిస్తారు. యాత్రా సంస్థ డార్జిలింగ్ నేపాల్ పేరుతో ఏడు రోజుల టూర్ ప్యాక్ ను 37 వేల రూపాయలకు అందిస్తోంది. రానుపోను విమానం లేదా రైలు ప్రయాణ చార్జీలను పర్యాటకులు స్వయంగా భరించాల్సి ఉంటుంది. విమానాశ్రయం నుంచి తీసుకెళ్లి హోటల్లో బస, సందర్శక క్షేత్రాలను చూపించడం, బ్రేక్ ఫాస్ట్, డిన్నర్ వసతులకే ప్యాకేజీ పరిమితం. కాట్మండులో మూడు రాత్రులు, ఫొఖారాలో రెండు, చిత్వాన్ లో ఒక రాత్రి విడిది ఉంటుంది.

## నేపాల్లో చూడాల్సినవి...

పరమశివుడు స్వయంభువుగా కొలువైన ఉన్నదే పశుపతినాథ్ దేవాలయం. కాట్మాండులో బాగ్మతీ నదీ తీరంలో ఉన్న ఈ ఆలయంలోకి హిందువులకు మాత్రమే ప్రవేశం. సీతాదేవి జన్మస్థానంగా చెప్పబడే జానక్ పూర్ సందర్శన కూడా పర్యటనలో భాగం చేసుకోవాలి. దీనికి మిథిలానగరమనే పేరు కూడా ఉంది.

జనకమహారాజుకు సీతాదేవి భూమిలో ఓ పెట్టెలో లభించినది ఇక్కడేనన్నది ఓ నమ్మకం. గౌతమ బుద్ధుడు, వర్ధమాన మహావీరుడు (జైన మతస్థుల చివరి తీర్థంకరుడు), కూడా జానక్ పూర్ లో నివసించినట్టు చరిత్ర. ఇక్కడి రాజప్రాసాదంలో జానకీదేవి మందిరాన్ని కూడా చూడవచ్చు.


ఫెవా తాల్ సరస్సు పక్కనే ఉన్న ఫొఖారా పట్టణం ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ఒకటి. నాటు పడవలో విహరిస్తూ అన్నపూర్ణ పర్వత శిఖరాల అందాలను చూడడం వాహ్వా అనిపిస్తుంది. కాట్మాండ్ కు సమీపంలోని నాగర్ కోట్ కూడా ప్రముఖ పర్యాటక ప్రాంతం. వేడిగా, తియ్యగా, మసాలాతో కూడిన చియా పానీయాన్ని ఒక్కసారైనా రుచిచూడాల్సిందే. ఇది నేపాల్ జాతీయ పానీయం.

ఎవరెస్ట్ (8,848 మీటర్లు), కాంచన్ జంగ (8,586 మీటర్లు), లోట్సే (8,516 మీటర్లు), మకాలు (8,485 మీటర్లు), చోఓయు(8,201 మీటర్లు), దౌలగిరి (8,167 మీటర్లు), మనస్లు (8,163), అన్నపూర్ణ (8,109 మీటర్లు) వంటి అత్యంత ఎత్తయిన పర్వత శిఖరాలు ఇక్కడ ఉన్నాయి. వీటిని చూసి వచ్చేందుకు అనువుగా రవాణా వసతులు కూడా ఉన్నాయి.

10 రోజుల అన్నపూర్ణ శాంక్చురీ ట్రెక్ ఇక్కడ పాప్యులర్. సెప్టెంబర్, నవంబర్ మాసాల్లో, మార్చి, ఏప్రిల్ మాసాల్లో ఇక్కడ ట్రెకింగ్ కు అనుకూలం. ట్రెక్కింగ్ అంటే దూరంగా జరిగే వారు కూడా ఒకసారి నాగర్ కోట్ ను సందర్శిస్తే పర్వతారోహణ చేయాలని ఉబలాటపడతారు. అలాగే, నేపాలీ రాజ కుటుంబం లోగడ నివసించిన దర్బార్ స్క్వేర్ ప్రస్తుతం సందర్శకులకు అందుబాటులో ఉంది. 2008 వరకు నేపాల్ రాచరిక పాలనలో ఉంది. నారాయణ్ హితి ప్యాలస్ దీనికి కేంద్రంగా ఉండేది. ప్రస్తుతం ఇది మ్యూజియంగా సందర్శకులకు కనువిందు చేస్తోంది. తెల్లటి వర్ణంలో ఉండే బౌద్ధనాథ్ స్థూపం యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాకెక్కింది. దీనితోపాటు స్వయంభునాథ్ స్తూపం బౌద్ధులకు సంబంధించి ప్రముఖ ప్రదేశంగా ఉంది. స్వయంబునాథ్ స్థూపాన్ని 20 కిలోల బంగారం తొడుగుతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. కాట్మండుకు పది కిలోమీటర్ల దూరంలో భక్తపూర్ ఉంది. 1702 కాలం నాటి పొడవైన న్యాటపోల ఆలయాన్ని ఇక్కడ చూడవచ్చు. దర్బార్ స్క్వేర్, రాయల్ ప్యాలస్, ఆర్ట్ గ్యాలరీ తదితర విశేషాలు కూడా ఉన్నాయి. ఇక అధిక సంఖ్యలో ఆలయాలతో కూడిన పఠాన్ ప్రాంతం కూడా సందర్శనీయ స్థలాల్లో ఒకటి. 1,700 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉన్న లాంగ్ టాంగ్ నేషనల్ పార్క్ పర్యాటకులు చూడతగినది. ఎత్తయిన పర్వత ప్రాంతంలో మంచు, జలపాతాలు, వృక్షాలతో చూడచక్కగా ఉంటుంది. మొత్తానికి నేపాల్ సందర్శన ఓ అందమైన అనుభూతిగా మిగులుతుంది.

**ప్రపంచంలో ఎత్తయిన (8వేల మీటర్లు దాటిన) పది పర్వత శిఖరాల్లో ఎనిమిది నేపాల్ భూభాగంలోనే ఉన్నాయి. దీంతో పర్వతారోహకులకు ప్రియమైన దేశంగా నేపాల్ మారిపోయింది. యావత్ దేశం పర్వత ప్రాంతం కావడంతో పర్యాటకులు భారీగానే నేపాల్ సందర్శనకు వెళుతుంటారు. పర్యాటకుల ద్వారా వచ్చే ఆదాయమే ఈ దేశానికి కీలకం. హిందూ, బౌద్ధ వారసత్వ విశేషాలతో భారత్, చైనా మధ్యలో ఉన్న ఈ చిన్ని దేశాన్ని సందర్శించాలంటే...**










# పర్యాటకులకు సియాచిన్ గ్లేసియర్ స్వాగతం

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ప్రదేశంలో ఉన్న యుద్ధ క్షేత్రం సియాచిన్ గ్లేసియర్. లడఖ్ లో సుందరమైన ప్రదేశమైన సియాచిన్ క్షేత్రంకు పర్యాటకులను అనుమతించనున్నారు.

సియాచిన్ బేస్ క్యాంప్ నుంచి కుమార్ పోస్ట్ వరకు ఉన్న ప్రాంతాన్ని పర్యాటకుల సందర్శన కోసం తెరువనున్నట్లు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. లడఖ్ పర్యాటక రంగం అభివృద్ధికి ఎక్కువ అవకాశముంది. లడఖ్ కు వివిధ ప్రాంతాలతో ఉన్న కనెక్టివిటీ వల్ల పెద్ద సంఖ్యలో పర్యాటకులు లడఖ్ కు వచ్చే అవకాశాలున్నాయని రాజ్ నాథ్ ట్వీట్ చేశారు.

చైనా, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే) మధ్య ఉండే ఓ చిన్న ప్రదేశం సియాచిన్ గ్లేసియర్.

రెండు వివాదాస్పద దేశాలతో సరిహద్దులు పంచుకుంటున్న ప్రాంతం కావడంతో ఇక్కడికి సాధారణ ప్రజలు వెళ్లే అనుమతి లేదు. ఇప్పటిరకు సైన్యానికి కావాల్సిన సామాగ్రిని చేరవేసేందుకు ఎంపిక చేయబడ్డ కొందరు కూలీలు, కొంతమంది జర్నలిస్టులకు మాత్రమే అవకాశం ఉండేది. తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయంతో సాధారణ పౌరులు కూడా సియాచిన్ ను సందర్శించడానికి అవకాశం ఏర్పడింది.



# సాయిబాబా యోగశక్తి మహిమ



భక్తులను సంరక్షించ డంలో శ్రీ సాయిది ఒక విభిన్న మైన పద్ధతి. భక్తులు తన వద్ద కు రోగాలతో బాధపడుతూ వచ్చి తగ్గించమని ప్రార్థించి నప్పుడు విభిన్నమైన పద్ధతు లలో సాయి వారికి చికిత్స చేసేవారు. కొంతమందికి ఊ దీ, తీర్థ ప్రసాదాలను ఇవ్వ డం, మరికొంత మందికి తలపై చేయి పెట్టి లేదా రోగగ్ర స్తమైన శరీరపు భాగాన్ని తాక డం ద్వారా ఇంకొంతమందికి కలలో కనిపించి తీసుకోవల్సి న మందు తెలుపడం, కొందరి కి అపథ్యమైన ఆహారం స్వీకరించమనడం, ఇలా వివిధ రకాలుగా చికిత్స చే సి ఎన్నో ప్రాణాంతకమైన వ్యాధుల నుండి తమ భక్తులను శ్రీ సాయి రక్షించా రు. ప్రమాదకరమైన క్షయ రోగంతో బాధపడుతున్న భక్త భీమాజీ కి సాయి కలలో అతను బాధలు పడే టట్లు చేసి అతని రోగాన్ని తగ్గించారు. కలలో నరక యాతన అనుభవించిన తర్వాత జాగృత్ వ్యవస్థ లోనికి వచ్చాక అతని క్షయ రోగం మాయమైపో యింది. మరొక సందర్భంలో శిరిడీలో నివశిస్తుండ గా కాకా దీక్షిత్‌కు తీవ్రంగా జ్వరం వచ్చింది. లేవ లేకున్నాననీ, తనకు మందు ఇప్పించమని అతను శ్యామా ద్వారా శ్రీ సాయికి కబురు చేసాడు. సాయి కోపంతో "ప్రతీవారు కోరికలతో నా దగ్గరకు వచ్చే వారే! నేనేమీ వైద్యుడను కాను. అతనిని ఇంటికి వెళ్ళి పోమని చెప్పు" అని అన్నారు. "సాయీ కాకా మిమ్మ ల్నే నమ్ముకున్నాడు. ఇంత తీవ్రమైన జ్వరంతో అత నింటికి ఎలా వెళ్ళగలడు? దయచేసి అతని బాధను తగ్గించండి!" అని శ్యామా సాయిని వేడుకున్నాడు. అయినా సాయి మనసు మారలేదు. బొంబాయికి తిరిగెళ్లడానికి తనవద్ద శెలవు తీసుకోడానికి వచ్చిన దీక్షిత్‌తో సాయి "తక్షణమే ఇంటికి పో! ఎలా వచ్చిన జ్వరం అలానే పోతుంది. సీమ బాదం పప్పు, పిస్తా కలిపిన పాయసం శుభ్రంగా తిని తిరుగు. పడుకోకు" అని అన్నారు. శ్యామాను తోడు గా దీక్షిత్‌తో పంపించారు సాయి. బొంబాయి చేరేసరికి దీక్షిత్ వళ్ళు తీవ్రమైన జ్వరం తో కాలిపోతోంది. కుటుంబ సభ్యులందరూ ఆందోళన పడ్డారు. డాక్టర్లు మందులు ఇవ్వజూసారు కాని వాటిని దీక్షి త్ సున్నితంగా తిరస్కరించా డు. ఈ భౌతిక ప్రపంచంలోని డాక్టర్ల కంటే ఈ సృష్టి, స్థితి లయకారుడైన సాయిపైనే దీక్షి త్‌కు గురి. ఏ మందులు వేసు కోకుండా, సాయి చెప్పిన అప థ్యమైన ఆహారం తింటూ దీక్షి త్ హాయిగా వున్నాడు. జ్వరం దానంతట అదేపో యింది. శారీ రక రోగమే కాక అజ్ఞానమమే మానసిక రోగం కూడా తొలగాలి అందుకే బాధలను ఓర్చు కోవాలని (సబూరి) ఈ లీల ద్వారా మనకు తెలియ జేసారు. ఎటువంటి వ్యాధులు సంభవించినా సాయి సన్నిధిని శరణు వేడితే ఆ సద్గురువు అనుగ్రచహం వలన వాటంతట అవే మటుమాయమౌతాయి. మరొక సందర్భంలో సాయి భక్తుడైన రఘువీర పురందరే శిరిడీ యాత్రకు బయలుదేరినప్పుడు అ తని కుమారుడికి తీవ్రంగా జ్వరం వచ్చింది. అందు కనే అతని భార్య ప్రయాణం మానుకుంది. పురంద రే తల్లి ఆమెకు తోడుగా వుండిపోతానని అంది కాని ఆ అవసరం లేదని పురందరే ఆవిడను తనతో శిరిడీకి తీసుకువెళ్లాడు. అదే రోజు రాత్రి పురందరే భార్యకు శ్రీ సాయి కలలో కనిపించి, ఆమె కుమారుడి నుదిట ఊదీ పెట్టి ఆశీర్వదించి అంతర్ధానమయ్యారు. కల చెదిరి చూసేసరికి ఎవ్వరూ కనిపించలేదు. ఆ క్షణం నుండే ఆ బిడ్డకు జ్వరం తగ్గిపోయింది. ఏ మందుల అవసరం లేకుండానే క్షణాలలో తన బిడ్డ అనారోగ్యా న్ని తగ్గించిన శ్రీ సాయిబాబా భక్తవత్సలతకు, అపూ ర్వమైన యోగశక్తికి ఆ తల్లి మనస్సులోనే శత కోటి వందనాలు అర్పించింది.

# వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయం



వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి క్షేత్రం దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందింది. దీన్ని మొదట్లో లేములవాడ, లేంబాల వాటిక అనే పేర్లతోనూ పిలిచేవారని ఇక్కడున్న శాసనాల ద్వారా తెలుస్తోంది. రాజన్న అని నోరారా పిలుచుకునే ఈ రాజరాజేశ్వరస్వామి.. ఎంతో మహిమగల దేవుడని భక్తుల విశ్వాసం.క్షేత్రచరిత్ర/స్థలపురాణం: మాళవ ప్రభువ్కెన రాజరాజ నరేంద్రుడు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు పౌరాణిక ఆధారాలు చెబుతున్నాయి. వేములవాడను చాళుక్యులు రాజధానిగా చేసుకొని పాలించినట్లు చరిత్రలో ఉంది. చాళుక్య రాజులలో మొదటి రాజు వినయాదిత్య యుద్ధమల్లుడు, అతని కుమారుడు అరికేసరి, ఆ తర్వాత రెండో యుద్ధమల్లుడు వేములవాడ కేంద్రంగా రాజ్యాన్ని పాలించారు. చాళుక్య రాజుల్లో చివరివాడు.. భద్రదేవుడి కుమారుడ్కెన మూడో అరికేసరి అని దేవస్థానంలో ఉన్న శిలాశాసనాల ద్వారా తెలుస్తోంది. ఆలయ ప్రత్యేకత: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ధర్మగుండంలో పుణ్యస్నానం చేసి కోడెమొక్కు చెల్లించడం ఈ ఆలయ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఆ తర్వాతే భక్తులు స్వామిని దర్శించుకొని ప్రధాన పూజలైన కల్యాణం, అభిషేకం, అన్నపూజ, కుంకుమ పూజ, ఆకుల పూజ, పల్లకిసేవల వంటి కార్యక్రమాల్లో పాల్గొంటారు. భక్తుల్లో చాలామంది స్వామివారికి తమ తలనీలాలు సమర్పించి తమ ఎత్తు బంగారాన్ని(బెల్లం) స్వామికి మొక్కుగా చెల్లించి.. ఆపై దాన్ని స్వామి ప్రసాదంగా పంపిణీ చేస్తారు. ప్రతినెలా దాదాపు 10లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకొంటారని అంచనా.

ప్రధాన వేడుకలు: ఆలయంలో ఏటా మహాశివరాత్రి సందర్భంగా మూడురోజులపాటు వ్కెభవంగా జాతర నిర్వహిస్తారు. సుమారు 5-6 లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకుంటారు. ఆపై శ్రీరామనవమి సందర్భంగా జరిగే శివ కల్యాణోత్సవాలు ఈ క్షేత్రం ప్రత్యేకతల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు. పదివేలమంది హిజ్రాలు, 25 వేల మంది శివపార్వతులు శ్రీరామనవమి రోజున శివుడిని పెళ్లాడతారు. అలాగే.. త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు, ముక్కోటి ఏకాదశి, దసరా నవరాత్రోత్సవాలూ ఇక్కడ విశేషంగా నిర్వహిస్తారు. మాస శివరాత్రి, ఏకాదశి రోజున స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. మహాశివరాత్రి రోజున స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశిపూజ, మహాలింగార్చన చేస్తారు. ఇందులో పాల్గొనే దంపతులతో పాటు కుటుంబసభ్యులను అనుమతిస్తారు. కల్యాణపూజలో పాల్గొన్న భక్తులకు 20లడ్డూలు, భోజన వసతి కల్పిస్తారు.

ఆలయాన్ని ఉదయం 4 గంటలకు తెరిచి రాత్రి 10.20 గంటలకు పవళింపుసేవ అనంతరం మూసివేస్తారు.

ధర్మదర్శనం ఉచితం, ప్రత్యేక దర్శనం రూ. 20, ప్రత్యేక ప్రవేశదర్శనం రూ. 100

సాధారణ దర్శనం: ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, రాత్రి 7.30 నుంచి 8.30 వరకు

ప్రత్యేక దర్శనం: ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7.30 వరకు. ఒక టికెట్‌పై నలుగురిని మాత్రమే అనుమతిస్తారు.

ప్రత్యేక దర్శనం టికెట్లకు పరిమితి లేదు.

దర్శ సమయాల్లో ఎలాంటి విరామం లేదు.

ప్రత్యేక దర్శనం టికెట్ల వివరాలు: ప్రత్యేక దర్శనం రూ. 20, త్వరిత దర్శనం రూ. 100

ఆలయప్రాంగణంలోని ఉప ఆలయాలు

, అనంతపద్మనాభస్వామి ఆలయం, బాలా త్రిపురసుందరీదేవి ఆలయం, మహిషాసురమర్ధిని ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం.

ఉపాలయాల్లో ప్రత్యేక పూజలు లేవు. అన్ని చోట్లా ఉచిత దర్శనమే.

ఆర్జిత సేవలు.. ప్రధానపూజలు

ఆలయంలో.. తెల్లవారుజామున 4.35 గంటల నుంచి 5 గంటల వరకూ ఉచిత సర్వదర్శనం.

ధర్మదర్శనం, అభిషేకం ఉదయం 6.15 నుంచి 11.30 వరకు ఉచితంగా ఉంటుంది.

అన్నపూజ మధ్యాహ్నం 12.15 నుంచి 2 గంటల వరకు.. టికెట్ ధర రూ. 200, రూ. 600.

బిల్వార్చన, శివార్చన మధ్యాహ్నం 2.30 నుంచి 6 వరకు, టికెట్ ధర రూ.600.

ఆకుపూజ రూ. 150, మహాపూజ రూ. 100, పల్లకిసేవ రూ. 200, పెద్దసేవలు రూ. 350.

నిత్యకల్యాణం ఉదయం 10.30 నుంచి 12.30 వరకు.. టికెట్ ధర రూ. 1000.

అన్నపూజల నివేదన: ఉదయం 11.40 నుంచి మధ్యాహ్నం 12.10 వరకు.. టికెట్ ధర రూ. 200

శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం మధ్యాహ్నం 1 గంట నుంచి 3 వరకు, టికెట్ ధర రూ. 350

కుంకుమపూజ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు, టికెట్ ధర రూ. 150

మహాలింగార్చన సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8.30 వరకు... టికెట్ ధర రూ. 1000

గండదీపార్చన ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 వరకు.. టికెట్ ధర రూ. 5

కోడెమొక్కులు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 వరకు.. టికెట్ ధర సాధారణం రూ. 100, ప్రత్యేకం రూ. 200

ఆలయంలో పూజలకు ఆన్‌లైన్ సౌకర్యం లేదు.

ఆలయ ప్రాంగణంలోని ఉప ఆలయాలైన రామాలయం, అనంతపద్మనాభస్వామి ఆలయం, బాలత్రిపురసుందరీదేవి ఆలయం, మహిషాసురమర్ధిని ఆలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేకపూజలు లేవు. దేవతామూర్తుల పూజలు, టికెట్లు, పల్లకిసేవలు, పెద్దసేవలు, కల్యాణాలు

ఆలయంలో నిర్వహించే పూజలు నిర్వహించే సమయాలు

మధ్యాహ్న పూజ ప్రదోషకాల పూజ నిశికాల పూజఆలయంలో ఇతర పూజలు మాస శివరాత్రికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహాలింగార్చన ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ప్రదోశపూజ పునర్వసు నక్షత్రం రోజున మహాన్యాసపూర్వ ఏకాదశ రుద్రాభిషేకం, ఉప ఆలయాల్లో సదస్యం రేవతి నక్షత్రం సందర్భంగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ఉపాలయంలో సదస్యంప్రత్యేక రోజులు.. విశిష్ట పూజల

# హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఎన్ని ప్రయోజనాలో తెలుసా...



హిందూ మత విశ్వాసాల ప్రకారం, హనుమంతుడిని కలియుగ ప్రత్యక్ష దైవంగా పరిగణిస్తారు. ఆంజనేయుడి దర్శనంతో తమ జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోతాయని నమ్ముతారు. 2023 హిందూ పురాణాల ప్రకారం, ఆంజనేయ స్వామికి ఎంతో విశిష్టత ఉంది. చిరంజీవి అయిన మారుతీ నేటికీ భూమి తిరుగుతున్నాడని చాలా మంది నమ్మకం. ఆంజనేయుడిని ఆరాధించడం వల్ల ఇంట్లో సంతోషం, ఆనందం, సంపద, సానుకూల శక్తి పెరుగుతాయని నమ్ముతారు. ఇదిలా ఉండగా.. శ్రీరాముడికి భక్తుడైన ఆంజనేయ స్వామిని ప్రసన్నం చేసుకుంటే శ్రీరాముని ప్రత్యేక అనుగ్రహం లభిస్తుంది. అంతేకాదు హనుమాన్ చాలీసా పఠించడం వల్ల మన జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఈ నేపథ్యంలో హనుమాన్ జయంతి రోజున హనుమంతుడిని పూజించి.. హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం... హనుమంతుడు శ్రీరామునికి గొప్ప భక్తుడు. హనుమ భక్తికి మెచ్చి శ్రీరాముడు ప్రసన్నుడయ్యేవాడని పురాణాల్లో వివరించబడింది. ఎక్కడై శ్రీరామ కీర్తనలు, రామ కథలు, రాముని పాటలు వస్తాయో.. అక్కడ ఆంజనేయస్వామి ఏదో ఒక రూపంలో వస్తారని, భక్తుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తారని చాలా మంది నమ్ముతారు. అలాగే మంగళవారం నాడు రావి ఆకులపై బెల్లం నూనెతో కలిపిన మిశ్రమాన్ని తీసుకుని, ఆ ఆకులపై రాముని పేరు రాసి ఆంజనేయుడికి నైవేద్యంగా పెడితే కష్టాల నుంచి విముక్తి లభిస్తుంది.

వాస్తు ప్రకారం, ఇంట్లో హనుమాన్ ఫోటో పెట్టాలనుకుంటే.. ఈ విషయాలు గుర్తుంచుకోండి...!

దుష్ట శక్తుల ప్రభావం తొలగిపోయేందుకు..

జయ హనుమాన జ్ఞానగుణసాగర
జయ కపీశ తిహుం లోక ఉజాగర..
రామదూత అతులితబలధామ
అంజనీ పుత్ర పవనసుతనామా..

ఈ శ్లోకాన్ని హనుమాన్ జయంతి రోజున ఒక్కసారి పఠిస్తే చాలు దుష్ట శక్తుల నుంచి విముక్తి లభిస్తుందని.. అంతేకాదు కొండంత ధైర్యం వస్తుందని పండితులు చెబుతారు. ఈ శ్లోకాలన్నీ పరమ పవిత్రమైన హనుమాన్ చాలీసాలో ఉన్నాయి.

**మంగళ, శనివారాల్లో..**

ఆంజనేయ స్వామికి సింధూరం అంటే ఎంతో ఇష్టం. తనకు ఎంతో ప్రీతికరమైన మంగళవారం, శనివారాల్లో పచ్చిమిర్చి సమర్పించడం వల్ల శు భప్రదంగా పరిగణించబడుతుంది. అంతేకాకుండా, హనుమంతునికి శనగలను సమర్పించడం ద్వారా అన్ని రకాల ప్రతికూల శక్తుల నుంచి విముక్తి లభిస్తుంది. హనుమాన్ చాలీసాను ప్రతిరోజూ పఠించడం వల్ల వ్యక్తి జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోతాయని, వారి జీవితంలో ఎలాంటి సమస్యా ఉండదని చాలా మంది నమ్ముతారు.

హనుమాన్ చాలీసా పఠించే వ్యక్తికి బలం, తెలివి, మేధస్సు పెరుగుతుంది.. అదే విధంగా అన్ని రకాల దుఃఖాలన్నీ దూరమవుతాయి. హనుమంతుడిని సానుకూలతకు చిహ్నంగా పరిగణిస్తారు. వాయుపుత్రుడైన హనుమంతుడిని భక్తి శ్రద్ధలతో పూజించడం వల్ల అన్ని రకాల వ్యాధుల నుంచి విముక్తి లభిస్తుందని, ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారని, ఆంజనేయుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని చాలా మంది నమ్ముతారు.

# గరుడ పురాణంలో దానధర్మాల విశేషాలు..



హిందూ మతంతో పాటు ఏ మతంలో అయినా దాన ధర్మాలు చేయడం చేయడం అనేది ఒక పుణ్య కార్యంగా పరిగణించబడుతుంది. ఎవరైతే తమ సామర్థ్యం మేరకు నిరుపేదలకు, నిస్సహాయులకు దానధర్మాలు చేస్తారో.. వారికి మరణానంతరం కూడా ఎంతో పుణ్య ఫలం లభిస్తుందని గరుడ పురాణంలో వివరించబడింది. ఈ సందర్భంగా గరుడ పురాణం ప్రకారం, దానధర్మాల ప్రాముఖ్యత ఏమిటి, గరుడ పురాణం ప్రకారం ఎవరికి దానం చేయాలి.. దాన ధర్మాలు చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలగనున్నాయనే ఆసక్తికరమైన విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం...

దానధర్మాలు చేయడం వల్ల పుణ్యఫలాలు పెరుగుతాయని, ఈ జన్మలోనే కాకుండా వచ్చే జన్మలోనూ మంచి ఫలాలు వస్తాయని నమ్ముతారు. గరుడ పురాణంలోని ఆచార కాండలో, నీతిసార అధ్యాయంలో, సంతోషకరమైన, సంపన్నమైన జీవితం కోసం ఏమి చేయాలనే వివరాలు ప్రస్తావించబడ్డాయి. అందులో ముఖ్యమైన విషయం దానధర్మాలు. వీటిని ఎవరైతే తమ జీవితంలో అలవర్చుకుంటారో వారికి ధనానికి అస్సలు లోటుండదని గరుడ పురాణంలో వివరించబడింది.

దానధర్మాల ప్రాముఖ్యత..

గరుడ పురాణం ప్రకారం, పేదవారు ఎప్పటికీ దాన ధర్మాలు చేయకూడు. పేదవారిగా ఉన్నప్పుడు దానం చేయడం వల్ల మరింత పేదలుగా మారొచ్చు. కాబట్టి పేరు ప్రతిష్టల కోసం దానధర్మాలు చేయడం మానుకోండి. అయితే ఎవరు దానం చేయాలంటే.. ఒక వ్యక్తి తాను సంపాదించిన సొమ్ము లేదా ఆస్తిలో పదో వంతు అంటే పది శాతం వరకు దానం చేయాలని శాస్త్రాల్లో వివరించబడింది. ఎవరికైతే అవసరం ఉంటుందో వారికే దానం చేయాలి. అప్పుడే మీరు చేసిన దానానికి తగిన ఫలితాలు లభిస్తాయి.

డబ్బులు ఎక్కువగా ఉండే వారు..

ఎవరి దగ్గర అయితే ఎక్కువ డబ్బులు ఉంటాయో వారు కచ్చితంగా పేదలకు సహాయం చేయాలి. దీని వల్ల మీకు ప్రయోజనం చేకూరుతుంది. అలాగే తల్లిదండ్రులు తమ బిడ్డలకు ఎల్లప్పుడూ మంచి మర్యాదల గురించి నేర్పించి, వారిని సంస్కారవంతులుగా తయారు చేయాలి. ఇలా చేయని వారి తల్లిదండ్రులకు సమాజంలో అవమానాలు ఎదురవుతాయి.

స్వప్రయోజనాల కోసం దోపీడీలు చేయకండి..

మీ స్వలాభం కోసం ఎవరికీ చెడు చేయకూడదు. ఎవరి దగ్గర దోపిడీ చేయడం వంటివి చేయకండి. ఒకవేళ ఇలా చేస్తే మీరు కఠినమైన శిక్షను ఎదుర్కోవాల్సి వస్తుంది. అలాగే ఇతరులను మీ స్వప్రయోజనాల కోసం వాడుకున్నప్పుడు కూడా మీరు తాత్కాలికంగా సంతోషపడినప్పటికీ, దాని వల్ల మీకు తర్వాత కఠినమైన శిక్షలు అమలవుతాయి.

అన్యాయం, మోసం చేసే వ్యక్తులకు ఎప్పటికీ దాన ధర్మాలు చేయకండి. అలాంటి వ్యక్తులకు ఎంత వీలైతే అంత దూరంగా ఉండాలి. అయితే ఎల్లప్పుడూ మంచి లేదా నీతి నిజాయితీగా ఉండే వ్యక్తులతో కలిసి ఉండాలి. వీరి వల్ల సమాజంలో మీకు గౌరవం, ప్రతిష్ట లభిస్తుంది.

# కలలో కైలాసనాథుడు కనిపిస్తే అదృష్టం కలిసొస్తుందా లేదా కష్టాలు పెరుగుతాయా?



మీకు వచ్చే కలల్లో అకస్మాత్తుగా శివ లింగాన్ని దర్శించుకున్నట్టు, శివ లింగానికి పూజ చేస్తున్నట్టు కనిపిస్తే.. ఆశ్చర్యకరమైన ఫలితాలొస్తాయి. అయితే కలలో శివ లింగం కనిపించినప్పుడు ఏం జరుగుతుంది.. దాని అర్థం ఏంటి.. శుభమా లేదా అశుభానికి సంకేతాలా.. ఇప్పుడే చూసెయ్యండి... మనలో ప్రతి ఒక్కరికీ నిద్రలోకి జారుకున్న వెంటనే కలలొస్తుంటాయి. కొందరికీ అద్భుతమైన కలలొస్తే.. మరికొందరికి పీడ కలలు వస్తుంటాయి. ఇలా వచ్చినప్పుడు నిద్ర మత్తులో నుంచి సడన్ లేస్తూ ఉంటాం. అలాంటివి నిజ జీవితంలో జరగకూడదని, దేవుడిని ప్రార్థిస్తు ఉంటారు చాలా మంది. అయితే స్వప్నశాస్త్రంలో మనకొచ్చే కలలు, వాటికి సంబంధించిన అర్థాలేంటో పూర్తిగా వివరించబడింది.

ఈ నేపథ్యంలో స్వప్నశాస్త్రం ప్రకారం, కలలో శివయ్యను చూడటం వల్ల మీ జీవితంలో పురోగతి లభిస్తుంది. అంతేకాదు మీ కోరికలు నెరవేరేందుకు శుభ సంకేతాలొస్తాయి. అంతేకాదు మీ జీవితంలో ఎదురయ్యే అడ్డంకులన్నీ సులభంగా తొలగిపోతాయి. అయితే కలలో ఎలాంటి శివ లింగాన్ని చూస్తే, ఎలాంటి ఫలితాలొస్తాయి.. కైలాసనాథుడు కలలో వివిధ రూపాలలో దర్శనమిస్తే.. వాటి అర్థాలేంటనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**శివ లింగానికి పూజ చేస్తున్నట్లు..**

స్వప్నశాస్త్రం ప్రకారం, మీకు వచ్చే కలల్లో ఈశ్వరుడి విగ్రహం లేదా శివ లింగాన్ని చూడటం వల్ల శుభప్రదమైన ఫలితాలొస్తాయి. శివయ్యను కలలో ఏ రూపంలో చూసినా మీ జీవితంలో అద్భుతమైన మార్పులొస్తాయని నమ్ముతారు. శివ లింగానికి జలాభిషేకం చేయడం లేదా కలలో శివుడిని పూజిస్తున్నట్లు కనిపిస్తే.. త్వరలో మీరు ఏదైనా ముఖ్యమైన పనుల్లో శుభ ఫలితాలను పొందుతారు.

**కలలో శివయ్య శరీరం కనిపిస్తే..**


మీకొచ్చే కలల్లో మహాదేవుని శరీరం కనిపిస్తే, అది చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది. మీ వ్యక్తిగత జీవితంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పనులు జరగనున్నాయని నమ్ముతారు. అంతేకాదు మీరు చేపట్టే ప్రతి ప్రయత్నంలోనూ విజయం సాధిస్తారు. ఆ పరమేశ్వరుని అనుగ్రహం మీపై ఎల్లప్పుడూ ఉంటుంది.

**కలలో శివుడిని పూజ చేస్తున్నట్టు కనిపిస్తే..**

మీ కలలో శివ లింగాన్ని పూజించడాన్ని మీరు చూసినట్లయితే, మీ జీవితంలో అన్ని రకాల అడ్డంకులన్నీ తొలగిపోతాయని, త్వరలో మీకు మంచి రోజులు రాబోతున్నాయని అర్థం. అంతేకాదుమీ కోరికలన్నీ త్వరలో నెరవేరే అవకాశం ఉంది. కలలో శివ లింగానికి పాలాభిషేకం చేస్తున్నట్లు కనిపిస్తే.. మీకు శివయ్య అనుగ్రహం లభించిందని అర్థం.

# బీమాతో వెళ్లి.. ధీమాగా రండి

విదేశీ విహారానికి ఖాతాలో డబ్బులు, వాలెట్‌లో క్రెడిట్ కార్డులు ఉంటే సరిపోదు. అనుక్షణం రక్షణనిచ్చే ప్రయాణ బీమా ఉండాలి. క్లయిమ్ చేయాల్సి రాకపోతే మంచిదే! కానీ, అవసరానికి బీమా లేకపోతేనే అసలు సమస్య. ఏ చిక్కులు లేకుండా విహారం చక్కగా సాగాలంటే బీమా ఉండాలి. చాలామంది ప్రయాణ బీమాను తేలికగా తీసుకుంటారు. కానీ, అత్యవసర పరిస్థితిల్లో ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. విదేశాల్లో వైద్యం చాలా ఖరీదు. బీమా తోడుగా ఉంటే తప్ప ఆ ఖర్చులు భరించలేం. అందుకే కొన్ని షెంజన్ దేశాలు ట్రావెల్ ఇన్సూరెన్స్ తప్పనిసరి చేశాయి.



ఎవరు తీసుకోవచ్చు?
ఆరేళ్ల చిన్నారుల నుంచి 70 ఏళ్ల పెద్దలూ ప్రయాణ బీమా తీసుకోవచ్చు.
బీమాల్లో సిల్వర్, గోల్డ్, ప్లాటినమ్ రకాలు ఉంటాయి. వేటి ప్రత్యేకతలు వాటివి.

పరిశీలించాల్సినవి

ఒకసారికే కాదు అనేకసార్లు ప్రయాణానికీ కవరేజీ లభించే పాలసీలూ ఉంటాయి.
ప్రయాణ బీమా పాలసీల గడువు ఒక రోజు నుంచి రెండేళ్ల వరకు ఉంటుంది.
పర్యటిస్తున్న దేశం, అక్కడ వైద్యానికయ్యే ఖర్చు వివరాలు తెలుసుకొని బీమా చేయాలి. బీమా మొత్తాన్ని బట్టి ప్రీమియం ఉంటుంది.
సాధారణ ప్రయాణ బీమా ప్రీమియం ప్రయాణ ఖర్చులో 5 నుంచి 8 శాతంగా ఉంటుంది. సాహస క్రీడల్లో పాల్గొనే పనైతే.. ప్రత్యేక పాలసీ తీసుకోవాలి. ఇలాంటి బీమాలకు ప్రీమియం కూడా ఎక్కువే.

**ప్రయోజనాలు**

అనారోగ్యంతో ఆస్పత్రి పాలైతే.. చికిత్సకయ్యే ఖర్చంతా బీమా కంపెనీ భరిస్తుంది.
బ్యాగులు, బ్యాంక్ కార్డులు అపహరణకు గురైనా, పోగొట్టుకున్నా పరిహారం ఇస్తుంది.
పాస్‌పోర్ట్ పోతే.. కొత్త/ డూప్లికేట్ పాస్‌పోర్ట్ తీసుకునేందుకు అయ్యే ఖర్చు చెల్లిస్తుంది.
అనివార్య పరిస్థితుల్లో ప్రయాణం వాయిదా పడినా, విమానాన్ని అందుకోలేకపోయినా.. ఇలాంటి సమయాల్లో హోటల్‌లో బస, భోజనం, మళ్లీ టికెట్ కొనుగోలుకు అవసరమయ్యే డబ్బును బీమా కంపెనీలు అందజేస్తాయి.
పాలసీదారు విదేశాల్లో మరణిస్తే.. మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి అయ్యే ఖర్చులు బీమా సంస్థే భరిస్తుంది.

వీటికి వర్తించవు

ముందస్తు వ్యాధులకు పరిహారాన్ని ఇవ్వవు.
ఉగ్రవాదుల దాడి, భూకంపాలు, ప్రకృతి విపత్తులు కలిగినప్పుడు పరిహారం రాదు.
పాలసీదారు ఆత్మహత్యకు పాల్పడితే పరిహారం లభించదు.
పాలసీ తీసుకునే ముందు వేటికి పరిహారం ఇస్తారు.. వేటికి ఇవ్వరు అనే విషయాలను స్పష్టంగా తెలుసుకోవాలి.

పాలసీ రద్దు

వివరాలు తప్పుగా నమోదు చేయడం, దాచి పెట్టినపుడు.
అంతర్జాతీయ నేరాలకు పాల్పడినపుడు.
క్రూయిజ్ లైనర్స్ బుకింగ్స్ ఆరు నెలల ముందు నుంచే మొదలవుతాయి. తీరా సమయానికి ప్రయాణించే పరిస్థితులు ఉండకపోవచ్చు..
టికెట్లు రద్దు చేస్తే నష్టం తప్పదు. ప్రయాణ బీమా ఉంటే నష్టం పూడ్చుకోవచ్చు.
గతంలో ప్రయాణ బీమాలు దంత వైద్యానికయ్యే ఖర్చులు ఇచ్చేవి కావు. ఇప్పుడు పోటీ పెరగడంతో పలు కంపెనీలు దంత సమస్యలకూ ఇన్సూరెన్స్ అందిస్తున్నాయి.
విదేశీ విహారాల్లోనే కాదు.. స్వదేశీ ప్రయాణాల్లోనూ ప్రయాణ బీమాలు ఉన్నాయి.

# బ్రహ్మాండమాన్ అద్భుత ద్వీపాలు.. ఆహ్లాద తీరాలు



ఒకప్పుడు స్వతంత్ర సమరయోధులు బందీలక్కడ. ఇప్పుడు ప్రకృతి ఆరాధకులంతా బందీలే! సుందర తీరాల్లో కాలం కరిగిపోతుంది. అలల జడిలో మేను పరవశిస్తుంది. పచ్చదనంతో మనసు పులకరిస్తుంది. కొత్త జంటలు.. పాత స్నేహితులు.. విదేశీయులు.. ఎవరైనా ఒకటే! అక్కడ అడుగు పెట్టాక అండమాన్ అందాల్లో అందరూ చిక్కుకుపోవాల్సిందే! ఆ జాబితాలో మీరూ చేరాలనుకుంటున్నారా..? ఈ సుందర ద్వీపాల సమూహం గురించి తెలుసుకోండి. భారతదేశానికి పక్కగా.. బంగాళాఖాతంలో ఉన్న 572 ద్వీపాల సముదాయమే అండమాన్ అండ్ నికోబార్. ఇందులో జనాలు ఉన్న దీవులు సుమారు 32. పర్యాటకులను అలరిస్తున్నవి ఓ తొమ్మిది వరకూ ఉంటాయి. ఈ కేంద్రపాలిత ప్రాంతం మినీ ఇండియాను తలపిస్తుంది. ఎందుకంటే ఇక్కడ తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, బెంగాలీ తదితర భాషలు మాట్లాడేవాళ్లు కనిపిస్తారు. శతాబ్దాల కిందటే కొందరు రాజులు అండమాన్‌ను విడిది కేంద్రంగా మలుచుకున్నారు. చోళులు, మరాఠాలు ఈ దీవుల్లో కార్యకలాపాలు కొనసాగించారు. ఆంగ్లేయులు ఒక అడుగు ముందుకేసి ఈ దీవులను తమకు అనుకూలంగా ఉపయోగించుకున్నారు. స్వతంత్ర సమరయోధులను బందీలు చేసి ఇక్కడికి తరలించేవారు. కాలాపాని జైలు నిర్మించడానికి ముందు.. రాస్, వైపర్ ద్వీపాల్లో బందీలను ఉంచేవారు. పరదేశీయుల పాలనలో భయాందోళనలు కలిగించిన ప్రాంతాలు ఇప్పుడు పర్యాటక కేంద్రాలుగా అలరిస్తున్నాయి.



**ఉదయం.. సాయంత్రం..**

అండమాన్ అనగానే ముందుగా గుర్తొచ్చేది కాలాపాని జైలే! భారత స్వతంత్ర సమరయోధులకు ఈ జైలులోనే కఠిన శిక్షలు విధించేవారు. 1906లో నిర్మించిన ఈ జైలు ఏడు విభాగాలతో నక్షత్రాకారంలో ఉండేది. ప్రస్తుతం మూడు మాత్రమే ఉన్నాయి. మ్యూజియంగా రూపుదిద్దుకున్న సెల్యులార్ జైలులో నాటి చరిత్రను కళ్లముందుంచే ఏర్పాట్లు చేశారు. స్వతంత్ర సమరయోధులను ఉంచిన గదులు, వారికి విధించిన శిక్షలు, ఉరి కొయ్యలు.. ఇలా అన్నీ చూడొచ్చు. ప్రతి రోజూ సాయంత్రం సౌండ్ అండ్ లైట్ షో నిర్వహిస్తున్నారు. జైలు గురించి, అక్కడ శిక్షను అనుభవించిన సమరయోధుల త్యాగాల గురించి వ్యాఖ్యానం సహా లైట్‌షో జరుగుతుంది. ఉదయం కాలాపానిలో కలియ తిరిగిన పర్యాటకులు.. సాయంత్రం ప్రత్యేక షోను తిలకించేందుకు మళ్లీ వస్తుంటారు.

**ఇలా చేరుకోవచ్చు**

విశాఖపట్టణం నుంచి అండమాన్ రాజధాని పోర్ట్‌బ్లెయిర్‌కు నాన్‌స్టాప్ విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్ నుంచి సింగిల్ స్టాప్ సర్వీసులు ఉన్నాయి. చెన్నై నుంచి నాన్‌స్టాప్ సర్వీసులు నడుస్తున్నాయి.
విశాఖపట్టణం, చెన్నై నుంచి పోర్ట్‌బ్లెయిర్‌కు నౌకలు కూడా నడుస్తాయి. అయితే ప్రయాణానికే మూడు, నాలుగు రోజుల సమయం పడుతుంది. అందుకే చాలామంది ప్రయాణికులు విమానయానానికే ఎక్కువ ప్రాధాన్యమిస్తారు.



**కడలి లోతుల్లో..**

సముద్ర క్రీడలకు అండమాన్ పెట్టింది పేరు. సర్ఫింగ్, స్కూబాడైవింగ్, స్నోర్కెలింగ్, బోటింగ్ తదితర క్రీడలు జోరుగా సాగుతాయి. స్కూబా డైవింగ్‌లో శిక్షణ ఇచ్చే సంస్థలూ ఉన్నాయి. పోర్ట్‌బ్లెయిర్, హేవ్‌లాక్ ద్వీపాల్లో జలక్రీడలు ఎక్కువ. స్కూబాడైవింగ్‌కు రూ.3000 నుంచి రూ.5000 వరకు ఛార్జి చేస్తారు. 45 నిమిషాల ప్రత్యేక శిక్షణ తర్వాత సముద్ర గర్భంలోకి తీసుకెళ్తారు. ఇక్కడ ఫిషింగ్ భలేగా ఉంటుంది. పర్యాటకులు సముద్రంలోకి వెళ్లి పట్టిన చేపలను మళ్లీ అందులోనే వదిలేయాలి. సముద్రంలో పది అడుగుల లోతులో నడుస్తూ వెళ్లడం విచిత్రమైన అనుభూతిని కలిగిస్తుంది. పోర్ట్‌బ్లెయిర్, హేవలాక్ తీరాల్లో సీ-వాకింగ్ అవకాశం ఉంది.



**ఏ సంబంధం లేకుండా..**

అండమాన్‌కు వెళ్లిన పర్యాటకులకు మిగతా లోకంతో సంబంధం ఉండదు. కొత్త జంటలకైతే మరీనూ. వానాకాలం మరింత మంచి తరుణం. నిమిషాల వ్యవధిలో మేఘాలు కమ్ముకొస్తాయి. గంటల తరబడి ముసురు పట్టేస్తుంది. చలి గిలిగింతలు పెడుతుంది. ఇవేవీ లెక్క చేయకుండా తీరానికి తరలిపోతారు ప్రేమికులు. అలలొచ్చి పాదముద్రలను తీసుకెళ్లిపోతాయి. ఇక వారి లోకం వారిదే! పరుపుల్లాంటి ఇసుక తిన్నెలపై వాలిపోతారు. నిమిషాలు, గంటలు.. గడిచిపోతుంటాయి. ఊసులు పంచుకోవడానికి ఇంతకన్నా అనువైన చోటు ఏముంటుంది చెప్పండి. అందుకే హనీమూన్ అనగానే ఈ దీవి పేరు వినిపిస్తుంది. అండమాన్ రాజధాని పోర్ట్‌బ్లెయిర్, నీల్ ద్వీపం, హేవ్‌లాక్ ఐలాండ్‌లు ప్రేమయాత్రలకు చిరునామాగా నిలుస్తున్నాయి. భారీ రిసార్ట్‌లు హనీమూన్ జంటల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. టూర్ ఆపరేటర్లు ప్రత్యేక హనీమూన్ ప్యాకేజీలు కూడా నిర్వహిస్తున్నారు.

**సొంతంగా తిరిగేద్దాం**

అండమాన్‌లో ఒక ద్వీపం నుంచి మరో ద్వీపానికి ఫెర్రీలు, బోట్లలో ఎక్కువగా వెళ్తుంటారు. సీప్లేన్‌లోనూ విహరించవచ్చు. హెలికాప్టర్ సౌకర్యమూ ఉంది. అయితే ఇవి ఖర్చుతో కూడుకున్నవి. అందుకే చాలామంది ఫెర్రీలపై ప్రయాణానికే ఓటేస్తారు. దీవుల్లో విహారానికి రిక్షాలు, ట్యాక్సీలు ఉంటాయి. మోటర్‌బైక్‌లు అద్దెకు తీసుకోవచ్చు. వీటి అద్దె రూ.500 నుంచి రూ.1,000 వరకు ఉంటుంది. పోర్ట్‌బ్లెయిర్, నీల్, హేవ్‌లాక్ వంటి ద్వీపాల్లో అద్దెబైక్‌లు లభిస్తాయి.

**సుందర తీరాలు**

అండమాన్ అందమైన తీరాలకు పెట్టింది పేరు. ఒక బీచ్ నుంచి మరో బీచ్‌కు గంటల వ్యవధిలో బోట్లలో వెళ్లిపోవచ్చు. అండమాన్‌లో ప్రధాన బీచ్‌లివి..
భరత్‌పూర్ బీచ్
రాధానగర్ బీచ్
ఎలిఫెంట్ బీచ్
లక్ష్మణ్‌పూర్ బీచ్
కాలాపత్తర్ బీచ్
డిగ్లిపూర్ బీచ్

**ఎన్నెన్నో అద్భుతాలు**

**లైమ్‌స్టోన్ గుహలు :** బరతంగ్ దీవిలో లైమ్‌స్టోన్ గుహలు ప్రత్యేకమైనవి. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన ఈ గుహల్లో విచిత్రాకృతులు కళాఖండాల్లా కనువిందు చేస్తాయి. పోర్ట్‌బ్లెయిర్ నుంచి స్పీడు బోటులో బరతంగ్ చేరుకోవచ్చు. ఈ ప్రయాణంలో దట్టమైన అడవి, అక్కడ నివసించే జార్వా ఆదివాసీలు కనిపిస్తారు. వారితో మాట్లాడటం, ఫొటోలు తీయడం నిషేధం.

**మెరీనా పార్క్ అక్వేరియం:** పోర్ట్‌బ్లెయిర్‌లోని మెరీనా పార్క్ అద్భుతంగా ఉంటుంది. ఐదు భాగాలున్న పార్క్‌లో భౌగోళిక సమాచారం, పురావస్తు, స్థానిక ప్రజల జీవన విధానం, సముద్ర జీవుల విశేషాలు, అండమాన్-నికోబార్ చరిత్ర గురించి చెబుతారు. భారతీయ నౌకాదళం మెరైన్ పార్క్‌ను నిర్వహిస్తోంది. పోర్ట్‌బ్లెయిర్‌లోనే రాజీవ్‌గాంధీ వాటర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఉంటుంది. ఇందులోని ఆటలు చిన్నారులకు కావాల్సినంత వినోదాన్ని అందిస్తాయి.

**లిటిల్ అండమాన్:** ఈ చిట్టి దీవి సర్ఫింగ్‌కు కేరాఫ్‌గా నిలుస్తోంది.
ఇది పోర్ట్‌బ్లెయిర్‌కు 120 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇక్కడి బీచ్‌లో ఏనుగుపై విహారం భలేగా ఉంటుంది.

# గ్లౌవ్స్ వేసుకున్నా.. బ్రౌజ్ చేయొచ్చు



చలికాలంలో విహారయాత్రలకు ఎక్కువగానే వెళ్తుంటాం. ఎముకలు కొరికే చలిని తట్టుకోవడానికి ఆపాద మస్తకం రక్షణ కవచాలు ధరిస్తుంటాం! అందులో చేతులకు వేసుకునే గ్లౌవ్స్ కూడా ఉంటాయి. ఇవే పెద్ద చిక్కు తెచ్చిపెడతాయి. గ్లౌవ్స్ ఉన్న చేతులతో చరవాణి తాకేతెరను ఎంత తడిమినా అది తెరుచుకోదు. పోనీ.. ఫోన్ వాడిన ప్రతిసారీ గ్లౌవ్స్ తొలగిద్దామా అంటే అదీ కుదరదు. టచ్ స్క్రీన్ వింటర్ గ్లౌవ్స్ వేసుకుంటే ఈ ఇబ్బందులు ఉండవు. వీటికి ఉండే గ్రిప్‌తో సులువుగా ఫోన్ ఆపరేట్ చేయొచ్చు. ఇంటర్నెట్ బ్రౌజ్ కూడా చేయొచ్చు. వేలిముద్ర లాక్ పెట్టుకుంటే మాత్రం.. గ్లౌవ్స్ తీసేయాల్సిందే! ఆన్‌లైన్ అంగట్లో టచ్ స్క్రీన్ గ్లౌవ్స్ అందుబాటులో ఉన్నాయి. వీటి ధర రూ.500 నుంచి రూ.2,000 వరకూ ఉంది.

# కీటకాలకు షర్ట్‌సర్క్యూట్



విహారమన్నాక ఏ తీరానికో వెళ్లిపోతుంటాం. అడవిలో ఉండిపోతాం. పుణ్యక్షేత్రానికి చేరుకుంటాం. ఎక్కడికి వెళ్లినా.. అంతటా ఎదురయ్యే ఇబ్బంది దోమల బెడద. ఈ షర్ట్ వేసుకుంటే.. దోమలు మీ దగ్గరికి రావు. ఇందులోని ప్రత్యేకమైన ఫ్యాబ్రిక్ దోమలను మీ దరికి రానీయదు. దోమలే కాదు.. ఏ కీటకాలూ దగ్గరకు రావు. ఆన్‌లైన్ మార్కెట్‌లో మస్కిటో రిప్పెలెంట్ దుస్తుల డిజైన్లు అందుబాటులో ఉన్నాయి. వీటి ధర రూ.2,500 నుంచి మొదలవుతోంది. దుస్తులే కాదు.. మస్కిటో రిప్పెలెంట్ బాండ్లు, కీచెయిన్లు కూడా లభిస్తున్నాయి. వీటిని దగ్గరుంచుకున్నా.. కీటకాల ఆటలు సాగవిక.

# విహారంలో ఆహారం

విహార యాత్రలో తినే వేళలు.. తినే పదార్థాల విషయంలో నిర్లక్ష్యం చేస్తుంటారు. ఎక్కడపడితే అక్కడ, ఏది పడితే అది తినేస్తుంటారు. దీనివల్ల మీ ప్రయాణం భారంగా మారే ప్రమాదం ఉంది. ఆహారం విషయంలో ఈ సూచనలు పాటిస్తే మీ ప్రయాణం ఆద్యంతం ఆనందంగా సాగిపోతుంది.



- ప్రయాణంలో ఉన్నప్పుడు ప్రతి రెండు గంటలకోసారి తేలికపాటి ఆహారం తీసుకోవాలి. దీనివల్ల జీవక్రియలు సాఫీగా సాగుతాయి.
- అన్ని ప్రదేశాల్లో మనకు నచ్చిన ఆహారం దొరకదు. అందుకే పళ్లు, డ్రైఫ్రూట్స్, చాక్లెట్లు, బిస్కెట్లు దగ్గరుంచుకోవాలి.

సోడా, కూల్‌డ్రింక్స్‌కు సాధ్యమైనంత వరకు దూరంగా ఉండాలి. కొబ్బరి నీళ్లు, పళ్ల రసాలు తాగండి.
తరచూ నీళ్లు తాగుతుండాలి. దీనివల్ల శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది.
ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల జోలికి వెళ్లకపోవడం మంచిది.
ప్రయాణంలో ఫలానా ఆహారమే కావాలంటే కుదరదు. పట్టువిడుపులు ఉండాలి. ఏది తిన్నా.. మితంగా తినడం ఉత్తమమైన మార్గం. మసాలాలు లేని పదార్థాలను ఎంచుకోండి.

# వేగంగా బరువు తగ్గించుకోవాలా?

**సాధారణంగా బరువు తగ్గాలంటే చాలా మందికి వచ్చే డౌట్ ఏంటంటే జిమ్ముకు వెళ్ళాలా ? డైట్ ఫాలో చేయాలా? అయితే మేము ఏం చెప్పాలనుకుంటున్నామంటే, ఈ రెండింటిని మించిన ఒక సీక్రెట్ విషయం మీ బరువును తగ్గిస్తుంది? అదేంటో కాదు, వెయిట్ లాస్ క్యాబేజ్ రిసిపి డైట్ . కాబట్టి, తర్వగా బరువు తగ్గాలనుకునే వారు చాలా సింపుల్ గా క్యాబేజ్ సూప్ రిసిపిని ఫాలో అవ్వడమే. మరి అదెలా బరువు తగ్గించడంలో సహాయపడుతుంది, ఇందులోని రహస్యమేంటి అన్న విషయం మనం ఇప్పుడు తెలుసుకుందాం.**





క్యాబేజ్ సూప్ ఈ సింపుల్ క్యాబేజ్ సూప్ రిసిపి మీ శరీరంలో సరైన ప్రదేశంలో ఎలా పనిచేయాలో అలా పనిచేస్తుంది. ముఖ్యంగా బరువు తగ్గించడంలో చాలా ప్రభావంతంగా పనిచేస్తుంది. ఇంకా హెల్తీ లైఫ్ స్టైల్ ను ప్రోత్సహిస్తుంది. బరువు తగ్గించే ప్రణాళికలు మరియు డైట్ కొన్ని సందర్భాల్లో ఎక్కువ సమయం తీసుకుంటుంది మరియు అందుకు కఠిన ఆహార నియమాలు పాటించాల్సి ఉంటుంది. అయితే క్యాబేజ్ సూప్ రిసిపితో అలాంటి హార్డ్ వర్క్ అవసరం లేకుండానే గొప్ప ఫలితాలను సాధించవచ్చు అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకు జతగా అరగంట లేదా ఒక గంట సేపు వ్యాయామం చేస్తే చాలు. ఈ లీఫ్ వెజిటేబుల్ సూప్ మీకు కావల్సిన రుచి అందిస్తుంది. కాబట్టి, దీన్ని మీరు కూడా ఏవిధంగానూ నిరాకరించరు. ఇది శరీరానికి చాలా మంచిది. క్యాలరీలు తక్కువ. ఫైబర్ ఎక్కువ. ప్రతి 100గ్రాముల క్యాబేజ్ సూప్ నుండి కేవలం 15-20క్యాలరీలు మాత్రమే పొందుతారు. దీన్ని సరిగా వండినట్లైతే దీని ఉండే ప్రయోజకరమైన ప్రోటీన్లు మరియు విటమిన్లు మీ శరీరానికి అందుతాయి. ఫర్ఫెక్ట్ వెయిట్ లాస్ క్యాబేజ్ సూప్ డైట్ ను మీరు తయారుచేసుకోవాలంటే, అందులో ఇంకా మీరు క్యారెట్, పార్ల్సే, మష్రుమ్, పచ్చిబఠానీలు, బీన్స్ వంటివి చేర్చుకోవాలి. దాంతో రుచిగాను మరియు శరీరానికి అందాల్సిన పోషకాలు అందుతాయి. బరువు తగ్గడానికి బెస్ట్ క్యాబేజ్ సూప్ రిసిపి : కావల్సినవి 5 కప్పుల తాజా క్యాబేజీని ముక్కలు. 6-7 కప్పుల నీరు లేదా కూరగాయలు ఉడికించిన నీరు. 3 కొత్తిమీర ఒక కొమ్మ 4-5 బీన్స్ 1 ఉల్లిపాయ 4-5 వెల్లుల్లి రెబ్బలు, చక్కగా తరిగిన. 2 సన్నగా తరిగిన పుట్టగొడుగులు. 1 తురిమిన క్యారెట్. సూప్ రుచికి 1 టీస్పూన్ ఆలివ్ ఆయిల్ లేదా నువ్వుల నూనె. మీ రుచికి తగ్గట్లు చక్కెర మరియు ఉప్పు. తెలుపు మరియు నల్ల మిరియాలు మరియు కొత్తిమీర అలంకరించడానికి మాత్రమే.

తయారుచేయు పద్ధతి: నీళ్లు లేదా వెజిటేబుల్ స్టాక్ ఉడికించడానికి ఒక పెద్ద పాన్ తీసుకోండి. ఇప్పుడు పాన్ లో అన్ని కూరగాయలు వేసి బాగా కలపాలి. తక్కువ మంట మీద 15-20 నిమిషాలు వేడి చేయండి. మీ రుచికి అనుగుణంగా చక్కెర మరియు ఉప్పు కలపండి. మీ సూప్ అలంకరించడానికి మిరియాలు, నూనె మరియు తరిగిన కొత్తిమీర జోడించండి. సూప్ రుచిని ఆస్వాదించాలంటే వేడిగా తాగాలి. బరువు తగ్గడానికి క్యాబేజ్ సూప్ రిసిపి అందించే ప్రయోజనాలు: క్యాబేజ్ సూప్ రిసిపి బరువు తగ్గించడానికి అందించే ప్రయోజనాలు ఈ క్రింది విధంగా.. బరువు తగ్గడాన్ని ప్రోత్సహిస్తుంది: ఇది తక్కువ వ్యవధిలో వేగంగా బరువు తగ్గడానికి మీకు సహాయపడుతుంది. ఫలితాలు, వ్యక్తికి వ్యక్తికి మారుతూ ఉంటాయి. ఈ డైట్ ప్రధానంగా బరువు తగ్గడానికి మాత్రమే. ఈ క్యాబేజీ సూప్ తక్కువ సంతృప్త కొవ్వులు (లో శ్యాచురేటెడ్ ఫ్యాట్స్) మరియు జీరో కొలెస్ట్రాల్ కలిగి ఉంటాయి. 11 ఆకలి ఉండదు: మీకు కావలసినన్ని సార్లు ఈ సూప్ తీసుకోవచ్చు. మీరు ఈ సూప్ తో పాటు అపరిమిత పండ్లను కూడా తీసుకోవచ్చు. కాబట్టి మీరు ఆకలి బాధలను అనుభవించాల్సిన అవసరం లేదు మరియు మీరు తినడం పరిమితం చేయడం ద్వారా మిమ్మల్ని మీరు శిక్షించుకోవాల్సిన అవసరం ఉండదు. 18- విటమిన్లు మరియు పోషకాలు: ఈ సులభమైన క్యాబేజీ సూప్ రెసిపీలో చాలా కూరగాయలు ఉన్నాయి. కనుక ఇది విటమిన్లు మరియు పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. మీరు సూప్ తో పాటు పండ్లు, మాంసం మరియు చేపలను తీసుకోవచ్చు, తద్వారా బరువు తగ్గేటప్పుడు విటమిన్లు మరియు పోషకాలు క్షీణించవు. డార్క్ బెర్రీలు మరియు టమోటాలు మీ శరీరం నుండి విషాన్ని తొలగించడంలో సహాయపడతాయి.

**సులువు మరియు చౌకైనది:** క్యాబేజీ సూప్ చాలా చౌకైనది మరియు తయారు చేయడం సులభం. ఇంతకంటే ఉత్సాహం కలిగించే విషయం ఏమిటి! మీకు కావలసినన్ని సార్లు, రోజుకు ఒక కప్పు సూప్‌తో పాటు మితంగా ఆహారాన్ని తీసుకోండి. శక్తిని అందిస్తుంది: క్యాబేజీ సూప్ మీ తేలికగా ఉన్న భావనను కలిగిస్తుంది మరియు శక్తిని నింపుతుంది.

నెమ్మదిగా మీరు శక్తి స్థాయిల పెరుగుదలను గుర్తిస్తారు మరియు మిమ్మల్ని మీరు మరింత చురుకుగా ఉంటుంది. కానీ మీరు తప్పక గురించుకోవల్సిన విషయం, ఈ సూప్ డైట్ తో పాటు, 30 నిముషాల వ్యాయామం తప్పనిసరి. ఒక కప్పు సూప్ లో పవర్ ప్యాక్ న్యూట్రీషియన్లు, ప్రోటీన్లు పొందుతారు. దాంతో వ్యాయామానికి తగిన శక్తి పూర్తిగా పొందుతారు. ఈ రెండింటి ఫలితంగా బరువు తగ్గడంలో మంచి రెట్టింపు ఫలితాలను చూస్తారు.

## మీకు తెలుసా? వెల్లుల్లి తినడం ద్వారా కూడా బరువు తగ్గించుకోవచ్చుట!

**నాలుకకు రుచిగా ఉండటం వల్ల మనకి లభించిన ప్రతి ఆహారాన్ని మనం తింటాము. అదేవిధంగా, మనం తినే అనారోగ్యకరమైన ఆహారాల వల్ల శరీరంలో ఊబకాయం అభివృద్ధి చెందుతుంది. బొజ్జ వస్తుంది. ఫలితంగా, ఇది అనేక రకాల ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అటువంటి సందర్భంలో, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి ఊబకాయం తగ్గించుకోవడం, బొజ్జ కరిగించడం చాలా అవసరం. ఊబకాయం తగ్గించుకోవడాని, బొజ్జ కరిగించుకోవడానికి చాలా మార్గాలున్నాయి. ఊబయాకం తగ్గించుకోవడానికి మరియు బొజ్జ కరిగించుకోడానికి అనేక వ్యాయామాలు, తరగతులు, శిబిరాలు మరియు మందులు అందుబాటులో ఉన్నాయి.**

ఊబకాయం, బొజ్జ అనేది మనకు పెద్ద తలనొప్పి. అయితే అదే ఊబకాయం , బొజ్జ కరిగించుకోవడానికి కొంతమంది డబ్బును కోల్పోయేలా చేస్తుంది. జిమ్మలకు, ఇతర డైట్లకంటూ ఎంతో డబ్బు ఖర్చు చేస్తుంటారు. సరైన ఆహారం మరియు వ్యాయామంతో ఊబకాయంతో పాటు పొట్టను కూడా కరిగించుకోవచ్చు. దీనికి ఎటువంటి అడ్డదారులు లేవు. డైటింగ్ అంటే మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోవడం మరియు ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయామం చేయడం. నిద్రలేచిన వెంటనే వేడినీరు తాగడం, పచ్చి కూరగాయలు తినడం. అలాంటి ఆహారం వేగంగా బరువు తగ్గడానికి మీకు సహాయపడుతుంది. శరీరంలో ఊబకాయాన్ని కరిగించడానికి అడ్డదారులు తొక్కకుండా. అయితే కొన్ని వంటింటి చిట్కాలును సరిగ్గా ఉపయోగించినట్లయితే ప్రభావవంతంగా పనిచేస్తాయి. బరువు తగ్గడానికి మీకు సహాయపడే కొన్ని ఇంటి నివారణలు ఇక్కడ ఉన్నాయి. అవేంటో చూద్దాం. వెల్లుల్లి మీరు ఏ రకమైన వంటింటి చిట్కాలను ఉపయోగించాలని చూస్తున్నారో అలాంటి వాటిలో వెల్లల్లి ఒకటి. మనం ప్రతి రోజూ తినే ప్రతి ఆహారంలోనూ దాదాపు వెల్లుల్లి తరచుగా వాడుతుంటాము. ఇది కొంచెం ఘాటైన వాసన కలిగి ఉంటుంది. కానీ ఇందులో చాలా ఔషధ లక్షణాలను కలిగి ఉన్నాయి. వెల్లుల్లిలో విటమిన్ బి 6, విటమిన్ సి, ఫైబర్, మెగ్నీషియం, కాల్షియం, ప్రోటీన్ మరియు చక్కెర ఉన్నాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు గుండె జబ్బులను నివారిస్తుంది మరియు రక్త నాళాలను సడలించి రక్తం సరిగా ప్రసరించేట్లు చేస్తుంది. బరువు తగ్గడానికి వెల్లుల్లిని ఎలా ఉపయోగించాలో ఇక్కడ మనం తెలుసుకుందాం. వెల్లుల్లిలో అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అవును, వెల్లుల్లిల్లో అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని మనకు ఇప్పటికే తెలుసు. మీరు బరువు తగ్గడానికి ప్రయత్నిస్తుంటే వెల్లుల్లిని ఉపయోగించవచ్చని వివిధ అధ్యయనాలు పేర్కొన్నాయి. మనం వెల్లుల్లి ఎలా తినాలో చాలా ప్రాముఖ్యత ఉంది. వెల్లుల్లిని మనం ఏవిధంగా తీసుకుంటామో దాన్ని బట్టి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. వెల్లుల్లి శక్తి స్థాయిలను పెంచుతుంది మరియు కేలరీలను బర్న్ చేస్తుంది. వెల్లుల్లిలో అల్లిసన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది అల్లిన్ ను అల్లిసిన్‌గా మార్చుతుంది. అధ్యన ప్రకారం వెల్లుల్లిని 45 నిమిషాలు ఓవెన్ లో వెల్లుల్లి తినవచ్చని, తద్వారా దానిలోని ఆరోగ్యఅంశాలు పోవు మరియు ఆరోగ్య ప్రయోజనాలు పొందుతవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. వెల్లుల్లిని చూర్ణం చేసి పది నిమిషాలు వదిలి ఆపై ఒక డిష్‌లో తినాలని చెబుతారు. ఇలా తినడం వల్ల ఎక్కువ ఆరోగ్య లాభాలను పొందుతారని పేర్కొనబడినది. బరువు తగ్గడానికి వెల్లుల్లిని ఎలా ఉపయోగించాలో ఇప్పుడు తెలుసుకుందాం. వెల్లుల్లి మరియు తేనె తేనె మరియు పచ్చి వెల్లుల్లి కలయిక బరువు తగ్గడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఈ మిశ్రమాన్ని తయారు చేయడం చాలా సులభం. 2-3 వెల్లుల్లి పొట్టు తీసి తేనెతో కలపండి. కొద్దిసేపు అలాగే ఉండనివ్వండి, తరువాత పరగడుపుతో తినండి. తాజా తేనె వాడటం మంచిది. ఎందుకంటే ఇందులో సహజ చక్కెర ఉంటుంది. ఇది ప్రాసెస్ చేయబడదు మరియు పాశ్చరైజ్ చేయబడదు.

వెల్లుల్లి మరియు నిమ్మరసం వెల్లుల్లి నిమ్మరసంతో కలిపి తినవచ్చు. ఒక కప్పు వేడి నీటిలో కొద్దిగా నిమ్మరసం పిండుకోవాలి మరియు అందులోనే ఒక వెల్లుల్లిని కచపచ దంచి ఆ నీటిలో జోడించండి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, నిమ్మరసం మరియు వెల్లుల్లి మీ బరువు తగ్గడానికి సహాయపడతాయి. పరగడపుతో తీసుకునే వెల్లుల్లి చాలా ప్రభావంతంగా పనిచేస్తుంది వెల్లుల్లిని గోరువెచ్చని నీటితో కలపి పరకడుపు తాగితే ప్రభావంతమైన ఫలితాలను పొందుతారు. బరువు తగ్గడానికి వెల్లుల్లి వల్ల ఇది అతి పెద్ద ప్రయోజనం. ఉడికించిన వెల్లుల్లి కంటే పచ్చి వెల్లుల్లి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. బరువు తగ్గడానికి ఇది కీలకం. 2-3 వెల్లుల్లిని కచపచ దంచి పది నిముషాల పాటు అలాగే ఉంచి, ఆపై నీటిలో వేసి త్రాగాలి. బరువు తగ్గడానికి మీరు వెల్లుల్లిని ఉపయోగించే ముందు డైటీషియన్ లేదా న్యూట్రిషనిస్ట్ నుండి సలహా పొందండి. వెల్లుల్లిని అతిగా తినడం మానుకోండి.

